అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఆదివారం 08-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 8 సంచిక : 313 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50


మాట్లాడుతున్న మరియం ధావలే

మహిళా పోరాటాలు మరింత పెరగాలి

ఐద్వా మహాసభలో నాయకుల పిలుపు

వివరాలు 10లో..

రాజ్యాంగ విలువలన్నీ నిర్వీర్యం

హిందూ రాష్ట్ర దిశగా....





- సెక్యులర్ డెమోక్రటిక్ రిపబ్లిక్ భావనకు తీవ్ర ముప్పు
- "రాజ్యాంగం పరిరక్షణ-ప్రజాస్వామ్య పరిరక్షణ" సదస్సులో జస్టిస్ గోపాల గౌడ

న్యూఢిల్లీ : దేశంలో మతోన్మాద హిందూ శక్తులు అధికారంలోకి వచ్చిన ఎనిమిదేండ్లలో ఫెడరలిజంతో సహా రాజ్యాంగ ప్రాథమిక విలువలు నిర్వీర్యం చేశారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ విమర్శించారు. ఫాసిస్ట్ హిందూ దేశాన్ని సృష్టించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. సెక్యులర్ డెమోక్రటిక్ రిపబ్లిక్ భావనకు కూడా తీవ్ర ముప్పు పొంచి ఉందన్నారు. శనివారం నాడిక్కడ ఇండియన్ సొసైటీ ఆఫ్ ఇంటర్నేషనల్ లాలోని వికె కృష్ణ మీనన్ భవన్‌లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు), ఢిల్లీ జర్నలిస్ట్ యూనియన్ (డీయూజే), డెమోక్రటిక్ టీచర్స్ ఫ్రంట్ (డీటీఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన "రాజ్యాంగం పరిరక్షణ-ప్రజాస్వామ్య పరిరక్షణ" జాతీయ సదస్సును జస్టిస్ గోపాల గౌడ ప్రారంభించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలుగా కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు నిర్వచించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావనలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయని అన్నారు. మతపరమైన మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులు కూడా భయంతో జీవిస్తున్నారని తెలిపారు. మతం ఆధారంగా పౌరసత్వం, అయోధ్య తీర్పు నుంచి శక్తివంతమై జ్ఞానవాపి మసీదుతో సహా తమ హక్కులను స్థాపించడానికి మతోన్మాద హిందూ శక్తుల ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, కోవిడ్ కాలంలో దేశంలో మిలియనీర్ల సంఖ్య కూడా పెరిగిందని తెలిపారు. గవర్నర్లు కేంద్రానికి సాధనాలుగా మారారనీ, ఫెడరలిజాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. కొలీజియం వ్యవస్థను నాశనం చేయడమే కేంద్ర ప్రయత్నమని అన్నారు. దేశంలో స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలను చూడలేమని జస్టిస్ గౌడ అన్నారు. ఇటీవల జరిగిన గుజరాత్, యూపీ, బీహార్ ఎన్నికలు తటస్థంగా ఉన్నాయని చెప్పలేమనీ, గుజరాత్‌లో ప్రధాని మోడీ ర్యాలీలకు కూడా ఎన్నికల షెడ్యూల్ ఇవ్వకుండా కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికల కమిషన్‌తో పాటు సిబిఐతో సహా అన్ని రాజ్యాంగ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వానికి సాధనాలుగా మారాయని విమర్శించారు.

పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు

హత్రాస్ ఘటనను నివేదించేందుకు వెళ్లిన మలయాళీ జర్నలిస్టు సిద్ధిక్ కప్పన్‌కు అన్యాయం జరిగిందని గౌడ స్పష్టం చేశారు. బాంబే హైకోర్టులో బెయిల్ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా, బీజేపీ మద్దతుదారు అర్నాబ్ గోస్వామికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందనీ, తొలిత సిద్ధిక్ కప్పన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అలహాబాద్ హైకోర్టుకు వెళ్లమని సుప్రీంకోర్టు చెప్పిందని జస్టిస్ గౌడ తెలిపారు. దేశంలో పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి భయపడి చాలా మీడియా సంస్థలు మౌనంగా ఉన్నాయని, 2014కి ముందు సీబీఐని పంజరంలో బంధించిన చిలుక అని చెప్పిన సుప్రీంకోర్టు ఆ తరువాత చలించలేదన్నారు. ఎనిమిదేండ్ల సుప్రీంకోర్టు కార్యకలాపాలపై కూడా తాను అసంతృప్తిగా ఉన్నానని మాజీ న్యాయమూర్తి జస్టిస్ గౌడ అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రేఖా శర్మ, మాజీ అడిషనల్ సొలిసిటర్ జనరల్ రాజు రామచంద్రన్, లాయర్స్ యూనియన్ ఆల్ ఇండియా అధ్యక్షుడు, రాజ్యసభ ...5లో

2.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

దేశ రాజధాని ఢిల్లీని వణికిస్తున్న చలితీవ్రత

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. ఢిల్లీలో శనివారం రోజు 2.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు భారత వాతావరణశాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో.. ఢిల్లీని దట్టమైన పొగమంచు కప్పేస్తున్నది. తీవ్రమైన చలి కారణంగా... 36 రైళ్లు గంట నుంచి ఏడుగంటల ఆలస్యంగా నడవనున్నాయని రైల్వే అధికారి వెల్లడించారు. దట్టమైన పొగమంచు వల్ల ఇందిరిగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 25 మీటర్లు, నైరుతి ఢిల్లీలోని పలంలో 50 మీటర్ల దృశ్యమాన స్థాయిని నమోదు చేసినట్టు ఐఎండీ పేర్కొంది. అలాగే ఢిల్లీలోని లోధి రోడ్‌లో 2, అయనగర్ 3.4, రిడ్జ్ వాతావరణ కేంద్రం 1.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ వెల్లడించింది.



రాష్ట్రంలో పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రెండు, మూడు రోజుల నుంచి చలితీవ్రత బాగా పెరుగుతున్నది. రాష్ట్రం మీదుగా ఈశాన్యం దిశ నుంచి గాలులు వీస్తున్నాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పడిపోతున్నాయి. వచ్చే మూడు రోజుల పాటు చాలా జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు ఐదు నుంచి పది డిగ్రీల మేరకే నమోదయ్యే అవకాశం ఉంది. తెలంగాణ ప్లానింగ్,డెవలప్‌మెంట్ సొసైటీ నివేదిక పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. సోమ, ఆదివారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది... 5లో

కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలి



టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- ఆస్పత్రులకు మందుల పంపిణీలో పరిమితి ఉండకూడదు
- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మనందరి బాధ్యత
- సమీక్షలో వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే తొమ్మిది మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయం నుంచి నేషనల్ హెల్త్ మిషన్, తెలంగాణ రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థలపై నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ఏడాది కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల... 5లో

అభ్యంతరాలు ఇవ్వండి..

ఆందోళనలు వద్దు

ఇది డ్రాఫ్ట్ మాత్రమే.. మార్పులు, చేర్పులకు అవకాశం

- మాస్టర్‌ప్లాన్‌పై కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రెస్‌మీట్



నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

మాస్టర్‌ప్లాన్‌పై అభ్యంతరాలు ఉంటే జనవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు వరకు ఇవ్వొచ్చని.. ఆందోళనలు చేయొద్దని కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ తెలిపారు. ఇది డ్రాఫ్ట్ ...5లో

ఎంసెట్ కన్వీనర్‌గా బి డీన్‌కుమార్

- ఎడ్‌సెట్ మినహా అన్ని సెట్లకూ కొత్త కన్వీనర్లు
- ఉన్నత విద్యామండలి వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా వివిధ వృత్తి విద్యా, ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షలను నిర్వహించే విశ్వవిద్యాలయాలు, కన్వీ నర్లను ఉన్నత విద్యామండలి ఖరారు చేసింది. ఎడ్‌సెట్ మినహా అన్ని సెట్లకూ కొత్త కన్వీనర్లను నియమించింది. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయినా ఉన్నత విద్యామండలి కన్వీనర్లను మార్చడం చర్చనీయాంశంగా ...5లో




బి డీన్‌కుమార్


శ్రీరామ్ వెంకటేశ్


పి వరలక్ష్మి


బి రవీంద్రరెడ్డి


బి విజయలక్ష్మి


ఎ రామకృష్ణ


రాజేశ్‌కుమార్


మెస్రం వంశీయులు నాగోబా మహాపూజకు గంగాజలం కోసం గోదావరి హక్కిన మడుగుకు బయలుదేరారు. పాదయాత్రలో భాగంగా జైనూర్ మండలంలోని లేండిజాలలో బస చేసి శనివారం అక్కడి నుంచి బయలుదేరారు.



ఫాసిజంపై పోరుకు అవకాశాలు



పోరాటాలతో పాలకుల వెనకడుగు

- పోరాటాలన్నీ ఒకే వేదికగా జరగాల్సిన పని లేదు
- విరసం సాహిత్య పాఠశాలలో ఆకార్ పటేల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఫాసిజంపై పోరాటానికి భారతదేశంలో అవకాశాలింకా ఉన్నాయి. పలు పోరాటాల సందర్భంగా హిందుత్వ పాలకులు వెనకడుగు ...5లో



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు

ఏప్రిల్ 5 చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మికసంఘం పిలుపు



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆదివారం నాడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం నేతలు తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఏప్రిల్ ఐదో తేదీన తలపెట్టిన చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ.రమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిందనీ, దీనివల్ల నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని చేయాలని కోరారు. విద్యుత్ సవరణ చట్టం, నూతన విద్యావిధానం, ఎమ్‌వీ యాక్టులను వ్యతిరేకిస్తూ ఆదివారం నాడు రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పై డిమాండ్లపై వచ్చే మూడు నెలల పాటు గ్రామ, మండల స్థాయిలో విస్తృత స్థాయి ప్రచారం జరపాలని నిర్ణయించినట్టు తెలిపారు.

రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు

- రెండు గంటల్లో ఆరు చోట్ల దొంగల చేతివాటం



నవతెలంగాణ–సిటీబ్యూరో

హైదరాబాద్‌లో చైన్‌స్నాచర్లు మరోసారి రెచ్చిపోయారు. రెండు గంటల వ్యవధిలోనే ఆరు చోట్ల చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. పక్కా పథకం ప్రకారం రాచకొండ, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని ఉప్పల్ రాజధాని, కళ్యాణపురి, నాచారం నాగేంద్రనగర్, ఓయూలోని రవీంద్రనగర్, చిలకలగూడలోని రామాలయం గుండు, రామ్‌గోపాల్‌పేట్ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. శనివారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన వారిని లక్ష్యంగా చేసుకున్న దోపిడీ దొంగలు అదునుచూసి పని కానిచ్చారు. మాస్కులేసుకుని బైక్‌పై వచ్చిన నిందితులు మహిళల మెడలోని బంగారు ఆభరణాలను లాక్కెళ్లారు. ఉప్పల్‌లో ఉదయం 6:20 నుంచి 6:40 నిమిషాల్లోనే రెండుచోట్ల.. నాచారంలో 7:10కు, ఓయూలో 7:40 కు, చిలకలగూడలో 8గంటలకు, రామ్‌గోపాల్‌పేట్‌లో 8:20 నిమిషాలకు చోరీలకు పాల్పడ్డారు. కేవలం రెండు గంటల్లో పనిముగించుకుని ఉడాయించారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు నిందితులను పట్టుకునేందుకు పది ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. పలు బస్తీల్లో తనిఖీలను నిర్వహించారు. అనుమానాదస్పదంగా కనిపించిన వారిని పోలీసులు ప్రశ్నించారు. నిందితులు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని సికింద్రాబాద్ ప్యారడైస్ హోటల్ వద్ద స్వాధీనం చేసు కున్నారు. నిందితులు నార్త్ ఇండియాకు చెందిన వారుగా అనుమానిస్తున్నారు. స్నాచింగ్‌ల అనంతరం నిందితులు రైలులో పారిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.


వనస్థలిపురంలో రూ. 25 లక్షలు చోరీ..!

శుక్రవారం రాత్రి వనస్థలిపురంలో ద్విచక్ర వాహనంపై డబ్బులు తీసుకుని వెళ్తున్న ఎం.వెంకటరెడ్డి, నరేష్‌ను మరో ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి రూ. 25 లక్షలు దోచుకు వెళ్లారు. దాంతో వారు వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వారి స్కూటీని తనిఖీ చేశారు. ఈ క్రమంలో స్కూటీ డిక్కీలో మరో రూ.25 లక్షలు లభ్యమయ్యాయి. అనంతరం పోలీసులు వెంకటరెడ్డి ఇంట్లో సోదాలు నిర్వహించగా రూ.కోటి లభ్యమయ్యాయి. వెంకటరెడ్డిని విచారణ నిమిత్తం సీసీఎస్ పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలు మీడియా ముందు పెడతామని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలియజేశారు.

తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

మెట్టురవి, నారాయణ

- గౌరవ సలహాదారుగా ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా జె.వెంకటేశ్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మెట్టురవి, నారాయణ ఎన్నికయ్యారు. ఆ సంఘానికి గౌరవ సలహా దారులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా జె.వెంకటేశ్ ఉండనున్నారు. శనివారం ఈ మేరకు జె.వెంకటేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 33 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. కోశాధికారిగా సలార్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, అమీర్, చిరంజీవి, సహాయ కార్యదర్శులుగా మధు, మహేందర్, రాగుల రమేష్, జగదీష్‌లతో పాటు మరో నలుగురు ఆఫీస్ బేరర్లు, కో–ఆప్షన్ ఉండనున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా సతీష్, ఎడ్ల రమేష్, పెండ్యాల రవి, ఆకుతోట రాంచందర్, దేశిని రవి, శోభ, దాసరి యాకమ్మ, సతీష్, విజయలక్ష్మి, సమ్మయ్య, రామకృష్ణ, ఏడుగురు కో–ఆప్షన్ సభ్యులతో కలిపి మొత్తం 33 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో మెనూ ఛార్జీలు పెంచాలి

- సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థలు, వివిధ రకాల సంక్షేమ హాస్టళ్లలో మెనూ ఛార్జీలను పెంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, వివిధ రకాల సంక్షేమ హాస్టళ్లలో 2015, ఆగస్టులో అప్పటి నిత్యావసర ధరల ప్రకారం మెనూ ఛార్జీలను నిర్ణయించారని తెలిపారు. ఏడేండ్లు పూర్తయినా పాత మెనూయే కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే మెనూతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలను ఇప్పటికే పెంచుతారని ఆశించామని తెలిపారు. కానీ ఇప్పటి వరకూ పెంచలేదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని వివిధ సంక్షేమ హాస్టళ్లు, రాష్ట్ర గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

బీజేపీ, వీహెచ్‌పీ నాయకులను అరెస్టు చేయాలి

- ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై దాడి అమానుషం :ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన బీజేపీ, వీహెచ్‌పీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని విద్యాపరిరక్షణ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఎస్‌ఎస్‌ఎస్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయుడి విధులకు ఆటంకం కల్పించిన ఘటనకు బీజేపీ రాష్ట్ర శాఖ బాధ్యత వహించాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వినాయక చవితికి చందా అడిగితే ఇవ్వలేదనే దురుద్దేశంతోనే సంఘ్‌పరివార్ శక్తులు ఉద్దేశపూర్వకంగా మల్లికార్జున్‌పై దాడి చేశాయని తెలిపారు. అన్యమత ప్రచారం చేస్తున్నాడనీ, దేవుళ్లను కించపరుస్తున్నాడనే నెపంతో అవమాన కరంగా హింసించారన్నారు. ప్రొఫెసర్ చక్రధర్ రావు మాట్లాడుతూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేంటని ప్రశ్నించారు.పీఓడబ్ల్యు అధ్యక్షులు జి ఝాన్సీ మాట్లాడుతూ ఇలాంటి అమానవీయ ఘటనలను ప్రభుత్వం పునరావృతం కాకుండా చూడాలనీ, లేదంటే..ఆ పని ప్రజాసంఘాలే చేపడతాయని తెలిపారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులను హరించే విధంగా మతోన్మాద మూకలు వ్యవహరించడం చట్ట విరుద్ధమని తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, శ్రీకాంత్, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయి రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు శంకర్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు యాదగిరి, నాస్తిక సంఘం నాయకులు జీడి సారయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, జన్నారాపు రాజేశ్వర్, హైదరబాద్ జిల్లా కార్యదర్శి శ్రీను, ఉపాధ్యక్షుడు రాకేష్ పులి కల్పన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోల మార్ఫింగ్ కేసులో నిందితుల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన సీపీ డీఎస్ చౌహాన్
- ఆన్‌లైన్ చాటింగ్‌పై మహిళలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ–హయత్‌నగర్

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినుల ఫొటోలు మార్ఫింగ్ చేసి వేధిస్తున్న నలుగురు నిందితులను ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఎల్‌బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో నిందితుల వివరాలను రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ మీడియాకు వెల్లడించారు. గుంటూరు జిల్లాకు చెందిన చొప్పర లక్ష్మీ గణేష్, మేడ ప్రదీప్, విజయవాడకు చెందిన బాలం సతీష్, చవల దుర్గా ప్రసాద్‌ను ఈ కేసులో అరెస్టు చేశారు. ముందుగా వారు ఒక అమ్మాయిని పరిచయం చేసుకుని బ్లాక్ మెయిల్ చేసి ఆమె ద్వారా ఇతర విద్యార్థినుల ఫోన్ నెంబర్లు సేకరించారు. అనంతరం సామాజిక మాధ్యమాల్లో గ్రూపులు ఏర్పాటు చేసి అమ్మాయిలను వేధిస్తున్నారు. కాలేజీ విద్యార్థినులు, యాజమాన్యం ఫిర్యాదుతో నిందితులను పోలీసులు అరెస్టు చేసి 4 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కళాశాలల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామని సీపీ చెప్పారు.ఆన్‌లైన్ చాటింగ్‌పై యువతులు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మల్కాజిగిరి డీసీపీ రక్షితామూర్తి, ఏసీపీ నర్సింహా రెడ్డి, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి, ఎస్ఐలు సుధాకర్, శివ కృష్ణ మూర్తి, దనుజాయ్, రాము, నాగార్జున రెడ్డి ఉన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- విద్యార్థి, నిరుద్యోగ నేత చనగాని దయాకర్



నవతెలంగాణ–ఓయూ

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని విద్యార్థి, నిరుద్యోగ నేత చనగాని దయాకర్ డిమాండ్ చేశారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరుద్యోగులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ 2014 నుంచి పారదర్శకత లేని నోటిఫికేషన్‌లతో, అవగాహన లేని అధికారులతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడు తున్నారని విమర్శించారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలని నిరు ద్యోగులు కష్టపడుతుంటే.. కొత్త నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అవినీతి అక్రమ పాలనపై నిరుద్యోగ విద్యార్థులు గళం ఎత్తాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కూడా కేసీఆర్ తీరును ఖండించాలని కోరారు. చనిపోయిన నిరుద్యోగ అభ్యర్థులకు సంబంధించి ఆయా కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చిన్నగాని దయాకర్, నాయకులు మేడా శ్రీనివాస్, నాయక్, రాష్ట్ర నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మెన్ భీంరావు నాయక్, జేఎల్, డీఎల్ అభ్యర్థి గిరిజన సంఘ నాయకుడు కొర్ర ఈశ్వర్ లాల్ నాయక్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి ఓయూ పీఎస్‌కు తరలించారు.

బ్యాట్‌తో సూర్య ప్రతాపం, బంతితో బౌలర్ల సమిష్టితత్వం భారత్‌కు ఏకపక్ష విజయాన్ని కట్టబెట్టాయి. సూర్యకుమార్ యాదవ్ (112 నాటౌట్) అజేయ సెంచరీతో విశ్వరూపం చూపించగా రాజ్‌కోట్‌లో టీమ్ ఇండియా రాజసం చూపించింది. నిర్ణయాత్మక మ్యాచ్‌లో శ్రీలంకపై 91 పరుగులతో ఘన విజయం సాధించింది. టీ20 సిరీస్‌ను 2-1తో సొంతం చేసుకుంది. భారత్, శ్రీలంక తొలి వన్డే మంగళవారం గువహటిలో జరుగనుంది.



మిస్టర్ 360 అజేయ శతకం

సూర్య పంజా

- రాణించిన త్రిపాఠి, గిల్, అక్షర్
- నిర్ణయాత్మక టీ20లో భారత్ గెలుపు

2-1తో టీ20 సిరీస్ కైవసం

నవతెలంగాణ–రాజ్‌కోట్ : ఉత్కంఠ టీ20 సిరీస్‌కు ఏకపక్ష ముగింపు. చివరి టీ20లో భారత్ 91 పరుగుల తేడాతో గెలుపొందగా శ్రీలంకపై టీ20 సిరీస్ 2–1తో టీమ్ ఇండియా వశమైంది. సూర్యకుమార్ యాదవ్ (112 నాటౌట్, 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సులు) అజేయ శతక విధ్వంసంతో కదం తొక్కాడు. శుభ్‌మన్ గిల్ (46, 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు), రాహుల్ త్రిపాఠి (35, 16 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు), అక్షర్ పటేల్ (21 నాటౌట్, 9 బంతుల్లో 4 ఫోర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 229 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇక ఛేదనలో శ్రీలంక చేతులెత్తేసింది. భారత బౌలర్ల మెరుపులతో 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. మెండిస్ (23), డిసిల్వ (22), శనక (23) మాత్రమే చెప్పుకోదగిన పరుగులు చేశారు.

శ్రీలంక ధమాల్ : 230 పరుగుల ఛేదనలో శ్రీలంక 137 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు దూకుడగా 44 పరుగులు జోడించినా.. ఆ తర్వాత ఏ బ్యాటర్ క్రీజులో నిలువలేదు. అర్షదీప్ (3/20), పాండ్య (2/30), మాలిక్ (2/31), చాహల్ (2/30) విజృంభించారు. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయిన శ్రీలంక ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. 96/5తో మ్యాచ్‌పై ఆశలు ఆవిరి చేసుకున్న శ్రీలంక.. 16.4 ఓవర్లలోనే పోరాటం ముగించుకుంది.

త్రిపాఠి దూకుడు : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ ఇషాన్ కిషన్ (1) తొలి ఓవర్లోనే నిష్క్రమించాడు. రజిత వేసిన రెండో ఓవర్‌ను శుభ్‌మన్ గిల్ (46) మెయిడిన్ ఓవర్‌గా ఆడాడు. దీంతో పవర్‌ప్లేలో విలువైన రెండు ఓవర్లలో భారత్ వెనుకంజ వేసింది. నం.3 బ్యాటర్ రాహుల్ త్రిపాఠి (35) మూడో ఓవర్ నుంచి ఎదురుదాడి మొదలెట్టాడు. మధుశంకపై రెండు ఫోర్లు, ఓ సిక్సర్ బాదటంతో భారత్ ట్రాక్‌పైకి వచ్చింది. రజిత మరో ఓవర్‌లో బౌండరీ లేకుండా కట్టడి చేశాడు. ఈ సారి తీక్షణపై దండెత్తిన త్రిపాఠి ఏకంగా మూడు ఫోర్లు కొట్టాడు. కరుణరత్నెపై వరుస సిక్సర్లు బాదిన త్రిపాఠి ధనాధన్ జోష్ తీసుకొచ్చాడు. కానీ అదే ఓవర్లో వికెట్ కోల్పోయాడు. పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ 53/2తో మెరుగైన స్థితిలో నిలిచింది.

సూర్య షో : పవర్‌ప్లేలో చివరి బంతిని ఎదుర్కొన్న సూర్య కుమార్ (112 నాటౌట్) సునామీ ముంగిట నిశ్శబ్దం తరహాలో తొలి బంతికి పరుగులేమీ చేయలేదు. ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్లో కరుణరత్నెపై మొదలైన సూర్య సునామీ ఇక ఎక్కడా ఆగలేదు. 4, 6తో ధనాధన్ మొదలెట్టిన సూర్య.. శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించాడు. నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో 26 బంతుల్లోనే అర్థ సెంచరీ పూర్తి చేశాడు. అర్థ సెంచరీ అనంతరమే మిస్టర్ 360 షో షురూ చేశాడు. తర్వాతి 50 పరుగులను 19 బంతుల్లోనే పిండుకున్న సూర్య.. సిక్సర్ల సునామీ సృష్టించాడు. తీక్షణపై రెండు, మధుశంకపై రెండు, రజితపై మరో సిక్సర్‌తో 45 బంతుల్లోనే కెరీర్ మూడో టీ20 సెంచరీ సాధించాడు. 40 బంతుల్లోనే 95 పరుగులు పిండుకున్న సూర్య.. మూడెంకల స్కోరుకు మరో ఐదు బంతులను తీసుకున్నాడు. ఈ సమయంలో గిల్ మరో ఎండ్‌లో సూర్యకు చక్కగా సహకరించాడు. నెమ్మదిగా ఆడినా వేగం పుంజుకున్న గిల్ అర్థ సెంచరీ ముంగిట వికెట్ కోల్పోయాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్య (4), దీపక్ హుడా (4) వెన్వెంటనే నిష్క్రమించినా.. అక్షర్ పటేల్ (21 నాటౌట్) జతగా భారత్‌కు భారీ స్కోరు అందించాడు. అక్షర్ నాలుగు బౌండరీలతో విశ్వరూపం చూపించాడు. సూర్య, అక్షర్ మెరుపులతో భారత్ 229 పరుగుల భారీ స్కోరు సాధించింది. శ్రీలంక బౌలర్లలో మధుశంక (2/55) రజిత (1/35), కరుణరత్నె (1/52), హసరంగ (1/36) వికెట్లు తీసుకున్నారు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : ఇషాన్ కిషన్ (సి) డిసిల్వ (బి) మధుశంక 1, శుభ్‌మన్ గిల (బి) హసరంగ 46, రాహుల్ త్రిపాఠి (సి) మధుశంక (బి) కరుణరత్నె 35, సూర్యకుమార్ నాటౌట్ 112, హార్దిక్ పాండ్య (సి) డిసిల్వ (బి) రజిత 4, దీపక్ హుడా (సి) హసరంగ (బి) మధుశంక 4, అక్షర్ పటేల్ నాటౌట్ 21, ఎక్స్‌ట్రాలు : 6, మొత్తం : (20 ఓవర్లలో 5 వికెట్లకు) 229.

వికెట్ల పతనం : 1-3, 2-52, 3-163, 4-174, 5-189.

బౌలింగ్ : మధుశంక 4-0-55-2, రజిత 4-1-35-1, మహీశ్ తీక్షణ 4-0-48-0, కరుణరత్నె 4-0-52-1, హసరంగ 4-0-36-1.

శ్రీలంక ఇన్నింగ్స్ : నిశాంక (సి) మావి (బి) అర్షదీప్ 15, మెండిస్ (సి) మాలిక్ (బి) అక్షర్ 23, ఫెర్నాండో (సి) అర్షదీప్ (బి) పాండ్య 1, డిసిల్వ (సి) గిల్ (బి) చాహల్ 22, అసలంక (సి) మావి (బి) చాహల్ 19, శనక (సి) అక్షర్ (బి) అర్షదీప్ 23, హసరంగ (సి) హుడా (బి) మాలిక్ 9, కరుణరత్నె (ఎల్బీ) పాండ్య 0, తీక్షణ (బి) మాలిక్ 2, రజిత నాటౌట్ 9, మధుశంక (బి) అర్షదీప్ 1, ఎక్స్‌ట్రాలు : 13, మొత్తం :(16.4 ఓవర్లలో ఆలౌట్) 137.

వికెట్ల పతనం : 1-44, 2-44, 3-51, 4-84, 5-96, 6-107, 7-123, 8-127, 9-135, 10-137.

బౌలింగ్ : హార్దిక్ పాండ్య 4-0-30-2, అర్షదీప్ 2.4-0-20-3, శివం మావి 1-0-6-0, అక్షర్ పటేల్ 3-0-19-1, ఉమ్రాన్ మాలిక్ 3-0-31-2, చాహల్ 3-0-30-2.

ఆటలు

చీఫ్ సెలక్టర్‌గా చేతన్ శర్మ

- పాత కమిటీ చీఫ్‌నే కొనసాగించిన సీఏసీ
- నూతన సెలక్షన్ కమిటీ నియామకం



ముంబయి : బీసీసీఐ ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పున నియమితులయ్యారు. శివ సుందర్ దాస్, సలిల్ అంకోల, సుబ్రతో బెనర్జీ, శరత్‌లు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు బీసీసీఐ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ముగ్గురు సభ్యులతో కూడిన బీసీసీఐ క్రికెట్ సలహా సంఘం (సీఏసీ) సిఫారసుల మేరకు బోర్డు నూతన సెలక్షన్ కమిటీని నియమించింది.

600 మంది : నిరుడు నవంబర్‌లో సీనియర్ సెలక్షన్ కమిటీపై బీసీసీఐ వేటు వేసింది. ఆ వెంటనే సెలక్షన్ కమిటీని నియమించేందుకు అశోక్ మల్హోత్రా, సులక్షణ నాయక్, జతిన్ పరంజిపెలతో క్రికెట్ సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది. సీనియర్ సెలక్షన్ కమిటీలో పని చేసేందుకు 600 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. బీసీసీఐ సూచించిన అర్హత ప్రకారం 600 మంది రేసులో నిలిచినా.. క్రికెట్ సలహా సంఘం 11 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసింది. డిసెంబర్ 30న బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో 11 మందిని సీఏసీ ఇంటర్వ్యూ చేసింది. ఇంటర్వ్యూ చేసిన 11 మంది నుంచి సీఏసీ ఐదుగురు సభ్యులను ఎంపిక చేసింది. నూతన సెలక్షన్ కమిటీ రానున్న భారత్, న్యూజిలాండ్ వైట్‌బాల్ సిరీస్‌ను జట్లను ఎంపిక చేయనుంది.

ముందే సంకేతం! : 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో భారత్ పరాజయం అనంతరం సీనియర్ సెలక్షన్ కమిటీపై బీసీసీఐ వేటు వేసింది. 2021, 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లు సహా 2022 ఆసియా కప్‌కు జట్లను ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీని చేతన్ శర్మ సారథ్యం వహించారు. పాత సెలక్షన్ కమిటీని రద్దు చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకున్నప్పటికీ.. చేతన్ శర్మను కొనసాగించేందుకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. నవంబర్‌లో సెలక్షన్ కమిటీపై వేటు పడినా.. ఆ తర్వాత రంజీ సీజన్‌ను పాత సెలక్షన్ కమిటీ సభ్యులే పర్యవేక్షించారు. భారత క్రికెట్ సమీక్షా సమావేశంలో సైతం జట్టు మేనేజ్‌మెంట్‌తో పాటు చేతన్ శర్మ పాల్గొన్నారు. ఆ సమావేశంలో భారత క్రికెట్ రోడ్‌మ్యాప్‌ను సైతం చర్చించారు. కీలక సమావేశానికి చేతన్ శర్మ హాజరు కావటంతో నూతన సెలక్షన్ కమిటీకి సైతం అతడే చైర్మెన్‌గా కొనసాగుతాడనే సంకేతాలు బోర్డు ఇచ్చింది.

నూతన సెలక్షన్ కమిటీ : చేతన్ శర్మ (చైర్మెన్), శివ సుందర్ దాస్, సుబ్రతో బెనర్జీ, సలిల్ అంకోలా, శ్రీధరన్ శరత్.



సింధు పునరాగమనం

- మారిన్‌తో మ్యాచ్‌లో రీ ఎంట్రీ
- మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్

కౌలాలంపూర్ : భారత బ్యాడ్మింటన్ స్టార్ పి.వి సింధు పునరాగమనానికి రంగం సిద్ధం చేసుకుంది. కాలు కండరాల గాయంతో గతేడాది సుమారు సగం సీజన్‌కు పూర్తిగా దూరమైన తెలుగు తేజం కొత్త ఏడాదిలో రీ ఎంట్రీ ఇవ్వనుంది. జనవరి 10 నుంచి ఆరంభం కానున్న మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్‌లో పి.వి సింధు పోటీపడనుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో చిరకాల ప్రత్యర్థి కరొలినా మారిన్ (స్పెయిన్)తో సింధు తలపడనుంది. ఒలింపిక్ చాంపియన్ కరొలినా మారిన్ అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగుతుండగా, భారత స్టార్ షట్లర్‌కు ఆరో సీడ్ లభించింది.

పారిస్ పసిడి లక్ష్యంగా!

'సుదీర్ఘ విరామం. కామన్‌వెల్త్ క్రీడల అనంతరం ఐదు నెలల తర్వాత మళ్లీ ఆడబోతున్నాను. పునరాగమనం ఆసక్తిగా అనిపిస్తోంది. గొప్ప ఏడాదిగా సాగుతుందని ఆశిస్తున్నాను. కరొలినా మారిన్‌తో తొలి మ్యాచ్ ఆడనుండటం బాగుంది. మారిన్‌తో పోటీ ఎప్పుడూ కఠినంగానే ఉంటుంది. రీ ఎంట్రీ ఆరంభంలోనే మారిన్ వంటి చాంపియన్‌తో ఆడటం నాకు కూడా మేలు చేస్తుంది.

నా ఆటను నేను విశ్లేషించుకునే వీలు చిక్కుతుంది. గాయం నుంచి కోలుకోవటంపైనే ఇంత కాలం దృష్టి పెట్టాను. అమ్మా నాన్నలతో పాటు కోచ్ పార్క్, ట్రైనర్ శ్రీకాంత్ వర్మ, ఫిజియో వెవెంజిలె రీ ఎంట్రీ చక్కగా ప్లాన్ చేశారు. ప్రాక్టీస్ సెషన్లో చూడదగ్గ స్ట్రోక్స్ ఆడుతుండటం సంతోషంగా ఉంది. ఒత్తిడి అంటూ ఏమీ లేదు. అంతర్జాతీయ స్థాయి ఆటకు అలవాటు పడ్డాను. ఎటువంటి సవాల్‌నైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాను. త్వరలో ఒలింపిక్ అర్హత ప్రక్రియ ఆరంభం కానుంది. అత్యున్నత స్థాయిలో ఆడటం ఎప్పుడూ మంచి అనుభూతి అందిస్తుంది. వచ్చే ఏడాది పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో.. అల్టిమేట్ లక్ష్యం పసిడి పతకం నెగ్గటమే' అని సింధు తెలిపింది.

మలేషియా ఓపెన్‌లో భారత వెటరన్ షట్లర్ సైనా నెహ్వాల్ సైతం బరిలో నిలిచింది. అన్‌సీడెడ్‌గా ఆడనున్న మాజీ వరల్డ్ నం.1 సైనా నెహ్వాల్.. తొలి రౌండ్లో చైనా షట్లర్ హాన్ యువెతో పోటీపడనుంది. చైనీస్ తైపీ షట్లర్ వెన్ చీతో యువ షట్లర్ ఆకర్షి కశ్యప్ ఆడనుంది. మాళవిక బాన్సోద్.. దక్షిణ కొరియా స్టార్, రెండో సీడ్ యంగ్‌తో తొలి రౌండ్లో తలపడనుంది. ఇక మెన్స్ సింగిల్స్‌లో మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్‌కు కఠిన డ్రా ఎదురైంది. తొలి రౌండ్లో జపాన్ ఆటగాడు కెంటా నిషిమోటతో శ్రీకాంత్ అమీతుమీ తేల్చుకోనున్నాడు.

భారత యువ కెరటం లక్ష్యసేన్‌తో సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ తొలి రౌండ్లో పోటీపడనున్నాడు. పురుషుల డబుల్స్‌లో భారత స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి, చిరాగ్ శెట్టిలు తొలి రౌండ్లో దక్షిణ కొరియా జోడీతో ఢీకొట్టనుంది.

రవాణ రంగ కార్మికులను దోచుకుంటున్న ప్రభుత్వాలు

ట్రాన్స్‌పోర్ట్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య
- హైదరాబాద్‌లో సాగిన సంఘర్ష జీపుజాతా



నవతెలంగాణ-సిటీబ్యూరో/ముషీరాబాద్

'రవాణ రంగ కార్మికులను ఫైన్‌లు, చలాన్ల పేరుతో దోచుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని మాత్రం గాలికొదిలేసింది. దినదిన గండం నూరేండ్ల ఆయుషులా నిత్యం అభద్రతాభావంతో గడుపుతున్న కార్మికుల జీవితాల్లో సామాజిక భద్రత కల్పించేందుకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి' అని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్ నాయకత్వంలో సాగుతున్న సంఘర్ష జీపుజాతా శనివారం హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించింది. ఈ యాత్రకు హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సెంట్రల్ బస్ స్టేషన్‌లో వందలాది మంది డ్రైవర్లతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి జాతా కాచిగుడ మీదుగా బర్కత్‌పుర డిపో, బాగ్‌లింగంపల్లిలోని ఆర్‌టీసీ కల్యాణమండపం వద్ద ఉన్న డీసీఎం అడ్డాకు చేరింది. ఆటోడ్రైవర్‌ల మీటింగ్‌లో ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. 'లక్షలాది మంది కార్మికులు ఆటో, ట్యాక్సీ, లారీ, గూడ్స్, రవాణ, స్కూల్‌బస్సు వంటి వాటిల్లో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరు ప్రమాదాల్లో గాయపడినా, అంగవైకల్యం, అనారోగ్యం పాలైనా ఎటువంటి సహాయం అందే పరిస్థితి లేదు. ఈ పరిస్థితులపై అధ్యయనం చేసిన వివి.గిరి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ వారు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో దేశవ్యాప్తంగా రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేశారు. ఆ సిఫార్సులను ఇప్పటికైనా ప్రభుత్వం అమలు చేసి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలి' అని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం మోటారు వాహన చట్టం సవరించి ఎంవీయాక్టు 2019 తెచ్చిందని, దాంతో డ్రైవర్ల ఆదాయాన్ని మూడు ఫైన్‌లు, ఆరు చలాన్ల విధించి కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా స్టేట్ క్యారేజీలుగా ఉన్న పర్మిట్‌లను నేషనల్ పర్మిట్‌లుగా మార్పు చేసి ఆర్టీసీలాగా స్టేట్ క్యారేజీలుగా ప్రయివేటు వాహన యజమానులకు అవకాశమిస్తున్నారని, దాంతో ఆర్టీసీని క్రమంగా దివాళ తీయించే కుట్ర దాగి ఉందని అన్నారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిలు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ పేరుతో విపరీతంగా చలాన్లు వేస్తూ కార్మికుల ఆదాయాలను కొల్లగొడుతోందని చెప్పారు. వాహనాల పార్కింగ్ పెద్ద సమస్యగా మారిందని, దీన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. కేరళ రాష్ట్రంలో ప్రభుత్వం రవాణ రంగం కార్మికుల కోసం 'సవారీ' యాప్ తీసుకొచ్చి 8శాతం మాత్రమే కమీషన్ తీసుకుంటున్నదని గుర్తుచేశారు. అలాగే, 6 శాతం నిధులను రాష్ట్ర సంక్షేమ మండలికి ఇస్తున్నదని, రాష్ట్రంలోనూ ఇలాంటి యాప్‌ను తీసుకురావాలని కోరారు. ఇక్కడ ఉబర్, ఓలా సంస్థలు 35శాతం కమీషన్ తీసుకుంటూ క్యాబ్, ఆటో, డ్రైవర్‌లను దోచుకుంటున్నాయని, దీన్ని 5శాతం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌బాబు, కోశాధికారి సతీష్, నాయకులు కలీమ్, ముఖేష్, ఉమేష్‌రెడ్డి, సాబేరా, అహ్మద్‌ఖాన్, కృష్ణ, కుమార్, ఇషాక్, సిద్ధిక్, పరీద్, నజీర్‌చ కయ్యూమ్, సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, నగర నాయకులు రమేష్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మగౌరవ భవనాలను సీఎంతో ప్రారంభింపజేస్తాం

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- కోకాపేట్‌లో యాదవ సంఘం భవన నిర్మాణ పనుల పరిశీలన



మాట్లాడుతన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా కోకాపేట్‌లో నూతనంగా నిర్మిస్తున్న కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలను సీఎం కేసీఆర్‌తో ప్రారంభింపజేస్తామని పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో నిర్మిస్తున్న కురుమ, యాదవ సంఘం భవన నిర్మాణ పనులను శనివారం మంత్రి పరిశీలించారు. అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. యాదవ సంఘం భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్‌తో మాట్లాడి మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో దాదాపు 41 కుల సంఘాల భవనాలను నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గొల్లకుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్టు తెలిపారు. కుల సంఘం భవనం కోసం ఐదెకరాల భూమి, రూ.ఐదు కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. పనులు ముగింపు దశకు చేరుకున్నాయని తెలిపారు. పనులను త్వరలోనే పూర్తి చేసి, ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. యాదవులు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గొల్లకుర్మలకు గొర్రెలు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఫెడరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాల్‌రాజుయాదవ్, రావులు శ్రీధర్‌రెడ్డి, సుందర్‌రాజు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యేలు నోముల భగత్, జైపాల్‌యాదవ్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం, కలెక్టర్ అమోయ్‌కుమార్, సీఈ అనిల్‌కుమార్, యాదవ సంఘం నాయకులు చింతల రవీందర్‌యాదవ్, నార్సింగి వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్‌యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు ప్రశాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

ఆహార అలవాట్లు మెరుగుపరచుకోండి

- వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ- రామచంద్రాపురం

ప్రస్తుత కాంక్రీట్ వ్యవస్థ, కలుషిత వాతావరణం దృష్ట్యా ప్రజలు ఆహార అలవాట్లు మెరుగుపరచుకొని సుఖవంతమైన జీవితాన్ని గడపాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో రూ.17 కోట్ల 75 లక్షల అంచనాతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను శాసనమండలి మాజీ చైర్మెన్ భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధుతో కలిసి మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయినగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు నిత్యం తమ జీవిత సమయంలో కొంత భాగం వాకింగ్, యోగా, మెడిటేషన్ వంటి వాటికి కేటాయించాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిర్దేశించిన సమయంలో సాయి నగర్‌కాలనీ పార్కును నిర్మించామన్నారు. త్వరలో గుడి నిర్మాణం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదికలపై శాసనసభలో చర్చించాలి

- రాష్ట్ర పన్నుల్లో జీపీలకు 40 శాతం నిధులివ్వాలి : ఎఫ్‌జీజీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదికలను శాసనసభలో పెట్టి వాటిపై చర్చించాలనీ, రాష్ట్ర పన్నుల్లో నుంచి పంచాయతీలకు 40 శాతం నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం.పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక సంఘం తమ నివేదికను ప్రభుత్వానికి పంపినా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సంఘం నివేదికలను అడిగినా ఇవ్వట్లేదని తెలిపారు.

గుండెపోటుతో రిమాండ్ ఖైదీమృతి

- అనుమానాలు వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు
- కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో

నవతెలంగాణ-నిర్మల్

జైలులో రిమాండ్ ఖైదీ గుండెపోటుతో మృతిచెందాడు. అయితే, దీనిపై కుటుంబీకులు, గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ ఎదుట రాస్తారోకో చేశారు. ఈ ఘటన నిర్మల్ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో శనివారం జరిగింది. జైలు అధికారులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

లక్ష్మణచాంద మండలం పీచర గ్రామానికి చెందిన కాల్వ సురేష్(27) డిసెంబర్ 24న ముగ్గురు స్నేహితులతో కలిసి చేపలు పట్టేందుకు గ్రామ సమీపంలోని కుంట వద్దకు వెళ్లారు. కుంటలో విద్యుత్ సరఫరా చేసి చేపలను పట్టుకుందామనుకున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో సురేష్ విద్యుద్ఘాతంతో చనిపోయాడు. నిబంధనలకు వ్యతిరేకంగా విద్యుత్ సరఫరా చేసి చేపలను పట్టడంతోపాటు, ఒకరి మృతికి సతీష్ మరో ఇద్దరు మిత్రులు కారణమని మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. డిసెంబర్ 26న ముగ్గురిని రిమాండ్‌కు సబ్‌జైలుకు తరలించారు. శనివారం రాత్రి 12 గంటలకు సతీష్‌కు గుండెపోటు వచ్చింది. జైలు సిబ్బంది ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కొంత ఆరోగ్యం మెరుగైన తర్వాత తిరిగి జైలుకు తీసుకొచ్చారు. మూడు గంటల సమయంలో మరోసారి గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలించారు. వైద్యులు సతీష్‌ను పరీక్షించి అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు.



రాస్తారోకో

సతీష్ మృతిపై అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు గ్రామస్తులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట రాస్తారోకో చేశారు. రహదారిపై రెండు గంటలకుపైగా బైటాయించారు. పలు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు సంఘీభావం తెలిపారు. జైలర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. జైలు అధికారుల నిర్లక్ష్యంతోనే సతీష్ చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. చిన్న వయసులో గుండెపోటు రావడం ఏంటని, ఆయనకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని చెప్పారు. సతీష్ కుటుంబ సభ్యులను, గ్రామస్తులను అధికారులు, పోలీసులు శాంతింపజేశారు. విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు వెనుదిరిగారు. సబ్‌జైలు, ప్రభుత్వ ఆస్పత్రిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

తెలుగు కవుల సేవలు మరువలేనివి

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు రమణాచారి

నవతెలంగాణ-దోమకొండ

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, భాషా పరిరక్షణ కోసం కృషి చేస్తున్న తెలుగు కవుల సేవలు మరువలేనివని విశ్రాంత ఐఏయస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు రమణాచారి అన్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం గడికోట సంస్థానాదీశులు కామినేని అనిల్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ సాహిత్యం, తెలుగు కవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి రమణాచారి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాహిత్యాన్ని ప్రజలకు చాటిచెప్పడంతో, సాహిత్యాన్ని కాపాడటంతో తెలుగు కవుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. తెలుగు సాహిత్యాన్ని నేటి తరం



సమాజానికి అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందులో దోమకొండ గడికోట సంస్థానాదీశులు కామినేని అనిల్ శోభన గడి కోటలో తెలుగు సాహిత్యం, కవుల సేవ కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. కామారెడ్డి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు జితేష్ వి.పాటిల్‌కు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్‌గా ఎన్ని రోజులు పని చేసామన్నది ముఖ్యం కాదని రాజకీయ ఒత్తిడిలకు తలోగ్గకుండా ప్రజలకు మంచి సేవ చేస్తే వారి మనసులో చిరకాలం నిలిచిపోతామన్నారు. దోమకొండ గడికోట యునెస్కో అవార్డు రావడం చాలా సంతోషకరమని చెప్పారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యాన్ని ప్రజలకు అందిస్తున్న పండిట్, కవులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని, తెలుగు సాహిత్యంపై నేటి తరం యువత, ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమం దోమకొండ గడికోటలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తనకు పూర్తిగా తెలుగు రాకపోయినా తెలంగాణ బిడ్డగా చూసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, శాంతా బయోటెక్ అధినేత వరప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ నల్లపు అంజలి, ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంపీఓ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ శాంత తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల మార్గదర్శకత్వంలో నడుచుకోవాలి

- కేవీపీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొప్పుల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమాజ హితం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల మార్గదర్శకత్వంలో ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల చిత్రపటాలతో మంచి క్యాలెండరు ముద్రించడం అభినందనీయమన్నారు. నేటితరం అనేక తప్పుడు మార్గాల్లో పయనిస్తుందనీ, సమాజంలో కుల, అసమానతలు అంతం కావాలనే లక్ష్యంతో జ్యోతిబాపూలే, అంబేద్కర్ పోరాడారని గుర్తుచేశారు. వారి జీవిత చరిత్రలను నేటితరం పఠనం చేయాలన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రకాల పౌర స్వేచ్ఛ లను ఆహ్వానించాలని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాలన్నారు. కేవీపీఎస్ అనేక సామాజిక ఉద్యమాలకు సారథ్యం వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్ వెస్లీ, టీ స్కైలాబ్ బాబు,



కరెన్సీ నోట్ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, కేవీపీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం దశరథ్, నగర అధ్యక్షులు టి సుబ్బారావు నాయకులు దర్శనం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బాబుకు జన్మనిచ్చాక.. తల్లి మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే.. : కుటుంబీకుల ఆందోళన
- ఫిట్స్.. గుండెపోటు వచ్చింది : సూపరింటెండెంట్

నవతెలంగాణ-ఆర్మూర్

బాబుకు జన్మనిచ్చాక.. బాలింత మృతిచెందింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆస్పత్రిలో శనివారం జరిగింది. అయితే, వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతిచెందిందని ఆరోపిస్తూ కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి.. డొంకేశ్వర్‌కు చెందిన శ్రీలత(27)కు పురిటి నొప్పులు రావడంతో ఆర్మూర్ ప్రభుత్వ



ఆస్పత్రికి శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు. శని వారం ఉదయం గైనకాలజిస్ట్ నార్మల్ డెలివరీ చేయగా బాబు పుట్టాడు. అనంతరం గంట తర్వాత బాలింత మృతిచెందింది. అయితే, వైద్యుల నిర్లక్ష్యం వల్లేనంటూ కుటుంబీకులు ఆరోపించారు. ఈ విషయమై పట్టణ ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగరాజు ను వివరణ కోరగా,, బాలింత శ్రీలతకు ఫీట్స్.. గుండె పోటు రావడంతోనే మృతిచెందినట్టు తెలిపారు.



ఆస్పత్రి ఎదుట కుటుంబీకుల ఆందోళన

కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ధర్నా చేపట్టారు. చికిత్స చేసిన వైద్యురాలు బయటకు వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. పురిటి నొప్పులు బాగా వస్తున్నాయని ఆపరేషన్ చేయాలని ఎంత చెప్పినా వైద్యులు పట్టించుకోలే దని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వచ్చి వారిని శాంతింపజేశారు.

మట్టి తరలింపు అనుమతులు రద్దు చేయాలి

- రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు
- కార్యదర్శిని గ్రామపంచాయతీలో వేసి తాళం వేసేందుకు యత్నం
- ప్రజాభిప్రాయాలను తిరస్కరించిన పాలకవర్గం



నవతెలంగాణ-మునుగోడు

ఇటుక బట్టీల తయారీ కోసం చెరువు మట్టిని తరలించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని గ్రామస్తులు కార్యాలయం వద్ద శనివారం రాస్తారోకో నిర్వహించారు. కార్యదర్శిని గ్రామపంచాయతీ కార్యాలయంలో వేసి తాళం వేసేందుకు యత్నించారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. కార్యదర్శి గ్రామాభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే వనరులను ఎలా అమ్మాలనే విషయంపై దృష్టి సారించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దచెరువులోని మట్టిని ఇటుకబట్టీకి తరలించేందుకు అనుమతులు ఇవ్వొద్దని గ్రామస్తులు గ్రామసభలో వ్యతిరేకించారన్నారు. అయినా కార్యదర్శి, గ్రామపంచాయతీ పాలకవర్గం ఇటుకబట్టీ వ్యాపారులు ఇచ్చే ముడుపులకు ఆశపడి అనుమతులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులోని మట్టిని తరలిస్తే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందన్నారు. వెంటనే మట్టిని తరలించేందుకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సర్పంచ్, గ్రామకార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ మాదరగోని యాదయ్య, బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు బోయపర్తి సురేందర్, బీజేపీ మండల నాయకులు వీరమల్ల సురేష్, జీడిమడ్ల రామలింగయ్య, సూర శంకర్, జీడిమడ్ల పెంటయ్య, చింతల శ్రీను, జీడిమడ్ల యాదగిరి, వెంపల్ల సత్తయ్య, సూర మహేష్, జాల నర్సింహ పాల్గొన్నారు.

178 గ్రాముల కొకైన్ స్వాధీనం

- దాని విలువ రూ.18 లక్షలు



నవతెలంగాణ-హయత్‌నగర్

చదువు పేరుతో దేశంలోకి చొరబడి నకిలీ పాస్ పోర్ట్, వీసాలు సృష్టించి కొకైన్‌ను విద్యార్థులకు సరఫరా చేస్తున్న నైజీరియాకు చెందిన గాడ్విన్ ఇఫియాంగ్‌ను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం హైదరాబాద్ హయత్‌నగర్‌లోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హయత్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ వివరాలు తెలిపారు. గాడ్విన్ ఇఫియాంగ్ అనే వ్యక్తి మోరీస్ మేషాగ్ని ఉమర్ పేరుతో చదువు కోసమంటూ ఇండియాకు వచ్చాడు. డబ్బు కోసం బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తెచ్చి రూ.10వేలకు గ్రాము చొప్పున అమ్ముతున్నాడు. గతంలో అతను ధూల్‌పేట్‌లో డ్రగ్స్ కేసులో అరెస్టు అయ్యి జైలు జీవితం గడిపి విడుదలయ్యాడు. అనంతరం నకిలీ పాస్‌పోర్ట్‌ను కలిగి 3 నెలల్లో 400 సిమ్ కార్డులు కొనుగోలు చేసి ఉపయోగించాడు. ఇప్పటి వరకు అతను 22గ్రాముల కొకైన్ అమ్మాడు. ఈ క్రమంలో ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ హైమద్ ఆదేశాల మేరకు నిందితుడిని పట్టుకున్నారు. వనస్థలిపురం హుడా పార్క్ వద్ద అతన్ని అదుపులోకి తీసుకుని 178 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. పూర్తి విచారణ జరిపి దీని వెనుక ఎవరెవరు ఉన్నారో త్వరలో వెల్లడిస్తామని ఇన్‌స్పెక్టర్‌లు తెలిపారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శివ జ్యోతి, ఎస్ఐలు కృష్ణకాంత్, సంధ్య, నరేష్, సరళ ఉన్నారు.

రైతులపై లాఠీచార్జిని ఖండిస్తున్నాం : తరుణ్‌చుగ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కామారెడ్డిలో రైతులపై పోలీసుల లాఠీచార్జిని, తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ, నియంతృత్వ వైఖరికి ఈ ఘటన అద్దం పడుతున్నదని పేర్కొన్నారు. కేసీఆర్ అనుచరులు రైతుల భూములను ఆక్రమించుకునేందుకు ధరణి ఉపయోగపడుతున్నదని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి రియల్టర్లకు లబ్ది చేకూర్చే ప్రతిపాదిత కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సైదాబాద్ లోకాయుక్త బస్తీవాసులకు అండగా ఉంటాం : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సైదాబాద్‌లోని లోకాయుక్త బస్తీలో 50 ఏండ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారి నివాసాలను కూల్చేయడం దుర్మార్గమనీ, ఆ బస్తీవాసుల పోరాటానికి తాము అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రకటించారు.శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో లోకాయుక్త బస్తీవాసులు బండిని కలిశారు. 50 ఏండ్లుగా అక్కడే ఉంటున్నామనీ, కరెంటు బిల్లులు కడుతున్నామని చెప్పారు. రాత్రికి రాత్రే తమ గుడిసెలను కూల్చేయడం వల్ల తమ రేషన్, ఆధార్‌కార్డులు, పిల్లల సర్టిఫికెట్లను, సామాగ్రిని కోల్పోవాల్సి వచ్చిందని వాపోయారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ..బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేసి అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బాధితుల పక్షాన న్యాయపోరాటం చేస్తామన్నారు.

రోడ్ల దుస్థితిపై పట్టింపేది..

- సీపీఐ(ఎం) నాయకుల రాస్తారోకో


నవతెలంగాణ- మంచిర్యాల



మంచిర్యాల జిల్లా కేంద్రంలో రోడ్ల దుస్థితిపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పట్టింపులేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి విమర్శించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జితోపాటు బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిపై రాస్తారోకో చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి, బైపాస్, ఇస్లాంపూర్ ప్రాంతాల్లో రోడ్లన్నీ ప్రమాదకరంగా ఉన్నప్పటికీ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఆర్ అండ్ బీ శాఖ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు వీధి పాలవుతున్నాయని తెలిపారు. దుమ్ము ధూళి వ్యాపించడంతో సమీప ఇండ్ల జనాల పరిస్థితి దయనీయంగా మారిందని, రోడ్ల దుస్థితిపై ఇప్పటికైనా స్పందించకుంటే పట్టణ దిగ్బంధ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి రోడ్ల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, నాయకులు గోమసా ప్రకాష్, దాసరి రాజేశ్వరి, కనికరం అశోక్, దూలం శ్రీనివాస్, గుమసా అశోక్, దాగం రాజారం, జిల్లా కమిటీ సభ్యులు అబ్బుజు రమణ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

సంపాదకీయం

చీకటి తలపు



భిన్న అభిప్రాయాలు, భిన్నమైన నమ్మకాలు, విభిన్నమైన సంప్రదాయాల సమ్మేళన స్థలి భారతదేశం. ఎవరి అభిప్రాయాన్నయినా వ్యక్తపరచుకునేందుకు హక్కును కలిపిస్తున్న రాజ్యాంగమున్న దేశం మనది. అందుకే ఈ దేశ పౌరులంగా మన మంతా గర్వపడతాం. దేశాన్ని ప్రేమిస్తాం. భారతీయులందరినీ సహెూదరులుగా భావిస్తాం. కలిసి నడిచేందుకు ప్రతిజ్ఞ చేస్తాం. బహువిధమైన వారసత్వానికి ఆనందపడతాం. మరిప్పుడు ఏమైందీ ఆలోచనలకు? కారుమబ్బులేవో కమ్మేస్తున్నాయి క్రమంగా... చీకటి తలుపులేవో తెరుచుకుంటున్నాయి! భిన్న అభిప్రాయాలపై దౌర్జన్య కోరలేవో దాడులకు తెగబడుతున్నాయి. ఆలోచనల్లో అంధత్వం తాండవిస్తోంది. సహన పూరిత సహజీవన దృశ్యం అదృశ్యమవుతోంది. డెబ్బయి ఐదేండ్లుగా నిలుపుకున్న విలువలు నిలువునా ధ్వంసమవుతున్న చిత్రం ప్రత్యక్షమవుతోంది.

> మన జీవితంలో ఇబ్బంది పెడుతున్న సమస్య లన్నింటినీ ఒక్క దెబ్బతో ఏ శక్తి పరిష్కరించగలదు? దీనికి ఒకే ఒక్క సమాధానం... అదే విజ్ఞాన శాస్త్రం" అని ఆయన చెప్పిన సత్యవాక్కులు వీరి చెవికి ఎక్కుతాయా! విజ్ఞానం వికసించడానికి కావాల్సిన స్వేచ్ఛా వాతావరణాన్ని తీసివేసి, విశ్వాసాల ఆధారంగా ప్రగతిని సాధించలేమనే విషయం బోధపడేదెప్పుడు!

వాళ్లు వేటినీ వొదలటం లేదు. రాజ్యాంగపు విలువలనే కాలరాస్తున్నారు. విద్యను కాషాయీకరించటమే కాదు, విద్యార్థులనూ, అధ్యాపకులనూ మార్చేందుకు బలప్రయోగాలనూ ఉపయోగిస్తున్నారు. విద్యార్థులను శాస్త్రీయ ఆలోచనాపరులుగా తీర్చిదిద్దడం, వారిలో ప్రశ్నించే తత్వాన్ని పురికొల్పడం ఉపాధ్యాయుల విధి. అలాంటి వారితో ప్రశ్నించడం నేరమని క్షమాపణలు చెప్పించడం ఎంత ఘోరమైన సంఘటన. ఇది సాక్షాత్తు మన చైతన్య యుతమైన తెలంగాణ నేలపై జరగడం బాధాకరమైన విషయం. నిజామాబాద్‌జిల్లాలో గణపతి ఉత్సవాలకు చందా ఇవ్వలేదని, దేవుడిపైన నమ్మకం లేదన్న కసితో పాఠశాల ఉపాధ్యాయుడిపై కక్షగట్టింది అక్కడి మతతత్వం. బలవంతంగా ఆ గురువును గుడిలోకి తీసుకెళ్లి క్షమాపణలు చెప్పించటం గమనిస్తే, మన విద్యా వ్యవస్థలోకి మూఢత్వ విద్వేషం ఎలా దూసుకొస్తుందో తేటతెల్లమవుతోంది. ఇది కేవలం ఒక సంఘటనగానే అర్థం చేసుకోలేము. రాబోయే కాలంలో విజ్ఞానానికి, స్వేచ్ఛకు, విద్యార్థులకు, విద్యా వికాసానికి ఎన్ని అడ్డంకులు రానున్నాయో తెలిపే సూచిక ఇది. అంతే కాదు, ప్రశ్నించడం మీద దాడి జరుగుతున్నప్పుడు, తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోలేనప్పుడు, లౌకిక విలువలను తుంగలో తొక్కుతున్నప్పుడు, మన రాజ్యాంగం నిర్వీర్యమైపోతున్నదన్న విషయం మనకర్థం కావాలి.

దేవుడిపై విశ్వాసము ఉండటానికి మనకెంత హక్కువుందో, విశ్వాసములేకుండా ఉండటానికీ అంతే హక్కువుంటుంది. ఈ విషయం అనేకమార్లు కోర్టులు కూడా పేర్కొన్నాయి. గత సంవత్సరంలో మద్రాస్ హైకోర్టు స్పష్టంగానే ప్రకటించింది. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను ఎవరూ హరించలేరని తెలిపింది. తమిళనాడులో అనేక చోట్ల నెలకొల్పిన రామస్వామి విగ్రహాల కింద 'దేవుడులేడు' అని చెక్కి ఉండటం తమ మనోభావాల్ని దెబ్బతీస్తోందని, దేవుడు సర్వాంతర్యామి అని భావించే వారంతా ఇబ్బంది పడుతున్నారని ఒక వ్యక్తి వేసిన పిటీషన్‌ను కోర్టు కొట్టేసింది కూడా. 'దేవుడు ఉన్నాడని ప్రచారం చేసే హక్కు ఉన్నట్లే, దేవుడు లేడని చెప్పే హక్కూ ఉంటుంది. దీన్ని రాజ్యాంగంలోని 19వ అధికరణం ప్రకారం భావప్రకటనకు అందరూ తమకు నచ్చినట్లు చేయవచ్చు' అని చెప్పిన విషయాన్ని ఈ మహాభక్త శిఖామణులు గ్రహించాలి. ఈ దేశంలో పూజలు, ఆరాధనలు చేస్తే వారు అనాదిగావున్నారు. వేరు వేరు సంప్రదాయాలలో వారి భక్తినీ కొనసాగిస్తూవున్నారు. కానీ ఇప్పుడు దేవుడి పేరిట, పూజల పేరిట, మతం పేరిట ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించడం, ఉన్మాదంగా వ్యవహరించడం అనేది రాజకీయంగా లబ్దిపొందేందుకు నేడు రెచ్చగొట్టబడుతున్న విషయాన్ని మనం గుర్తించాల్సి ఉంది. బడి అంటే సమాజానికి సూక్ష్మరూపం. అన్ని మతాలు, కులాలు, ప్రాంతాల విభేదాలకతీతంగా విజ్ఞానం వెల్లివిరియాల్సిన ప్రదేశం. అందులో గురువు మార్గదర్శి. బోధన అభ్యసనాల పరిమళమే తప్ప మత భావనలకు తావుండరాదు. వాటిని కలుషితం చేయాలని పూనుకోవడాన్ని నిరోధించాలి. ఈ సందర్భంగా మన శాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ చెప్పినమాటలు గుర్తుచేసుకోవాలి. "నేడు భారతదేశం అజ్ఞానం, మత ఛాందసం, మతోన్మాదాల అగాధంలోనూ, అన్ని రకాల జడ పదార్థాల పూజల లోనూ మునిగిపోయి ఉంది. ఈ గందరగోళ పరిస్థితి నుంచి దేశాన్ని ఏ శక్తి బయటపడేయ గలదు? మన జీవితంలో ఇబ్బంది పెడుతున్న సమస్య లన్నింటినీ ఒక్క దెబ్బతో ఏ శక్తి పరిష్కరించగలదు? దీనికి ఒకే ఒక్క సమాధానం... అదే విజ్ఞాన శాస్త్రం" అని ఆయన చెప్పిన సత్యవాక్కులు వీరి చెవికి ఎక్కుతాయా! విజ్ఞానం వికసించడానికి కావాల్సిన స్వేచ్ఛా వాతావరణాన్ని తీసివేసి, విశ్వాసాల ఆధారంగా ప్రగతిని సాధించలేమనే విషయం బోధపడేదెప్పుడు!

అప్రజాస్వామిక పోకడలు... రాజకీయ సవాళ్లు



తెలకపల్లి రవి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, ప్రతిపక్షాల నిరసన ఇప్పుడు జీవో నెంబర్ 1పై కేంద్రీకృతమై ఉన్నాయి. ఇటీవల కందుకూరు, గుంటూరులలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న సభలు సందర్భాలలో సంభవించిన మరణాలను కారణంగా చూపి జగన్ ప్రభుత్వం ఈ జీవో తీసుకొచ్చింది. ఆ విషాద ఘటనలు నిస్సందేహంగా చాలా బాధాకరమైనవి. ఆధ్వర్యం వహించిన తెలుగుదేశం, వారి నాయకులు అభిమానులు తప్పక భద్రతా చర్యలు తీసుకోవలసింది. కనీసం రెండవ ఘటనైనా జరగకుండా చూడాల్సింది. అదే సందర్భంలో వరుసగా రెండవసారి కూడా ఇలాంటి తప్పు జరగడానికి పోలీసుల పాత్ర లేదా నిఘా లోపం తక్కువ కాదు. జరిగిన ఈ దుర్ఘటనలను సాకుగా చూపి రాష్ట్రంలో మరెక్కడా రోడ్‌షోలు జరగకూడదని నిర్దిష్ట ప్రదేశాల్లో, స్థలాల్లో అది కూడా పోలీసులు పూర్తి అనుమతినిచ్చిన తర్వాత మాత్రమే సభలు సమీకరణలు జరుపుకోవాలని ఉత్తర్వునివ్వడం దారుణం. రోగమొకటైతే మందొకటి ఇచ్చిన చందం. చాలా కాలంగా ప్రజా ఉద్యమాలు , కార్మిక ఉద్యోగ నిరసనలు, రాజకీయ పార్టీల పిలుపులు, పర్యటనలు విఫలం చేయడానికి పోలీసులు గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులు చేయడం సర్వసాధారణమైపోయింది. ముందుగానే వాటిని అడ్డుకుంటూ ప్రత్యేక ఉత్తర్వులు ఆంక్షలు, పొలిమేరల్లో అరెస్టు చేయడం జరిగిపోతున్నది. అంగన్‌వాడీలు, విఏవోలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ ఈ చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నవారే. ఇటీవలనే విశాఖపట్టణంలో జనసేన అధినేత పర్యటన విషయంలోనూ అదే చూశాం. వామపక్ష నాయకులకు ఇది నిరంతర అనుభవమే. గతంలో తమ పాలనలో ఇదే విధానం అనుసరించిన తెలుగుదేశం ఇప్పుడు అదే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో జీ.వో1 తీసుకొచ్చిన తర్వాత కదలికలపై ఆంక్షలు తప్పవని అన్ని ప్రతిపక్షాలూ భావిస్తున్నాయి. ఆందోళన చెందుతున్నాయి. నిజానికి ఈ విషాద ఘటనలను ముందు జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ అఖిలపక్ష సమావేశం నిర్బంధాలను, ఆంక్షలను అడ్డుకోవాలని పిలుపునిచ్చింది. ఇంతలోనే టీడీపీ సభల్లో ఈ మరణాలు సంభవించాయి. అలాంటివి జరగకుండా అడ్డుకోవాలనే పేరిట జీవో వెలువడింది.

విషాదంపై విచారణ ఏదీ?

టీడీపీ సభలలో నాలుగురోజుల వ్యవధిలోనే రెండు తొక్కిసలాటలు జరిగాయి గనక ఆ పార్టీ నాయకత్వం ప్రధాన బాధ్యత కాదనలేనిది. కందుకూరులో ఇరుకైన స్థలంలో కటౌట్లు, ఫ్లెక్సీలు పెట్టి మరింత ఇరుకు చేయడం పక్కనే డ్రైనేజీ నుంచి భద్రత లేకపోవడం నిర్లక్ష్య ఫలితాలే. కానీ ఇరుకు రోడ్లలలో సభలు పెట్టి వచ్చిన వారిని ఎక్కువచేసి చూపుతున్నారని ఆరోపించే ప్రభుత్వం పోలీసులు ముందే ఎందుకు చర్య తీసుకోలేదనేది కూడా ప్రశ్నే. నాలుగురోజులలో అదీ నూతన సంవత్సరాన గుంటూరు వంటి కేంద్రంలో దాన ధర్మాలతో కలగలిపి రాజకీయ సభ పెట్టినప్పుడు పోలీసులు మరింత జాగ్రత్త పాటించవలసింది కదా? ఉయ్యూరు ఫౌండేషన్ పేరిట ఈ కార్యక్రమం జరిగినా టీడీపీ ప్రత్యక్ష పాత్ర కనిపిస్తూనే ఉంది. ఉచితాలపై నిరంతర చర్చ జరుగుతుండగా రాజకీయ సభలో దానాలు చేస్తామని టోకెన్లు ఇచ్చి మరీ రప్పించడం తీవ్రమైన విషయమే. వారికి కొద్దిసమయం ఇచ్చి ఆపేయడం మరింత తొక్కిసలాట ఎవరైనా వూహించగలరు. ఘటన జరిగిన తర్వాతనైనా పశ్చాత్తాపంకన్నా ఎదురుదాడి అధికంగా ఉంది. టీడీపీ కావాలనే ఇదంతా చేసిందని వైసీపీ అంటే వైసీపీ వారే కుట్రతో ఇదంతా జరగడానికి కారకులైనారని టీడీపీ తీవ్ర ఆరోపణ చేస్తున్నది. ఉభయులూ తమ ఆధారాలు చెప్పడం లేదు. రెండు ఘటనల నిర్వాహకులను అరెస్టు చేస్తే కోర్టు విడుదల చేసింది.


ఇక్కడే సమస్య ఉత్పన్నమవుతుంది. సభలలో తొక్కిసలాటకు కారణమైన వారిపై దర్యాప్తు న్యాయపరమైన చర్య తీసుకోవడం జరగాలి. పోలీసులు ఎందుకు ఉపేక్షించారా అన్నదీ చూడాల్సిందే. మొత్తంగా ఈ దుర్ఘటనల నుంచి రాజకీయ పార్టీలు సంస్థలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది చర్చ జరిపి సూచనలు చేయొచ్చు. అవసరమైతే అఖిలపక్షం జరపొచ్చు. దానికి బదులు రోడ్లపక్కన సభలే పెట్టరాదనీ, రోడ్ షోలు కుదరవనీ జీవో ఇవ్వడమేమిటి? ఎవరిది తప్పు? ఎవరికి శిక్ష? రెండు చోట్ల జరిగిన ఘటనలకు ఇంకెక్కడా సభలే వద్దనడం ఏం ప్రజాస్వామ్యం?

ఉద్యమాలకే ఎక్కువ నష్టం

కుప్పంలో చంద్రబాబు పర్యటనలో అడ్డుకోవడాన్ని ప్రతిపక్షాలు ఖండించాయి. రాజకీయ వివాదం నడిచినా, ఆయన యాత్రలూ ప్రసంగాలూ మామూలు కంటే అధికంగా ప్రచారంతో నడిచాయి. పోలీసుల వైఖరిపై ఆయన లేఖలు రాశారు. ఆయనపై పోలీసులు కేసులు పెట్టారు. వీటి తదుపరి మలుపులు చూడవలసివుంది గానీ మొత్తం మీద టీడీపీకి కోరుకున్న ఫోకస్ రానేవచ్చింది. ఒక కార్మిక సంఘానికో అంగన్‌వాడీలకో ఇంత అనుకూలత అవకాశం ఉండదు. ఇదే సమయంలో భీమవరంలో సిఐటియు రాష్ట్ర మహాసభకు వచ్చే ప్రతినిధులను కూడా ఆపేయడం, దింపేయడం ఇందుకు ఉదాహరణ. తెలుగుదేశం హయాంలోనూ ఇలాంటి అప్రజాస్వామిక ప్రతిబంధకాలు తీవ్రంగానే ఉండేవి. మోడీ ప్రభుత్వం సంగతి చెప్పక్కరలేదు. తెలంగాణలోనూ యాత్రలను అడ్డుకోవడం వంటివి చూశాం. అందుకే హక్కుల రక్షణ అన్నది ఏ ఒక్కరికో లేక ఏ ఒక్క పార్టీకో సంబంధించిన సమస్య కాదు. సరికదా సామాన్య ప్రజానీకానికి మరింత ముఖ్యం. ఒక ధోరణిగా పాలకవర్గాలు దాడి చేస్తున్నప్పుడు మరింత అప్రమత్తతా అవసరమవుతుంది. అనుమతి అంత తేలిగ్గా ఇచ్చేట్టయితే ఇక ప్రత్యేకంగా ఈజీవో అవసరమే అయ్యేది కాదు. ఏ ప్రత్యేకతాలేని ఉత్తుత్తిజీవో అయితే ఎత్తివేయడానికి అభ్యంతరమేమిటి? దీనివల్ల సినిమా వేడుకలకు కూడా అనుమతి నిరాకరిస్తున్నారని మరోసారి సినిమానూ రాజకీయాలను కలగాపులగం చేసే ప్రయత్నమూ జరిగింది. ఎట్టకేలకు బాలకృష్ణ చిత్రం ఫంక్షన్ ముగిసి చిరంజీవి చిత్ర వేడుకకు రంగం సిద్ధమవడం మంచి పరిణామమే.

కందుకూరు, కుప్పం పరిణామాలపై మీడియాలో షరామామూలుగా రెండు రకాల కథనాలూ నడుస్తున్నాయి. ప్రజలు రాకున్నా ఫేక్‌చిత్రాలతో ఎక్కువ మందిని చూపిస్తున్నారనీ, గాయపడిన వారిని చంద్రబాబు పరామర్శించడం బూటకమేననీ కథనాలు నడుస్తున్నాయి. మరో వంక రాజమండ్రిలో ముఖ్యమంత్రి సభ సందర్భంలోనూ ఒక మహిళ కాలు దెబ్బతిందని వార్తలు. వాటితో సంబంధం లేదని పాలకపక్షం సమర్థన. ఏది నిజమో ఏదికల్పితమో తెలియని సోషల్‌మీడియా యుద్ధాల స్థాయికి వార్తాకథనాలు దిగజారిపోయిన వేళ సత్యాన్ని కూడా కాపాడుకోవలసిన బాధ్యత కూడా ప్రజలపై పరిశీలకులపై పడుతున్నది. ఈ సమయంలోనే రాజ్యాంగపరమైన పాత్రలో ఉండాల్సిన ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు బయిలుదేరి టీడీపీ ఆరోపణలనూ మీడియా కథనాలనూ సంపాదకీయాలనూ ఖండించే బాధ్యత నెత్తిన వేసుకున్నారు. జరిగిన ఘటనల్లో పోలీసుల పాత్ర లోపరహితమని తనే కితాబునివ్వడం విపరీతం. అది ఆయన పని కాదు.

> రెండు పాలక పార్టీలూ పరస్పర అవగాహనతోనే ఈ పరిణామాలు జరుగుతున్నాయని మీడియాలో కథనాలు నడవడం కూడా గమనించదగింది. తెలంగాణలో బీజేపీ ఎవరితో పొత్తు ఉండదని ప్రకటిస్తే, టీడీపీ దానికి మేలు చేయడానికే ప్రవేశించిందనే అంచనాలు చాలా ఉన్నాయి. మొత్తంపైన రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు అనేక విధాల కలసి నడిచే కొత్త వాతావరణం ఏర్పడిందని గతంలో ఈ శీర్షికలో చెప్పుకున్న విషయాలు గుర్తుచేసుకోవాలి. ఈ క్రమంలో బీజేపీ పరోక్ష హస్తం వ్యూహం అడుగడుగునా దర్శనమిస్తున్నది. కేవలం వచ్చే ఎన్నికలలో అధికారానికి రావడమే లక్ష్యంగా అవకాశవాద వ్యూహాలకు పాల్పడే పార్టీలు పొంచికూచున్న బీజేపీ ఎత్తుగడలు విస్మరించడం వాటికీ ప్రజలకూ చేటు తెస్తుంది.



వైసీపీలోనూ అలజడి

ఇలాంటి అత్యుత్సాహాలు, ప్రతిపక్షాల నిరసనలపై ముఖ్యమంత్రి అసహనం ఎలావున్నప్పటికీ పాలకపక్షం లోనూ కలకలం పెరుగుతున్నది. వైసీపీ ఎంఎల్ఏ వసంత కృష్ణ ప్రసాద్ గుంటూరులో సభ నిర్వహించిన వ్యక్తికి మద్దతుగా మాట్లాడారు. పాలనాలోపాలు దిద్దుకోకుండా ఎన్నికలు త్వరగా వస్తే ఎలా గెలవగలమని ప్రశ్నించిన మాజీ మంత్రి పాలకపక్ష ఎంఎల్ఏ ఆనం రామనారాయణరెడ్డిపై నాయకత్వం చర్య తీసుకుంది. భిన్నాభిప్రాయాలు గల మరో ఎంఎల్ఏ కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డిని ముఖ్యమంత్రి జగన్ పిలిపించి బుజ్జగించేందుకు ప్రయత్నించినా ఫలితం సందేహంగానే ఉంది. గతంలో ప్రతిపక్షాలపై దాడులు కేసులు వంటివాటికి బాధ్యత వహించిన మాజీ హోం మంత్రి సుచరిత టీడీపీతో సంబంధాలున్న తన భర్త ఏ పార్టీలో చేరితే తనూ అటే ఉంటానని ప్రకటించారు. గతంలో ముఖ్యమంత్రి అభిశంసనకు గురైన సీనియర్ నాయకుడు, ప్రస్తుత రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఏకంగా మూడు రాష్ట్రాల గురించిన వివాదం రగిలిస్తుంటే, ప్రభుత్వ స్పందననాస్తి. ఉద్యోగుల జీతభత్యాల జాప్యం నుంచి పెన్షన్ లబ్దిదారులకు నోటీసులు. రైతాంగ సమస్యలు, వరకూ అనేక సమస్యలు ముందుకొస్తుంటే సమస్యలే లేనట్టు అంతా ప్రతిపక్షాల కల్పన అన్నట్టు కొట్టిపారేయడం, నిరంతర ఆత్మస్తుతి, పరనిందలోనే మునిగితేలడం ఏ ప్రభుత్వానికీ చెల్లుబాటుకాదు. స్వయానా ముఖ్యమంత్రి తమ పార్టీ ఎంఎల్ఏల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం నిజం కాదా?

బిఆర్ఎస్ ప్రవేశం... బీజేపీ వ్యూహాలు

ఈ సమయంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ఏపీలో ప్రవేశిందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. పవన్‌కళ్యాణ్ జనాకర్షణ పోరాటాలతో నాయకులు వరసకట్టి చేరబోతున్నారని జనసేన చెప్పుకుంటుంటే, ఆ పార్టీకి చెందిన కీలకనేతలు తోట చంద్రశేఖర్ వంటివారు, బీజేపీ మాజీ మంత్రి రావెల కిశోర్ వంటివారు బిఆర్ఎస్‌లో చేరిపోయారు. తోట అధ్యక్షుడుగా నియమితులై అమరావతి రాజధానిగా ఉండాలని తొలి ప్రకటన చేశారు. కేసీఆర్ అభివృద్ధి నమూనాలో పనిచేస్తామన్నారు. బీజేపీ మతతత్వ విధానాలు కేంద్రీకృత పెత్తనం గురించి ప్రధానంగా విమర్శలతో బిఆర్ఎస్ తెచ్చామంటున్న కేసీఆర్ ఈ సందర్భంలో విశాఖ ఉక్కు గురించి మాత్రమే ప్రత్యేకంగా చెప్పారు. వైసీపీ, బిఆర్ఎస్ వస్తే అభ్యంతరం లేదనీ, తమపై ఏ ప్రభావం చూపబోదనీ అంటున్నది. వామపక్షాలు దేశవ్యాపిత నేపథ్యంలో ఇది వరకే బిఆర్ఎస్‌ను ఆహ్వానించాయి. మిగిలిన పార్టీలేవీ ఇంకా పెద్దగా స్పందించలేదు. రెండు పాలక పార్టీలూ పరస్పర అవగాహనతోనే ఈ పరిణామాలు జరుగుతున్నాయని మీడియాలో కథనాలు నడవడం కూడా గమనించదగింది. తెలంగాణలో బీజేపీ ఎవరితో పొత్తు ఉండదని ప్రకటిస్తే, టీడీపీ దానికి మేలు చేయడానికే ప్రవేశించిందనే అంచనాలు చాలా ఉన్నాయి. మొత్తంపైన రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు అనేక విధాల కలసి నడిచే కొత్త వాతావరణం ఏర్పడిందని గతంలో ఈ శీర్షికలో చెప్పుకున్న విషయాలు గుర్తుచేసుకోవాలి. ఈ క్రమంలో బీజేపీ పరోక్ష హస్తం వ్యూహం అడుగడుగునా దర్శనమిస్తున్నది. కేవలం వచ్చే ఎన్నికలలో అధికారానికి రావడమే లక్ష్యంగా అవకాశవాద వ్యూహాలకు పాల్పడే పార్టీలు పొంచికూచున్న బీజేపీ ఎత్తుగడలు విస్మరించడం వాటికీ ప్రజలకూ చేటు తెస్తుంది.

నవ్విపోదురుగాక...

'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు..' అనే తరహాలో ఉంది ప్రధాని మోడీ తీరు. ఇటీవల ఆయన మాతృమూర్తి హిరాబెన్ మరణించిన సంగతి తెలిసిందే కదా! అందరూ నివాళ్లు అర్పించాల్సిన విషయం కూడానాయే. ప్రధాని కాబట్టి అంత్యక్రియలు ఘనంగానే చేశారు. ఇందుకు ఎవరికీ అభ్యంతరం ఉండక్కర్లేదు. చనిపోయిన వ్యక్తిని స్మరించుకుంటూ సంతాపం తెలియజేయడం సర్వసాధారణమే. అయితే ఆ భాగ్యం మోడీ భార్య యశోధాబెన్‌కు దక్కలేదంటే నమ్మండి. అహ్మదాబాద్‌లో అంత్యక్రియలకు హాజరుకాకుండా మోడీ ఆదేశాల మేరకు ఆయన భార్య యశోదాబెన్‌ను అడ్డుకున్నారు సుమా! అదేంటి? అంత్యక్రియలకు రాకుండా ఎవరైనా అడ్డుకుంటారా! అని ఆశ్యర్యపోకండి. వాస్తవంలో జరిగిందిదే. సాక్షాత్తు మోడీజీ, తన భార్యను తన తల్లీ అంత్యక్రియల్లో పాల్గొనివ్వకుండా పోలీసులను పెట్టి మరీ హౌస్‌అరెస్ట్ చేయించారు సుమా!!. అలా ఎందుకంటారా? ఒకవేళ యశోదాబెన్ మోడీ తల్లీ హిరాబెన్ అంత్యక్రియలకు వస్తే, ఆమెను తన భార్యగా అంగీకరించినట్టే అవుందనే ఆలోచనతోనే పోలీసు కాపలాపెట్టినట్టు బీజేపోళ్లే చెవులు కొరుక్కుబట్టే... హతవిధి!

- బి.బసవపున్నయ్య

సినిమా పండుగలొచ్చే...

సంక్రాంతి పండుగ సంబురాలు. బోగి, సంక్రాంతి, కనుమ పండుగ మూడు రోజులపాటు చేసుకుంటారు. ఇప్పటికే పాఠశాలలకు, కళాశాలలకు సెలవులొచ్చాయి. కానీ మరో పండుగ సంబురాలు కూడా వచ్చాయి. కొత్త సినిమాలు సంక్రాంతికి సందడి చేయనున్నాయి. పెద్ద హీరోల సినిమాలు హోరెత్తించనున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన పెద్ద హీరోల డబ్బింగ్ చిత్రాలు విడుదల కానున్నాయి. చిన్న హీరోలు, చిన్న సినిమాలు కూడా రాబోతున్నామయి. పెద్ద హీరోలైన చిరంజీవి, బాలయ్య చిత్రాలు సంక్రాంతికి విడుదల కానుండడంతో అభిమానులకు సంక్రాంతి పండుగతోపాటు సినిమా సందడి మొదలైంది. తమ సినిమా విడుదలవుతుందంటే చాలు హీరో, హీరోయిన్లకు టెన్షన్‌కు మొదలైంది. అందుకే ప్రీ రిలీజ్ ఫంక్షన్లు భారీ ఎత్తున చేస్తున్నారు. అందుకు విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. వీరసింహారెడ్డి చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ కోసం కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక ఛాపర్‌నే ఉపయోగించారంటే, వారు ఏ స్థాయిలో ప్రచారం చేస్తున్నారో చెప్పవచ్చు. ఎన్నడూ లేనిది మెగాస్టార్ చిరంజీవి కూడా వాల్తేరు వీరయ్య చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్లు గ్రాండ్‌గానే చేశారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు సభలు పెట్టినట్టుగానే... పోటీలు పడి హీరోలు ప్రీ రిలీజ్ ఫంక్షన్లు చేస్తున్నారనే టాక్ వినిపిస్తున్నది. అసలే పెద్ద హీరోలు, థియేటర్ యాజమానాలు ముందుగా వారికే ఇవ్వాలి. అయినప్పటికీ పెద్ద హీరోలు కూడా టెన్షన్ పడుతున్నట్టు కనపడుతున్నది. పెద్ద హీరోల దాటికి చిన్న సినిమాలు గిలగిల కొట్టుకుంటున్నాయి. ఆ సినిమాలకు థియేటర్లు దొరుకుతాయో లేదో అనే ఆందోళన వెంటాడుతున్నది. ప్రేక్షకులు అదరణ ఎలా ఉంటుందో, అభిమానులు సంతృప్తి చెందుతారో లేదో, కలెక్షన్లు ఎలా ఉంటాయోననే ఆందోళన వెంటాడుతున్నది. అయితే సంక్రాంతి సినిమాలకు మంచి ఆదరణ ఉంటుందని సినీ వర్గాలు అంటున్నాయి.

- గుడిగ రఘు

వాట్సప్‌లో 'కరోనా'

అందులో నిజమెంతో తెలియదు! ఆ సమాచారం మాత్రం అదే పనిగా వాట్సప్ గ్రూపుల్లోకి పంపించడం, దాంతో జనాల్లో ఏదో జరుగుతుందనే ఆందోళన. ప్రపంచంలో ఏదో దేశంలో కరోనా కేసులు పెరిగిపోతున్నాయని హడావుడి. కరోనా మహమ్మారి మొదలైనప్పటి నుంచి దాంట్లో కొత్త, కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో కొన్ని వేరియంట్లు ప్రమాదకరంగా మారగా, మరికొన్ని నామమాత్రంగా మిగిలిపోయాయి. కరోనా కన్నా భయాందోళనతో ఎక్కువగా ప్రజలు మరణాల పాలు కావడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ, దేశంలో, రాష్ట్రంలో అధికారికంగా వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని పదే పదే ప్రభుత్వాలు ప్రచారం చేశాయి. అయినప్పటికీ సామాజిక మాధ్యమాల్లో అక్కడ అలా ఉందట... ఇక్కడ ఇలా ఉందట.. అంటూ భయపెట్టే మెసేజ్‌లు మాత్రం ఆగడం లేదు. రాష్ట్రంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు కేవలం ముగ్గురికి మాత్రమే కోవిడ్-19 ప్రబలినిట్లు నిర్ధారణయింది. మరో వైపు కొత్త వేరియంట్లు వస్తే గుర్తించేందుకు వీలుగా కరోనా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కోవిడ్-19కు సంబంధించిన సమాచారంతో ఆందోళన చెందాల్సిన పని లేదనీ, జాగ్రత్తలు పాటిస్తే సరి అని అధికారుల చెబుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అయ్యే అవాస్తవ సమాచారాన్ని పక్కన పెడితే ఆరోగ్యంగా ఉండొచ్చు...

-కె.ప్రియకుమార్

"ఏది నిజం?"

నజర్

> దేవుళ్ళ మీద చర్చలు, అభిప్రాయాలు ఈనాటివి కావు! కాని ఇప్పుడే వాటి మీద కోట్లాట వరకూ వెళ్ళిందంటే దానికి కారణం ఏమిటో ఆలోచించు! ఈ రోజు వరకూ నీకు ఉద్యోగం లేదు! ఏట్లా రెండు కోట్లు ఉద్యోగాలు ఇచ్చి ఉంటే ఏదో ఒక ఉద్యోగం వచ్చేది కదా! దేశం 100లక్షల కోట్ల అప్పులో మునిగింది. మన అక్కౌంట్లలో 15లక్షల చొప్పున పడకుండా ఇంత అప్పు పెరిగింది! మరి ఈ అప్పు ఎవరి అకౌంట్లలో పడిందో మీలాంటి వారు ఆలోచించకుండా ఉండటానికే ఒకడు దేవుడు లేడంటాడు! ఒకడు ఉన్నాడంటాడు! మధ్యలో నీలాంటి వారు ఫైటింగులు చేస్తారు! అంతే అసలు సమస్య పక్కకి పోతుంది!"

పండక్కి ఇంకా వారం రోజులు టైముంది. అయితే చుట్టాలు, ఇంటివాళ్ళకి టైము అవసరం లేదు కదా! అంతా వారం ముందుగానే వచ్చేస్తున్నారు. అమ్మమ్మ వాళ్ళింటికి రావటానికి ఆలస్యం దేనికంటూ దిగిపోయారు నందినీ, చరణ్ ఇద్దరూ.

"అమ్మమ్మా ఎక్కడున్నావే!" అంటూ ఇద్దరూ ఒక రేంజ్‌లో అరిచారు!

అమ్మమ్మ లోపల్నించి చెమట తుడుచుకుంటూ వచ్చింది. మనవడిని, మనవరాలిని చూడగానే ఆమెకు పట్టరాని సంతోషమయ్యింది. ఇద్దర్ని దగ్గరికి తీసుకుని చాలా సంతోషపడిపోయింది. వాళ్ళిద్దర్ని అట్లాగే చూస్తుండిపోయింది.

"అమ్మమ్మా ఎంత సేపు మమ్మల్ని మా ఆకలి తీరలేదు!" అన్నారు ఇద్దరూ.

"అయ్యో! నా మతిమండ! మిమ్మల్ని చూసిన సంతోషంలో అన్ని మరిచిపోయాను! పదండి ముందు తిందురుగాని!" అంటూ వాళ్ళిద్దర్ని లోపలికి తీసుకెళ్ళి భోజనాలకు ఏర్పాటు చేసింది.

వాళ్ళిద్దరూ అమ్మమ్మ పెట్టినవన్నీ లాగించేస్తున్నారు! కావల్సినవి అడిగి మరీ పెట్టించుకుని తింటున్నారు. అమ్మమ్మ కూడా వారి కోసం ముందే అన్నీ వండి సిద్ధంగా ఉంచింది.

అక్క, తమ్ముడు భోజనాలు అయ్యాక వరండాలో కూర్చుని ఫోన్లు పట్టుకున్నారు. ఇంతలో అమ్మమ్మ కూడా భోజనం చేసి వచ్చి కూర్చున్నది.

"ఏరా చరణ్! నీ శబరిమల యాత్ర ఎలా జరిగింది! ఈసారి ముందుగానే పూర్తి చేశావు!" అన్నది అమ్మమ్మ.

"ఆఁ వాడి శబరియాత్ర కన్నా ముందే ఫైటింగ్ చేశాడు. ఆ సంగతి కూడా అడుగు చెబుతాడు!" అన్నది నందిని.

"ఫైటింగ్ ఏమిట్రా! అయ్యప్ప మాల వేసుకున్నావు గదా!" ఆశ్చర్యంగా అడిగింది అమ్మమ్మ.

"వాడెవడో అయ్యప్పస్వామిని నోటికొచ్చినట్టు అన్నాడు. నేనూరుకుంటానా, ఉరికించి కొట్టాను! మాల వేసుకున్నంత మాత్రాన అయ్యప్పను మాటలంటే సహిస్తానా?" అన్నాడు చరణ్.

"మాల వేసుకున్నప్పుడు ఇంద్రియ నిగ్రహం పాటించాలి! ప్రతి వ్యక్తిలోనూ అయ్యప్పను చూడాలి! అందుకే మాల ధారులందరూ ఎదుటివారిని అయ్యప్పా, స్వామీ అని అంటారు! మరి నీవేమో ఫైటింగ్ చేశావు! నీకు ఇంద్రియ నిగ్రహం ఏదిరా?" అన్నది నందిత.

"వాడు మమ్మల్ని రెచ్చగొట్టాడు. పరాయి ఆలోచనా విధానం నాస్తికత్వం. అది ఈ హిందూ దేశంలో చెల్లదు! అంగీకరించం!" అన్నాడు చరణ్.

అమ్మమ్మా, నందితా ఇద్దరూ నవ్వారు.

"ఎందుకూ నవ్వుతున్నారు?" చరణ్ ఉడుకుతున్నాడు.

"రేయ్ఁ. నీ అమాయకత్వానికి నవ్వు వచ్చింది. ఎవడో వచ్చి రెచ్చగొడితే, రెచ్చిపోతే, నీ దీక్షకు, నీ మాలధారణకు అర్థం ఏమిటీ? మండల రోజు ఇంద్రియ నిగ్రహంతో, స్వయం పాకం నేలమీద నిద్ర మొదలైన కఠోర నియమాలు ఎందుకు పాటిస్తారో తెలుసా" అడిగింది అమ్మమ్మ.



"తెలుసు! మండలం రోజులు నియమాలు పాటిస్తే, శరీరం, మనసు, వాటికి అలవాటు పడుతుందని!" ఉడుక్కుంటూనే అన్నాడు చరణ్.

"మరి వీరంతా దీక్షలో ఉంటూనే, నియమాలను ఉల్లంఘించారు! అంటే అయ్యప్ప దీక్ష ధారణను కాకుండా మరేదో ఆలోచనకు లొంగిపోయారన్న మాట!" అన్నది అమ్మమ్మ.

"కన్ఫ్యూజ్ చేయకు అమ్మమ్మా! అయ్యప్పను కాకుండా మరేదో ఎట్లా ఆలోచిస్తాం? అయ్యప్పను మాటలంటేనే స్పందించాం! నాస్తికత్వం మన సంప్రదాయం కాదు! అందుకే బుద్ధి చెప్పాం!" అన్నాడు చరణ్.

"నేనూ అదే అంటున్నా! నీ ప్రాబ్లెం ఎంటీ నాస్తికత్వమే కదా!" అన్నది అమ్మమ్మ.

"అవును నాస్తికత్వమే! అది మన దేశ సంప్రదాయం కాదు! ఈ దేశంలో దానికి చోటు లేదు!" అన్నాడు చరణ్.

"నీవు పొరబడుతున్నావు చరణ్! ఈ దేశంలో అస్థిక భావాజాలానికెంత ప్రాధాన్యత ఉందో, నాస్తిక భావాజాలానికి అంతే ప్రాధాన్యత ఉంది! చార్వాకులు, బౌద్ధులు, జైనులు మొదలైన వారు నాస్తికవాదాన్ని ఎంతో అభివృద్ధి చేశారు! ఆస్తిక, నాస్తిక వాదాలు మన భారతీయ సంప్రదాయిక సిద్ధాంతాలు! వాటిల్లో ఒక్కటే ఉందని చెప్పటం అమాయకత్వం!" అన్నది అమ్మమ్మ.

"అమ్మమ్మా! నీవు రోజూ పూజలు చేస్తావు కదే!" అన్నాడు చరణ్ ఆశ్చర్యంగా.

"అవున్రా! నేను పూజలు చేస్తాను! అది నా నమ్మకం. కాని, నా నమ్మకాన్ని ఎవరి మీదో రుద్దను! నీలా ఫైటింగులు చేయను!" అన్నది అమ్మమ్మ

"చరణ్ బుర్ర గోక్కున్నాడు! ఇంతకూ అమ్మమ్మ ఏం చెబుతుందో అర్థం కావటం లేదు!

"బుర్రలో ఉన్నదాన్ని కూడా పాడుచేసుకోకు! మనదేశం తాత్వికంగా ఎంతో సుసంపన్నమైంది! ఆస్తిక, నాస్తిక భావనలు అనాదిగా కొనసాగుతున్నవే! మన తాత్విక ధోరణి కొంతైనా తెలియని వాళ్ళే నీలా మాట్లాడుతున్నారు! నేను పూజచేసేది నిజమే! కాని నాస్తికులను కూడా గౌరవిస్తాను. నా నమ్మకం ఎంత బలంగా ఉందో అంతే బలమైన విశ్వాసం కలిగి ఉండే హక్కు వారికీ ఉంది! దాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదు! ఎవరి అనుభవాలు, విజ్ఞానం మేరకు వారి ఆలోచనా ధోరణి ఏర్పడుతుంది! అంతమాత్రానా దాన్ని తప్పనే అధికారం ఎవరికీ లేదు!" అన్నది అమ్మమ్మ.

"ఈ తత్వశాస్త్రం ఎప్పుడు చదివావే?" అమాయకంగా అడిగాడు చరణ్.

"ఎప్పుడు చదివానని కాదురా! చదివింది అర్థమైందా లేదా?" అన్నది అమ్మమ్మ.

చరణ్‌కి ఏమనాలో తోచలేదు!

"ఒరేయ్ చరణ్! మళ్ళీ చెబుతున్నా విను! ఎవరి అభిప్రాయాలు వారివి! పక్కవారి అభిప్రాయాలకు దెబ్బతీసే అభిప్రాయాలు చాలా బలహీనమైనవి! దేవుళ్ళ మీద చర్చలు, అభిప్రాయాలు ఈనాటివి కావు! కాని ఇప్పుడే వాటి మీద కోట్లాట వరకూ వెళ్ళిందంటే దానికి కారణం ఏమిటో ఆలోచించు! ఈ రోజు వరకూ నీకు ఉద్యోగం లేదు! ఏట్లా రెండు కోట్లు ఉద్యోగాలు ఇచ్చి ఉంటే ఏదో ఒక ఉద్యోగం వచ్చేది కదా! దేశం 100లక్షల కోట్ల అప్పులో మునిగింది. మన అక్కౌంట్లలో 15లక్షల చొప్పున పడకుండా ఇంత అప్పు పెరిగింది! మరి ఈ అప్పు ఎవరి అకౌంట్లలో పడిందో మీలాంటి వారు ఆలోచించకుండా ఉండటానికే ఒకడు దేవుడు లేడంటాడు! ఒకడు ఉన్నాడంటాడు! మధ్యలో నీలాంటి వారు ఫైటింగులు చేస్తారు! అంతే అసలు సమస్య పక్కకి పోతుంది!" అన్నది అమ్మమ్మ. "అమ్మమ్మా నాకు జ్ఞానోదయం అయ్యింది!" అన్నాడు చరణ్.

-ఉషాకిరణ్



డా.సాహితీ కొండపల్లి... వైద్య పరికరాలు, ఫార్మాస్యూటిక్స్‌కు సంబంధించిన రెగ్యులేటరీ రైటింగ్ కంపెనీ అయిన క్రైటీరియన్ ఎడ్జ్‌కి డైరెక్టర్‌గా ఉన్నారు. ఇక్కడ ఆమె 40 మందికి పైగా వైద్య రచయితల బృందాన్ని పర్యవేక్షిస్తూ తమ లక్ష్యాలను సాధించడంలో అవసరమైన వ్యూహాలను రూపొందిస్తూ వాటిని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక విజన్ నిర్మించడం, వాటిని అమలు చేయడం, ప్రతిభ ఎక్కడున్నా గుర్తించడం, అభివృద్ధి చేయడంలో ఆమెకు విస్తృతమైన నైపుణ్యం ఉంది. వ్యూహాత్మక నాయకురాలిగా తన కంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తనతో పాటు పని చేసే ఉద్యోగులందరూ అభివృద్ధి చెందగల వాతావరణాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఆమె ఇటీవలె ఉమెన్స్ లీడర్ ఫోరం పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పరిచయం నేటి మానవిలో...

వ్యూహాత్మక నాయకురాలు సాహితి

సాహితీ విజయవాడలో పుట్టి పెరిగారు. అక్కడే నిర్మల హైస్కూల్‌లో చదువుకున్నారు. తల్లి వినత, తండ్రి కొండపల్లి పావన్. నాయనమ్మ దుర్గాదేవి, తాతయ్య కె.ఎల్.నరసింహారావు. ఈయన ఇల్లందు నుండి మూడు సార్లు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అలాగే అమ్మమ్మ విజయ, తాతయ్య లంకా జోగరావుగారు. వీరిది వామపక్ష భావాలు కలిగిన కుటుంబం. దాంతో చిన్నప్పటి నుండి ఆమె కూడా అవే భావాలతో పెరిగారు. సాహితి మెడికల్ ఫీల్డ్‌లోకి రావడానికి డా.పుచ్చలపల్లి రాంచంద్రారెడ్డి కొడుకు డా.మిత్ర స్ఫూర్తి. ఆయన గైడెన్స్‌లోనే ఆమె ఈ రంగంలోకి అడుగుపెట్టారు. చెన్నైలోని S.R.M డెంటల్ కాలేజ్ నుండి డెంటల్ సర్జరీలో బ్యాచిలర్ డిగ్రీ చేశారు. తర్వాత యుకే లోని క్రాన్‌ఫీల్డ్ యూనివర్శిటీ నుండి క్లినికల్ రీసెర్చ్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ప్రిస్క్రిప్షన్ మెడిసిన్ కోడ్ ఆఫ్ ప్రాక్టీస్ అథారిటీ (PMCPA) నుండి అసోసియేషన్ ఆఫ్ ది బ్రిటిష్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ (ABPI) కోడ్‌లో ధృవీకరణ పొందారు.

కొత్త సవాళ్లు స్వీకరిస్తూ...

క్రైటీరియన్ ఎడ్జ్ డైరెక్టర్‌గా ప్రవేశించడానికి ముందు ఆమె గ్లోబల్ హాస్పిటల్స్‌లో జూనియర్ డ్యూటీ డాక్టర్‌గా పనిచేశారు. అప్పటి నుండే కొత్త సవాళ్లను స్వీకరించేవారు. ఆ తత్వమే హెల్త్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో మెడికల్ అడ్వైజర్‌గా తన కెరీర్‌ను మార్చింది. అక్కడ ఆమె నాణ్యమైన వైద్య సలహాలను అందించడానికి 450 మంది సహచరులకు శిక్షణ ఇచ్చారు. దీర్ఘ శ్రేణి వ్యాపార అభివృద్ధికి ఫైనాన్స్, ఆర్&డి, సేల్స్, మార్కెటింగ్‌తో అనుసంధానం చేసింది. కెరీర్ మధ్యలో రెండు సంవత్సరాలు మెడికల్ రైటర్‌గా, ఏడు సంవత్సరాలు మెడికల్ సేఫ్టీ మేనేజర్‌గా పనిచేశారు. నైపుణ్యం ఉన్న రంగాలలో బృందానికి నాయకత్వం వహించడం, భద్రతా నివేదికలు, పత్రాలను సమీక్షించడం వంటివి ఆమె కెరీర్‌లో ఎన్నో ఉన్నాయి.

వివరణాత్మక అనుభవం

అనేక గ్లోబల్ మ్యాట్రిక్స్ సంస్థలలో క్రాస్-ఫంక్షనల్‌గా పనిచేయడం ఆమె వృత్తి జీవితంలో భాగం. మొత్తంమీద ఆమెకు ఫార్మాస్యూటికల్, మెడికల్ డివైజ్, హెల్త్ కేర్ రెగ్యులేటరీ వర్క్‌లో 12 సంవత్సరాల అనుభవం ఉంది. MDD క్లాస్ IIb & III, క్లాస్ IA-III/AIMD డాక్యుమెంట్‌ల మెడికల్ రైటింగ్‌లో ఎనిమిది సంవత్సరాలకు పైగా అలాగే నాలుగు సంవత్సరాల పైగా వివరణాత్మక అనుభవం ఉంది. MDR, MEDDEV 2.7/1, rev 4 రెగ్యులేటరీ రైటింగ్, ప్రోగ్రామ్ మేనేజర్‌గా 10 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఆమె 35 కు పైగా MEDDEV 2.7/1 rev 4 క్లినికల్ మూల్యాంకన నివేదికల (వైద్య పరికరాలు) ప్రాజెక్ట్ నిర్వహణను విజయవంతంగా సాధించారు.

వైవిధ్యంగా ఆలోచిస్తూ...

సాహితీకి చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టం. ప్రస్తుతం ఆమె నిరుపేద పిల్లలకు విద్య అందించేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొత్త ప్రదేశాలకు వెళ్ళడమంటే ఆమెకెంతో ఇష్టం. ఈ ప్రయాణాలు తనకు వినోదంతో పాటు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకునేందుకు ఉపయోగపడతాయని ఆమె భావిస్తున్నారు. నిత్యం వైవిధ్యంగా ఆలోచించే ఆమెకు చేస్తున్న పని పట్ల అపారతమైన ప్రేమ, బాధ్యత ఉంది. పని చేసే క్రమంలో వచ్చే సవాళ్ళను, సమస్య పరిష్కారంలో ముందు భాగంలో ఉంటారు. తనతో పాటు పని చేసే ఉద్యోగులను తన కుటుంబంలా ప్రేమిస్తారు.

నాయకులకు ఈ లక్షణాలు చాలా ముఖ్యమైనవి అని ఆమె అంటారు. ఒక ప్రాజెక్ట్ తీసుకుంటే దాని గురించి శ్రద్ధ వహించడం, ప్రాజెక్ట్ విజయవంతం చేయడంలో బృందాన్ని ప్రేరేపించడం ఆమెలోని ప్రత్యేక సామర్థ్యం. డా.సాహితీది ఉత్పాదకత, ఆశయ సాధనలో పట్టుదలతో కృషి చేసే అరుదైన వ్యక్తిత్వం. సంస్థలోని మిగిలిన జట్టుకు గొప్ప ఉదాహరణగా నిలుస్తారు. ప్రతి ఒక్కరూ ఆమెతో కలిసి పనిచేయడానికి ఎంతో ఇష్టపడతారు.

నిత్యం తపిస్తారు

మార్పుకు నాయకత్వం వహించడానికి, ఫలితాలను అందించడానికి, మంచి ఉత్సాహంతో చాలా నిమగ్నమైన బృందాలను రూపొందించడానికి సాహితీ నిత్యం తపిస్తుంటారు. ఆమెలోని కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు ఆమెను శక్తివంతమైన, స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలబెట్టాయి. అంతేకాదు ఆమె నిర్వహించే సంయమనం, ముక్కుసూటితనం, ప్రతి ఒక్కరి నుండి నేర్చుకోవడానికి ప్రయత్నించే స్వభావం ఆమెను ఉన్నతమైన వ్యక్తిగా నిలబెట్టాయి. ఇప్పుడు జాతీయ స్థాయి అవార్డు అందుకునేలా చేశాయి. లూథియానా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉమెన్ లీడర్స్ ఫోరం ఆమెకు ఉత్తమ నాయకత్వ విభాగంలో ఈ పురస్కారాన్ని అందించింది.

- సలీమ



బాధ్యత మరింత పెరిగింది

జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇన్ని సంవత్సరాల కష్టానికి ప్రతిఫలం దక్కింది. అయితే ఇలాంటి అవార్డులు మన బాధ్యతను మరింత పెంచుతాయి. కంపెనీ కూడా నాపై నమ్మకం పెంచుకుంటుంది. అలాగే నాకూ ఇంకా కొత్తగా చేయాలి అనే తపన పెరిగింది. మా తాతయ్య లంకా జోగారావుగారు ప్రజాశక్తి పత్రికలో చనిపోయే వరకు పని చేశారు. ఆయన క్రమశిక్షణ చూస్తూ పెరిగాను. నేనూ అలా వుండాలి అని అప్పుడే నిర్ణయించుకున్నాను. అదే నన్ను నిలబెట్టింది. కెరీర్ పరంగా డా.మిత్రా గారు సహకరిస్తే కుటుంబ పరంగా అమ్మా, నాన్న ప్రోత్సాహం చాలా ఉంది. ముఖ్యంగా నాన్న ఎంతో అండగా నిలబడ్డారు. పెండ్లి తరువాత కొన్ని సమస్యల వలన విడాకులు తీసుకోవల్సి వచ్చింది. ఆ సమయంలో నేనేమైపోతానో అని చాలా భయపడ్డారు. అప్పుడు నాన్నతో పాటు ఆయన స్నేహితులు నాలో మనోధైర్యాన్ని నింపారు. మానసికంగా నన్ను నన్నుగా నిలబెట్టడానికి అన్ని విధాలుగా సహకరించారు. చాలా మంది ఆడపిల్లలు కుటుంబంలో సమస్యలు వస్తే తల్లిదండ్రులకు చెప్పుకోలేక తమలో తామే బాధపడుతున్నారు. కానీ ఆడపిల్లకు తల్లిదండ్రుల నుండి సపోర్ట్ ఉంటే ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకొని నిలబడగలరు. ఏదైనా సాధించగలరు అనడానికి నేనొక ఉదాహరణగా అని ఈ సందర్భంగా గర్వంగా చెబుతాను.



కొందరికైనా జీవితాన్ని ఇవ్వాలి

ప్రస్తుతం నేను పనిచేస్తున్న కంపెనీ డైరెక్టర్లు నన్నపనేని సదాశివరావుగారు, లలిత జొన్నవిత్తులగారు. వీరితో కలిసి పని చేయడం మొదలుపెట్టిన తర్వాత నేను గమనించింది "మనం ఎంత మందికి ఉద్యోగాలు ఇప్పించగలిగితే అంత మంచిది. ఎందుకంటే అంత మందికి మనం జీవితాన్ని ఇచ్చినట్టు" అని వాళ్ళు ఎప్పుడూ అంటుంటారు. మనం ఎవరితో కలిసి ప్రయాణం చేస్తున్నామో వారి ప్రభావం మనపై ఉంటుంది. అలా వారి ఆలోచనలు నన్ను కూడా ప్రభావితం చేశాయి. ఉద్యోగాలు అవకాశం కల్పించి కొంతమందికైనా జీవితాన్ని ఇవ్వాలి. మా టీంను మేమే ట్రైన్ చేసి వారికి మా కంపెనీలో ఉద్యోగం వచ్చేలా చేయాల్సిన బాధ్యత ఓ టీమ్ లీడర్‌గా నాపై ఉంది. కాబట్టి కొత్తగా వచ్చే ప్రతి టీంకు సరైన శిక్షణ ఇచ్చి వారు కచ్చితంగా ఉద్యోగం పొందేలా చేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను.

అవగాహన పెంచుకోండి



ఈ మధ్య కాలంలో సంప్రదాయంగా ఉద్యోగంలో కుదురుకోవాలనుకునే అమ్మాయిల కంటే... సొంతంగా వ్యాపారం చేయాలనుకునే వారి సంఖ్య పెరిగింది. ఇందుకు చేయాలన్న పట్టుదల, పెట్టుబడులతో పాటూ అదనంగా మరికొన్ని నైపుణ్యాలూ కావాలని చెబుతారు నిపుణులు.

- అసలు వ్యాపారం ఎందుకు చేయాల నుకుంటున్నారు? ఏం చేయాలను కుంటున్నారు అన్న స్పష్టత లేకుండా ముందుకు వెళ్లలేరు. ఈ విషయంలో కచ్చితంగా కొంత పరిజ్ఞానం అవసరం. ఇందు లో అవగాహన కావాలను కుంటే బిజినెస్ కన్సల్టెంట్ల సాయం తీసుకోవచ్చు.
- పెట్టుబడి, ప్రణాళిక, పట్టుదలతో పాటూ... తగినంత సమయం కేటాయించగలగాలి. ముందుగానే మహి ళలు ఈ విషయాన్ని అర్థం చేసుకుని తగ్గట్లుగా టైం మేనేజ్‌మెంట్ అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా పెండ్లయినవారు... ఇంటినీ, పిల్లల్నీ, ఇతర బాధ్యతల్నీ సమన్వయం చేసుకునేలా ముందే మానసికంగా సిద్ధం అవ్వాలి.
- ఇతరులపై ఆధారపడి వ్యాపారం చేయాలనుకోవద్దు. ఇది ఏ సమయంలో అయినా బెడిసి కొట్టే ప్రమాదం ఉంది. అందుకే మహిళలనే భయాల్ని వదిలేసి... అన్ని విషయాల్లోనూ పట్టు తెచ్చుకోవడం మంచిది. మార్కెటింగ్ గురించి తెలుసుకునేందుకు విస్తృతంగా వ్యక్తులతో మాట్లాడాలి. అంతర్జాలంపై పట్టు తెచ్చుకోవాలి. ఇవన్నీ మీకో చక్కటి మార్గాన్ని చూపిస్తాయి.
- వ్యాపారమైనా, జీవితమైనా అంతా సాఫీగా సాగిపోతుంది అనుకుంటే పొరపాటు. కష్టనష్టాలనూ, లాభనష్టాల్నీ బేరీజు వేసుకుంటూ లోపాలు సరిదిద్దుకుంటూ పునాదిని బలపరుచుకోవాలి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్నీ, వ్యాపారాన్ని ప్రభావితం చేసే వివిధ అంశాలనూ తెలుసుకోగలిగితేనే మీరూ విజయం సాధించగలరు.
- కేవలం ఉద్యోగులకే కాదు వ్యాపారం చేయాలనుకున్నవారూ నెట్‌వర్క్‌ని విస్తరించుకోగలగాలి. ఓ మెంటార్‌ని పెట్టుకుని సలహాలు తీసుకోవడం, వ్యాపారం గురించి పది మందికి తెలియజేయడం, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం... వంటివన్నీ నయా మార్కెటింగ్ సూత్రాలు. వీటినీ ఒంటపట్టించుకోవాల్సిందే.

ఇట్ల చేద్దాం



మూడు చెంచాల పాలకు చెంచా గ్లిజరిన్ కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి రాత్రంతా వదిలేయాలి. ఉదయం చల్లని నీటితో కడిగితే ముఖ చర్మ రంధ్రాల్లో మురికి దూరమవుతుంది. బయటికెళ్లొచ్చిన తర్వాత ముఖంపై పేరుకొన్న దుమ్ము, ధూళిని దూరం చేయడానికి, అలాగే మేకప్‌ను శుభ్రపరచడానికీ ఇది ఉపయోగపడుతుంది. అరకప్పు నీటిలో చెంచాన్నర గ్లిజరిన్, మూడు చెంచాల మొక్కజొన్న పిండి కలిపి చిక్కగా అయ్యేవరకు ఉడికించి చల్లార్చాలి. ఈ పేస్టును ముఖానికి రాసి తడీపొడిగా ఉన్నప్పుడు గోరువెచ్చని నీటితో కడిగితే చాలు. ముఖచర్మంపై మురికి పోయి అద్దంలా మెరుస్తుంది.

అభ్యంతరాలు ఇవ్వండి..

ఆందోళనలు వద్దు

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమేనని, మార్పులు చేర్పులకు అవకాశం ఉందని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని సూచించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కామారెడ్డి పట్టణంలోని ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మాస్టర్ ప్లాన్ వివరాలను తెలియజేశామన్నారు. ఇప్పటి వరకు 1026 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ ఫైనల్ కాలేదని సూచించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అభ్యంతరాలను రైతులు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో, కలెక్టర్ కార్యాలయంలో తెలియజేయవచ్చని అన్నారు. రైతులు ఇచ్చిన అభ్యంతరాలను పరిశీలించి ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు. డ్రాఫ్ట్‌లో మార్పులు, చేర్పులు చేసే వీలు ఉందన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా డ్రాఫ్టు.. ఇది ప్రతిపాదన మాత్రమేనని, రైతులు అపోహలకు గురి కావద్దన్నారు. 2000లో పాత మాస్టర్ ప్లాన్ తయారు చేశారని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేశారని, అక్కడ ఇంతవరకు ఎలాంటి పరిశ్రమలూ నెలకొల్పలేదని వివరించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రెస్‌మీట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే పాల్గొన్నారు.

హైకోర్టులో రైతుల రివ్యూ పిటిషన్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రెండో వార్డ్‌కు సంబంధించిన పరపల్లి రైతులు మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకిస్తూ శనివారం హైకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. తమను సంప్రదించకుండా, కనీసం చర్చించకుండా, రిక్రియేషన్ జోన్‌గా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్టు రైతులు తెలిపారు. ఈ కేసు సోమవారం విచారణకు రానున్నట్టు రైతుల న్యాయవాది సృజన్ కుమార్ రెడ్డి తెలిపారు.

కొత్త మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ బృందం పరిశీలనకు వచ్చే నాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. నిర్మాణంలో ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రాలను, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో 23 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 13 డయాగ్నస్టిక్ సెంటర్లను,12 సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్‌ను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల సమీపంలో తొమ్మిది క్రిటికల్ కేర్ ఆస్పత్రులు సాధ్యమైనంత తొందరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆరోగ్య, కటుంబ సంక్షేమం కమిషనర్ శ్వేతా మహంతి, టీఎస్ఎంఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్ర శేఖర్ రెడ్డి, డీఎంఇ రమేష్ రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఆరెంజ్ హెచ్చరిక జారీ

(మొదటిపేజీ తరువాయి)

కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, మంచిర్యాల, రంగారెడ్డి, కామారెడ్డి, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్లగొండ, నారాయణపేట, మహబూబాబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, తదితర జిల్లాల్లో పలుచోట్ల పది డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. సిర్పూర్(కొమ్రంభీం ఆసిఫాబాద్) జిల్లాలో అత్యల్పంగా 11.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

ఫాసిజంపై పోరుకు అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి)

వేశారు. రైతు ఉద్యమం, షాహీన్ బాగ్ పోరాటాలు విజయం సాధించాయనీ, సీఏఏ చట్టాన్ని అమలు చేయకుండా నిలుపగలిగాం... ప్రజలు ఇష్టపడే చాలా విషయాల పట్ల హిందుత్వకు ఆసక్తి లేదు. వారందరితో కలిసి ఫాసిజానికి వ్యతిరేక పోరాటం చేయవచ్చు....' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా చాప్టర్ చైర్మెన్ ఆకార్ పటేల్ తెలిపారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవ రచయితల సంఘం (విరసం) 23వ సాహిత్య పాఠశాల ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎస్ఆర్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో భారతదేశంలో ఫాసిజం ప్రత్యేకతలు అనే అంశంపై ప్రసంగించారు.

దేశంలో ఫాసిస్టు ధోరణులతో సమాజంలో జరుగుతన్న అన్యాయాలు, ఆక్రమాలపై పోరాటాలు అన్ని ప్రాంతాల్లో ఒకేలా లేవని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నేపథ్యం కారణంగా ఇక్కడ ప్రత్యేక రీతిలో ఉద్యమాలు జరుగుతుంటే, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో అలాంటి పరిస్థితి లేదని చెప్పారు. ఫాసిజం అంటే దేశాన్ని, జాతిని వ్యక్తి కన్నా ఎక్కువగా చేసి మనిషి మామూలు వ్యక్తిగా మార్చడమన్నారు. పాలకులు నియంతలుగా ఉండటం, అధికార వికేంద్రీకరణ వంటివి ఫాసిజం లక్షణాలని వివరించారు. ఆ ఫాసిస్టు పాలన రాజకీయ ప్రత్యర్థులతో పాటు మేధోపరమైన ప్రతిపక్షాలను అణచివేస్తున్నారని తెలిపారు.

స్పష్టత లేని హిందుత్వ...

ఇతర మతాలకు, నియంతలకు ఉన్నట్టుగా హిందుత్వానికి ప్రామాణిక గ్రంథం లేదని స్పష్టం చేశారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆయా సందర్భాల్లో మాట్లాడిన మాటలు, రాసిన వ్యాసాలనే హిందుత్వవాదులు ఆధారం చేసుకున్నారని పటేల్ చెప్పారు. రాజ్యంతో సహా రాజ్యాంగ సంస్థలకు విమర్శించడం, ప్రతిఘటించే హక్కు లేకుండా చేయడమే దాని లక్ష్యమని తెలిపారు. హిందుత్వకు స్పష్టత లేదనీ, సమాజాన్ని ఎటువైపు నడిపించాలనే దానిపై నిర్దిష్టత కొరవడిందని విమర్శించారు. ప్రపంచంలో నేపాల్ ఒక్కటే హిందూ దేశమని తెలిపారు. అక్కడ అనువంశిక క్షత్రియులు పాలకులుగా, పురోహితులు సలహాదారులుగా ఉండటమే అందుకు కారణమని వివరించారు. అయితే భారతదేశానికి రాజ్యాంగం ఉందనీ, హిందుత్వ వాదులు హిందూ దేశమంటే ముందుగా రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘించాల్సి ఉంటుందన్నారు. ఆ పని హిందుత్వవాదులు చేయలేరని ఆకార్ పటేల్ ధీమా వ్యక్తం చేశారు.

గోల్వాల్కర్ కులవ్యవస్థను పని విభజన చేసిన అత్యంత విశిష్టమైన అంశంగా పేర్కొన్నారనీ, మతపరమైన మైనార్టీ లను పుట్టుకతో వంచకులుగా ప్రకటించారని గుర్తుచేశారు. దీన్ని పాటిస్తూ బీజేపీ మైనారిటీలను పాలన నుంచి దూరంగా పెడుతూ, హింస ద్వారా జన సమీకరణ చేస్తూ బలోపేతం అయిందంటూ అద్వానీ రథయాత్ర సందర్భాన్ని ప్రస్తావించారు. సంఘ్‌పరివార్ నిషేధం తర్వాత రాజకీయ పార్టీ అవసరాన్ని గుర్తించిందన్నారు. హిందూ జాతీయ వాదానికీ, ఇతర దేశాల్లో జాతీయవాదానికి తేడా ఉందని తెలిపారు. మన దేశంలో ఫాసిజానికి అంతర్గతంగా ఉన్న మత మైనార్టీలు, ముఖ్యంగా ముస్లింలు శతృవులైతే, ఇతర దేశాల్లో బయటి శక్తులని వివరించారు. ఫాసిస్టులకు రాజ్యాంగం పట్ల విధేయత లేదనీ, ఉపా చట్టం ప్రయోగం, 370 ఆర్టికల్ రద్దు, లవ్ జిహాద్ సాకుతో మతాంతర వివాహాలు చేసుకునే వారిని వేధించే చట్టాలు, గోమాంసం సాకు చూపి అరెస్టు చేయడం, హిజాబ్ ధరించే వారిని లక్ష్యంగా చేసుకోవడం, రాజ్యాంగ సంస్థలు చేసే పనిని మూకలకు అప్పగించడం వంటి తెంపరి చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో జన్‌సంఘ్ యాంత్రీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తూ బీజేపీ పూర్తి యాంత్రీకరణ చేస్తున్నదని తెలిపారు. నిలకడ లేని బీజేపీపై పోరాడేందుకు అవకాశాలున్నాయంటూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ఇచ్చిన స్వేచ్ఛను ఉపయోగించుకుని పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగాలిప్పిస్తామనే మధ్యవర్తులను నమ్మొద్దు

- నిబంధనల ప్రకారమే కొలువులు
- ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను సంప్రదించాలి
- అభ్యర్థులకు టీఎస్‌పీఎస్సీ సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగాలిప్పిస్తామనే మధ్యవర్తులను, అసాంఘిక శక్తులను నమ్మొద్దని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) స్పష్టం చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు మధ్యవర్తులు, జాబ్ రాకెటర్లు అమాయకులు, నిరుద్యోగుల నుంచి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామంటూ తప్పుడు హామీలిచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. అభ్యర్థులు ఇలాంటి నమ్మొద్దని కోరారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందాలనుకునే వారు తొలుత వన్ టైం రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) నమోదు చేసుకోవాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ అయ్యాక దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రాతపరీక్షకు హాజరు కావాలనీ, ఆ తర్వాత మెరిట్ జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ధ్రువపత్రాల పరిశీలనకు అభ్యర్థులను ఆహ్వానిస్తామనీ, తుది నియామకాల జాబితాను సిద్ధం చేసి సంబంధిత శాఖకు పంపిస్తామని వివరించారు. ఆ శాఖ ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులిస్తుందని తెలిపారు. వ్యక్తిగతంగా టీఎస్‌పీఎస్సీ ఎవరినీ నేరుగా ఉద్యోగాల్లో నియమించబోదని స్పష్టం చేశారు. మధ్యవర్తులు, బ్రోకర్లను నమ్మి డబ్బులివొద్దని కోరారు. ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు అలాంటి తప్పుడు హామీలకు మోసపోవద్దని సూచించారు. తప్పుడు ధ్రువపత్రాలు, ఈమెయిల్, నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టిస్తున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అభ్యర్థులకు సూచించారు. తమ కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్ విభాగానికి ఫోన్ చేసి వాస్తవ సమాచారాన్ని పొందాలని తెలిపారు.

నేడు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులకు రాతపరీక్ష

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్) పోస్టులకు ఆదివారం రాతపరీక్ష జరగనుంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 44 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 26,751 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు 20,016 మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. ఆదివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు పేపర్-1కు ఉదయం 9.15 నుంచి 9.45 గంటల్లోపు, పేపర్-2కు మధ్యాహ్నం 1.45 నుంచి 2.15 గంటల్లోపు పరీక్షా కేంద్రాల్లోకి రావాలని కోరారు. ఆ తర్వాత అభ్యర్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ పరీక్ష నిర్వహణపై శనివారం టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి జనార్దన్‌రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా పర్యవేక్షించారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలంటూ అభ్యర్థులందరికీ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించామని పేర్కొన్నారు.

మార్చి ఐదుకు ఏఈఈ పరీక్ష వాయిదా

రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీరింగ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులకు వచ్చేనెల 12న నిర్వహించనున్న రాతపరీక్ష వాయిదా పడింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అదేరోజు గేట్ రాతపరీక్ష ఉందని తెలిపారు. అభ్యర్థులు నష్టపోకూడదనే కారణంతో అసిస్టెంట్ ఇంజినీర్స్ పోస్టులకు రాతపరీక్షను ఫిబ్రవరి 12 నుంచి మార్చి ఐదో తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

ఎంసెట్ కన్వీనర్‌గా

బి డీన్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

మారింది. ప్రవేశ పరీక్షలు నిర్వహించే విశ్వవిద్యాలయాలు, కన్వీనర్ల పేర్లను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి శనివారం ప్రకటించారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్ నిర్వహణ బాధ్యతను జేఎన్టీయూ హైదరాబాద్‌కు మళ్లీ అప్పగించారు. అయితే గతేడాది కన్వీనర్‌గా కొనసాగిన ఎ గోవర్ధన్ స్థానంలో జేఎన్టీయూ హైదరాబాద్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ బి డీన్‌కుమార్‌ను నియమించారు. ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ గతేడాది ఓయూ నిర్వహించగా, ఇప్పుడు జేఎన్టీయూ హైదరాబాద్‌కు అప్పగించారు. పీజీఈసెట్ కన్వీనర్‌గా జేఎన్టీయూ హైదరాబాద్ గణితం విభాగం ప్రొఫెసర్ బి రవీంద్రరెడ్డి నియమితులయ్యారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్ నిర్వహణ బాధ్యతను కాకతీయ విశ్వవిద్యాలయానికే మళ్లీ అప్పగించారు. కన్వీనర్‌గా కేయూ కామర్స్ విభాగం ప్రొఫెసర్ పి వరలక్ష్మిని నియమించారు. పాలిటెక్నిక్ అభ్యర్థులు ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల్లో చేరేందుకు నిర్వహించే ఈసెట్‌ను గతేడాది జేఎన్టీయూ హైదరాబాద్ నిర్వహించగా, ఈ ఏడాది ఓయూకు అప్పగించారు. ఈసెట్ కొత్త కన్వీనర్‌గా ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీరామ్ వెంకటేశ్ నియమితులయ్యారు. ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ నిర్వహణ బాధ్యతను మళ్లీ ఓయూకు అప్పగించారు. కొత్త కన్వీనర్‌గా ఓయూ లా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మిని నియమించారు. బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్‌ను గతేడాది ఓయూ నిర్వహించగా ఈసారి మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి అప్పగించారు. కన్వీనర్‌గా ఓయూ ప్రొఫెసర్ ఎ రామకృష్ణ కొనసాగిస్తున్నారు. బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీఈసెట్‌ను గతేడాది మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం కాగా, ఇప్పుడు శాతవాహన విశ్వవిద్యాలయానికి ఆ బాధ్యతను అప్పగించారు. వి సత్యనారాయణ స్థానంలో పీఈసెట్ కొత్త కన్వీనర్‌గా ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్ నియమితులయ్యారు. మే, జూన్ నెలల్లో ప్రవేశ పరీక్షలను నిర్వహించాలని ఉన్నత విద్యామండలి ఆలోచిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ వంటి జాతీయస్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. త్వరలోనే తేదీలను ఖరారు చేసి ప్రకటించే అవకాశమున్నది.

ప్రవేశ పరీక్షల కన్వీనర్ల వివరాలు

సెట్	విశ్వవిద్యాలయం	కన్వీనర్
ఎంసెట్	జేఎన్టీయూహెచ్	బి డీన్‌కుమార్
ఈసెట్	ఓయూ	శ్రీరామ్ వెంకటేశ్
ఐసెట్	కేయూ	పి వరలక్ష్మి
పీజీఈసెట్	జేఎన్టీయూహెచ్	బి రవీంద్రరెడ్డి
లాసెట్	ఓయూ	బి విజయలక్ష్మి
ఎడ్‌సెట్	ఎంజీయూ	ఎ రామకృష్ణ
పీఈసెట్	ఎస్‌యూ	రాజేశ్‌కుమార్

రాజ్యాంగ విలువలన్నీ నిర్వీర్యం

(మొదటిపేజీ తరువాయి)

ఎంపి బికాస్ రంజన్ భట్టాచార్య, ప్రధాన కార్యదర్శి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పివి సురేంద్రనాథ్, ఢిల్లీ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (డీయూటీఏ) మాజీ అధ్యక్షురాలు నందితా నరైన్, డీయూకే అధ్యక్షుడు ఎస్ కె పాండే, డీయూజే కార్యదర్శి సుజాత మదోక్ తదితరులు మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వ తీరుతో పెరగనున్న నిరుద్యోగం

ఉద్దేశపూర్వకంగానే నియామక పరీక్షలు కఠినతరం
హైకోర్టు ఆర్డర్‌ను పట్టించుకోని బోర్డు
కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట విద్యార్థి యువజన సంఘాల ధర్నా



నవతెలంగాణ-కరీంనగర్: ఉద్యోగ అభ్యర్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరుతో నిరుద్యోగం మరింత పెరిగిపోతుందని, పలు విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఆరోపించారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలలో భాగంగా "ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి" (ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ , యూత్ కాంగ్రెస్ బిఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాలలో గందరగోళాన్ని సృష్టిస్తూ నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకం గానే రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఉన్న నిబంధనలను మార్చి మరింత కఠినతరం చేసి వడపోత చర్యకు పూనుకుందన్నారు. ఎస్సై కానిస్టేబుల్ ఫిజికల్ టెస్టులు అభ్యర్థులకు నరకయాతను చూపించాయన్నారు. 1600, 800 మీటర్ల రన్నింగ్ పరీక్షను పాస్ అయినటువంటి అభ్యర్థులకు వెను వెంటనే నాలుగు మీటర్ల లాంగ్ జంప్ పరీక్ష నిర్వహించి అభ్యర్థులపై ఒత్తిడి పెంచారన్నారు. రన్నింగ్ పాస్ అయినటువంటి అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షకు అనుమతించాలని రిక్రూట్మెంట్ బోర్డును కోరారు. కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతూ, ఎదురుచూసిన అభ్యర్థులకు ఉద్యోగ అర్హత నిబంధనలు నిరాశను మిగిల్చాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కనపల్లి గణేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మహేందర్, బ్రాహ్మణపెల్లి యుగంధర్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి యువజన కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్,, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శనగరం రజనీకాంత్, గజ్జల శ్రీకాంత్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు నరేష్ పటేల్. ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడిపల్లి హేమంత్ కుమార్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గాలి అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అస్తపురం మధు, బిఎస్ఎఫ్ నాయకులు బోయిని కష్ణబాబు, ఎనగందుల అనిల్, కన్నం లక్ష్మణ్, మహమ్మద్ షఫీ, మొహమ్మద్ బాబు జానీ, మొహమ్మద్ హాజీ, గాలి వెంకటస్వామి, గాజుల సదానందం, ప్రణయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కలీం, కపాసాగర్, వాజీద్, చోటు, సాదిక్, ప్రేమ్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు, నవీన్, అనిల్, రాజు, రాజేందర్, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, వినయ్, అశోక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు
డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కవ్వంపెల్లి సత్యనారాయణ

నవతెలంగాణ-గన్నేరువరం: డబుల్ రోడ్డు నిర్మాణం కోసం జీవో తీసుకొచ్చి సంబరాలు చేసుకోవడం కాదు ఆరు నెలల్లో డబుల్ రోడ్డు పూర్తి చేయకుంటే ఇదే మండల ప్రజలు ఉరికిచ్చి కొడుతారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపెల్లి సత్యానారాయణ అన్నారు. శనివారం హన్మాజిపల్లి స్టేజి వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఇతరుల సంస్కారం గురించి మాట్లాడే ముందు తన సంస్కారం గురించి ఆలోచించుకోవాలన్నారు. యువజనులు, ప్రతిపక్షాల పోరాటం వల్లే జీవోను తీసుకొచ్చావన్నారు. దొంగ జీవోలు తీసుకొచ్చి ప్రజలను మభ్యపెట్టడమే ధ్యేయంగా పని చేస్తున్నావని మండిపడ్డారు. రాజకీయాల్లోకి వచ్చి తాను స్వయం కృషితో సంపాదించి ప్రజా సేవ చేస్తున్నానని, పదవులు అమ్ముకుంటూ రాజకీయాలు తనకు తెలవదని అన్నారు. ఇతరుల గురించి మాట్లాడే ముందు ఎమ్మెల్యే ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. వీరి వెంట జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, ముస్కు ఉపేందర్ రెడ్డి, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి, నల్లా చంద్రారెడ్డి, బొల్లి శంకరయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి గంగులకు పరామర్శ


పరామర్శిస్తున్న మెంగని రమేష్

నవతెలంగాణ-తిమ్మాపూర్: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఇందిరానగర్ గ్రామ మాజీ సర్పంచ్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు మెంగని రమేష్ శనివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి మల్లయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

హుజురాబాద్:



ఇటీవల పిత వియోగం చెందిన రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను శనివారం ఆయన స్వగృహంలో టీసీటీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల తండ్రి గంగుల మల్లయ్య మూర్తి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మల్లయ్య చిత్రపటం వద్ద పూలు చల్లి సంతాపం తెలిపారు. మతికి కారణాలను తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు ఉద్యోగ సంఘ నాయకులు ఉన్నారు.

వ్యర్థాలను తొలగించిన ఎన్‌సీసీ విద్యార్థులు


ప్లాస్టిక్ కవర్లను తీసేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

నవతెలంగాణ-జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'పునిత్ సాగర్' కార్యక్రమంలో భాగంగా ఎన్‌సీసీ వాలంటీర్లు నాయిని చెరువులోని ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, వ్యర్థ పదార్థాలను శనివారం తొలగించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేర్ టేకర్ ఆర్. ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పరిసరాలతో పాటు చెరువులు, నదులు, కాలువలను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల క్యాన్సర్ లాంటి రోగాలు వస్తున్నాయని, అందువల్ల ప్లాస్టిక్ వాడకం పైన ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత వాలంటీర్ల పైన ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 36 మంది ఎన్‌సీసీ వాలంటీర్లు పాల్గొన్నారు.

పాడి పశువుల
గర్భకోశ సమస్యల నివారణ ఉచిత శిబిరం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు


నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్, సాయబ్‌పల్లి గ్రామాల్లో పాడి పశువుల గర్భకోశ సమస్యల నివారణ శిబిరాన్ని నిర్వహించినట్లు మండల వెటర్నరీ అధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రాంతీయ పశుసంవర్ధక శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.లింగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులు, రైతులు ఈ శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెండు గ్రామాల్లో కలిపి సుమారు 85 మంది రైతుల 66 ఆవులకు, 38 గేదేలకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జక్కని శ్రీవాణి రవీందర్, దుర్గం ఘణమ్మ, ఎంపీటీసీ కవ్వంపల్లి పద్మ, ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అడిశర్ల సత్యనారాయణ, బోధనా నిపుణులు డాక్టర్ విజయ్ కుమార్ శర్మ, డాక్టర్ శర్మ, డాక్టర్ రాజిరెడ్డి, శిక్షణ కేంద్రం అధ్యాపకులు డాక్టర్ దివ్య, డాక్టర్ సాయి చైతన్య, పర్లపల్లి పశువైద్యాధికారి డాక్టర్ భారతి, కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు దుర్గం కిష్టయ్య పాల్గొన్నారు.

వేరుశనగ పంటపై రైతులకు అవగాహన


మాట్లాడుతున్న ఏవో

నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్ రైతు వేదికలో కేవికే జమ్మికుంట ఆధ్వర్యంలో గ్రామ రైతులకు వేరుశనగ పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రై కోడెర్మ విరిడి, సూడోమోనాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ యాసంగి వరిలో చేయవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ట్రై కోడేర్మావిరిడి వాడే విధానంపై అవగాహన కల్పించారు. ఈ మిత్ర శిలీంద్రంను వాడి విత్తనం నుంచి కాని, భూమి నుంచి కాని సోకే తెగుళ్లను అరికట్టవచ్చని తెలిపారు. శాస్త్రవేత్త మహేష్ సూడామోనాస్ ఫ్లోరోసేస్ వాడే విధానంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి సురేందర్ మాట్లాడుతూ.. రైతులు పీఎస్బీ వాడి నేలలో వున్న భాస్వరంను వినియోగించు కోవాలని సూచించారు. యూరియాను దఫదఫాలుగా వాడి యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కవ్వంపెల్లి పద్మ, ఉప సర్పంచ్ పారిపెల్లి రాజిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి అమరగని స్వామి పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ మహా సమ్మేళనం


మాట్లాడుతున్న గడ్డం నాగరాజు

నవతెలంగాణ-తిమ్మాపూర్: బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ బూత్ కమిటీ మహా సమ్మేళనం కార్యక్రమం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపెల్లి గ్రామంలోని సాయి గార్డెన్‌లో కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ అసెంబ్లీ నియోజక వర్గం ఇంచార్జి గడ్డం నాగరాజు, మానకొండూర్ పాలక్ ఎర్రం మహేష్, ప్రభారి ఎడ్ల రమేష్ పాల్గొని నియోజక వర్గంలోని బూత్‌లను పటిష్టం చేసి రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, దరువు ఎల్లన్న పాల్గొని మాట్లాడారు. బీజేపీ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని పటిష్టం చేసి మానకొండూరు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యేను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సత్వర న్యాయం కోసం కృషి చేయాలి

నవతెలంగాణ-హుజురాబాద్: న్యాయం కోసం వచ్చే సామాన్య ప్రజలకు, బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని హుజురాబాద్ కోర్టుల అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గాయత్రి, రామ ఉపేందర్, శరత్ అన్నారు. హుజురాబాద్ కోర్టుల సముదాయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానం

మండల ప్రదాతకు
అడుగడుగునా నీరాజనాలు


ఎమ్మెల్యేకు గజమాల వేస్తున్న మండల నాయకులు

నవతెలంగాణ-గన్నేరువరం: మండల కేంద్రంలో కృతజ్ఞత సభను సర్పంచ్ పుల్లెల లక్ష్మీ లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు గంప వెంకన్న ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. మండల ప్రదాత, డబుల్ రోడ్డు నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్‌ను అన్ని గ్రామాల నుంచి ప్రజా ప్రతినిధులు, నా యకులు, యువకులు బైక్ ర్యాలీలుగా గుండ్లపల్లికి వెళ్లి కాన్వాయ్ ముందు బైకులతో ర్యాలీగా తీసుకు వచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. టపాసులు కాలుస్తూ, పూలు చల్లుతూ సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. అనంతరం పెద్ద గజమాలను క్రేన్ సహాయంతో ఎమ్మెల్యే మెడలో వేసి ఘనంగా సన్మానం చేశారు. మండల నాయకులు శాలువాలతో సన్మానం చేశారు. మండలంలో డబుల్ రోడ్డు కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి జీవో తీసుకొచ్చామన్నారు. యువజనుల ముసుగులో కొంతమంది యువజనులు ప్రజలను మోసం చేస్తున్నారని, వారి మాటలను, చేతలను ప్రజలు నమ్మవద్దని కోరారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు బ్రిడ్జి నిర్మాణం కోసం బండి సంజయ్‌ను అడిగి నిధులు తీసుకురావాలన్నారు. లేని పక్షంలో మండలంలో తమ పార్టీ నాయకులు మిమ్మల్ని తిరుగనివ్వరని ఘాటుగా స్పందించారు. మండలానికి వైద్యశాల కావాలని అడుగగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాడుగుల రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మన్ మోహన్‌రావు, రైతుబంధు జిల్లా, మండల అధ్యక్షులు బద్దం తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు గంప వెంకన్న, సర్పంచులు, ఎంపీటీసీలు, తోట కోటేశ్వర్, గూడూరి సురేశ్, ప్రజా ప్రతినిధులు, పాక్స్ డైరెక్టర్లు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.650 కోట్లతో అభివృద్ధా? ఎక్కడ చేపట్టారో?

నిరూపించాలని ఎమ్మెల్యే సుంకె కు మేడిపల్లి సవాల్


మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం

నవతెలంగాణ-గంగాధర : చొప్పదండి నియోజక వర్గంలో రూ.650 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ఎక్కడ చేపట్టారో నిరూపించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం.. ఎమ్మెల్యే సుంకె రవి శంకర్‌కు సవాల్ విసిరారు. గంగాధర చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల నిధులను తన సొంత నిధులుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే హోదాలో నియోజక వర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చి అభివద్ధి చేశారో ప్రజలకు చూపాలన్నారు. నియోజక వర్గ అభివృద్ధి జరిగిందో లేదో కాని ఎమ్మెల్యే రవిశంకర్ స్వంత అభివృద్ధి మాత్రం జరిగిందని ఎద్దేవా చేశారు. ప్రత్యేకంగా తెచ్చిన నిధులతో ఏ గ్రామాన్ని అభివృద్ధి చేశావో చూపాలన్నారు. నియోజక వర్గ అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే తన అభివృద్ధికే ప్రాధాన్యత ఇచ్చుకున్నారని విమర్శించారు. ఇప్పటికి ఒక్క పేదోడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించిన దాఖలాలు లేదని, ఏ ఒక్క దళితుడికి మూడెకరాల భూమి ఇప్పించలేదని ఆరోపించారు. అనేక మండలాలకు కూడలిగా ఉన్న గంగాధర చౌరస్తాలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రయత్నించిన దాఖలాలు లేదన్నారు. నారాయణపూర్ నిర్వాసితుల సమస్యలను తీర్చావా?, కాళేశ్వరం మూడో టిఎంసి సమస్యను పరిష్కరించావా? అని మేడిపల్లి సత్యం ప్రశ్నించారు. కొండగట్టు దేవస్థానం అభివద్ధికి 100 కోట్లు మంజూరు కాకుండానే అయినట్టు చెప్పుకోవడం అసమర్ధతకు నిదర్శనమన్నారు. గత ఎమ్మెల్యే బొడిగె శోభ వందల కోట్ల ఆస్తులు కూడబెట్టుకుని నియోజక వర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. అందుకే 2018 ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు బోడిగె శోభకు డిపాజిట్ రాకుండా చేశారని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి, బోయినిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వన్నెల రమణ రెడ్డి, బాక్స్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, బింరెడ్డి మహేశ్వర్ రెడ్డి , బుర్గు గంగయ్య,, రాచమల్ల భాస్కర్, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, జారతి మోహన్, ముత్యం శంకర్, నాగేందర్ రెడ్డి, తిరుపతి, మహేష్, కరీం,అజయ్, మహేందర్, ఎల్లేష్ , అఖిల్, శ్రీనివాస్ రెడ్డి, మంత్రి మహేందర్, తోట కరుణాకర్ ,జావ్వాజి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

11న డైట్ కళాశాలలో 'జాబ్ మేళా'

నవతెలంగాణ-తిమ్మాపూర్: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో ఉన్న ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్) కళాశాలలో పారమిత పాఠశాల ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ మొండయ్య తెలిపారు. ఈ నెల 11న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, ప్రీప్రైమరీ నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులు బోధన చేయగలిగే అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

నైపుణ్యాభివృద్ధిపై ముగిసిన శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-కరీంనగర్: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధిపై మూడు రోజులపాటు జరిగిన శిక్షణ కార్యక్రమం ముగిసిందని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి మహమ్మద్ అబ్దుల్ సలీం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సి.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అన్ని అంశాలపై సరైన అవగాహన, నైపుణ్యాభివద్ధిని సాధిస్తేనే విజయాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏసివో బండి సంపత్ కుమార్, ఏవో బండి శ్రవణ్ కుమార్, బి.రామేశ్వరరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలు..

టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యుల అంజన్ కుమార్

నవతెలంగాణ-రామడుగు: పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీలతో పాటు, మండల కమిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు కొత్త కమిటీలను ఎన్నుకుంటామన్నారు. ప్రతి కార్యకర్త అభిప్రాయం పరిగణనలోకి తీసుకుని ముందుకెళ్తామన్నారు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ఓటమి ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ వన్నెం రాజమల్లయ్య, వన్నారం ఎంపీటీసీ జవ్వాజి హరీష్, వెలిచాల మాజీ సర్పంచ్ కాడె శంకర్, వెదిరె మాజీ సర్పంచ్ గోనెపల్లి బాలాగౌడ్, షానగర్ మాజీ సర్పంచ్ సైండ్ల నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో యువకుడు

నవతెలంగాణ-రామడుగు: తన తల్లిదండ్రుల స్ఫూర్తితో సమాజ సేవలో ముందుంటున్నాడు ఆ యువకుడు. సేవే లక్ష్యంగా, సామా జిక సేవ చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. గోపాలరావుపేటకు చెందిన యువకుడు కొలిపాక కమలాకర్. ఇప్పటికే 12వ సారి రక్తదానం చేయగా.. శనివారం అత్యవసర పరిస్థితిలో ఓ మహిళకు రక్తదానం చేసి ఆపదలో ఆదుకు న్నాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కమ లాకర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కమలాకర్ మాట్లాడుతూ పదమూడోసారి రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్రెడిట్ అంతా తన తల్లిదండ్రులదేనని తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-కరీంనగర్: కేర్ హోమియోపతి 18 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంస్థ సీఎండీ డాక్టర్ ఏఎమ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ మార్కెట్ రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాఖ ఇంచార్జి డాక్టర్ మానస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హోమియోపతి విశిష్టతను, మందులు వాడటం వల్ల వచ్చే ఉపయోగాలను డాక్టర్ మానస ప్రజలకు వివరించారు.

ఉద్యోగులంతా ఐక్యంగా ఉండాలి

జిల్లా సహకార అధికారి శ్రీ మాల
సహకార శాఖ ఉద్యోగుల కాలమానిని ఆవిష్కరణ



నవతెలంగాణ-కరీంనగర్: నగరంలోని సహకార భవన్ హాల్‌లో సహకార శాఖ గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా సహకార అధికారి శ్రీ మాల ఆవిష్కరించారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి సిహెచ్ మనోజ్ కుమార్, గెజిటెడ్ యూనియన్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ జలాలోద్దీన్ అక్బర్ సమక్షంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బి.రాజు, ఎస్. ప్రీత్ పాల్ సింగ్, అసోసియేట్ అధ్యక్షులు కె.అనిల్ కుమార్, ట్రెజరర్స్ కరణ్ కుమార్, నాగుల మనోజ్, కావ్య, మహ్మద్ ఆలిం, నిర్మల, సయ్యద్ సాజిత్ పాష, ఎస్.రాజమౌళి, జమునా రాణి, బి.రాములు, వనజ, లత, రఫీఖా నస్రీన్, వనిత, తాయిసీన్ సుల్తానా, ఆమెనా కౌసర్, సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంటలో మండల స్థాయి ఇంగ్లీష్ నైపుణ్య పోటీలు



నవతెలంగాణ-ఇల్లందకుంట: కరీంనగర్ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఇల్లందకుంట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఇల్లందకుంట మండలంలోని కస్తూరిబా, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టోరీ రైటింగ్, ఇంగ్లీష్ మాట్లాడే విధానంపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష అంతర్జాతీయ భాష అని ప్రతి ఒక్క విద్యార్థి ఆంగ్ల భాషను స్పష్టంగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇంగ్లీష్ నైపుణ్య పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జి.సాంబయ్య, నిర్వహణ కన్వీనర్ సభ్యులు సీహెచ్ వేణు, కో కన్వీనర్ కె.సత్యనారాయణ, కిషన్, ఉపాధ్యాయులు పద్మ రవీందర్ రెడ్డి, ఎండీ తాజుద్దీన్, నాగరాణి విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సభ్యత్వాల సేకరణ

నవతెలంగాణ-జమ్మికుంట: జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యత్వాల సేకరణ జోరుగా కొనసాగుతోంది. వాసవి క్లబ్ 2022-23వ సంవత్సరానికి గాను నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన సభ్యత్వాల సేకరణ శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రావికంటి నీలకంఠం మాట్లాడుతూ ప్రతి వైశ్యుడు వాసవి క్లబ్‌లో సభ్యత్వం తీసుకొని వాసవి క్లబ్ అభివద్ధి కోసం పాటుపడాలని కోరారు. పట్టణంలో ఏ కార్యక్రమం జరిగినా ముందుండి చేసే ఆర్యవైశ్యులు వాసవి క్లబ్ తరపున కూడా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మన్నన పొందడం సంతోషకరమన్నారు. వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ అవోపా ద్వారా పట్టణ, మండల ప్రజలకు అవసరాలను బట్టి సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తుండడం ఒక్క ఆర్యవైశ్యులకే చెల్లుతుందన్నారు. వ్యాపారంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, స్వచ్ఛంద కార్యక్రమాలకు కూడా సమయం కేటాయిస్తూ అన్నదానాలు, పేదలకు రగ్గులు ఇంకా పలు రకాల సేవలు వైశ్య కమ్యూనిటీ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక తర్వాత నూతన సభ్యత్వాల కోసం, పాత సభ్యత్వాల పునరుద్ధరణ కోసం సభ్యత్వాల సేకరణ జోరుగా చేస్తున్నట్లు వెల్లడించారు.

డబుల్ రోడ్డు జీవో విడుదల
యువజన సంఘాల పుణ్యమే

రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బామండ్ల రవీందర్


బామండ్ల రవీందర్

నవతెలంగాణ-గన్నేరువరం: గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు సాధన కోసం పోరాటం చేసిన జీవో విడుదల రావడానికి ముమ్మాటికీ యువజన సంఘాల పుణ్యమే అని రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బామండ్ల రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో నాలుగు నెలలుగా యువజన సంఘాలు, మహాధర్నా, నిరసనలు, బిక్షాటన కార్యక్రమాలు చేసి గుంతలు పూడ్చారని... మండలంలోని ఏ ఒక్క సర్పంచ్, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అనుబంధ నాయకులు రోడ్డు మీదకు వచ్చి అడిగినవారు లేరని అన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని అసమర్ధ నాయకులు మండలంలో ఉన్నా ఒక్కటే లేకున్నా ఒక్కటే అన్నారు. రోడ్డు కోసం కేసులు, పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రశ్నించే గొంతుకలు ఉంటే ఏ పనైనా సాధ్యమని వెల్లడించారు.

ఈ నెల 9 నుండి 13 వరకు
ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ప్రత్యేక డ్రైవ్

కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్



నవతెలంగాణ-చొప్పదండి: ఈ నెల 9 నుండి 13 వరకు ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ శనివారం తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారు చక్కగా చదువుకునేందుకు ప్రభుత్వం మరొక అవకాశాన్ని కల్పించిందన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా జారీ చేసిన సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు, పై చదువులకు రెగ్యులర్ సర్టిఫికెట్ తో సమానమైన విలువ ఉంటుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని చొప్పదండి పట్టణ, మండలంలోని అన్ని గ్రామాల యువతీ యువకులు, మహిళలు, చదువు మధ్యలో ఆపేసిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చొప్పదండి పట్టణంలోని ఎక్సెంట్ హై స్కూల్లో చేరే వారు 9652608597 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

నిరుపేద ఒంటరి మహిళకు ఉచిత మోకీలు మార్పిడి



నవతెలంగాణ-కరీంనగర్: కరీంనగర్‌కు చెందిన బీఎస్ రావు హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓ నిరుపేద, ఒంటరి మహిళకు ఉచితంగా మోకీలు మార్పిడి చికిత్స అందజేశారు. వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా చిన్నకల్వలకు చెందిన నిరుపేద ఒంటరి మహిళ లక్ష్మీ (52) గత కొంత కాలంగా మోకీలు నొప్పితో బాధపడుతూ ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నయం కాలేదు. చివరికి స్థానిక బి.ఎస్.రావును సంప్రదించారు. మోకీలు మార్పిడి చికిత్స ఒకే మార్గమని వైద్యులు సూచించారు. డాక్టర్ బి.ఎస్.రావుకు తన కుటుంబ ఆర్థిక పరిస్థితి వివరించారు. పేషంట్ పరిస్థితి అర్థం చేసుకున్న డాక్టర్ తమ సంస్థ అయిన బి.ఎస్.రావు ఫౌండేషన్ తరపున కరీంనగర్ లోని లైఫ్‌లైన్ ఆస్పత్రిలో చేర్పించి ఇటీవల మోకీలు మార్పిడి శస్త్రచికిత్సను జనరల్ సర్జన్ డాక్టర్ ప్రదీకుమార్ తో చేయించారు. ఆమె ఆరోగ్యంగా శనివారం ఆస్పత్రి మంచి డిచ్చార్జి అయి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ నాలాంటి పేదలను అక్కున చేర్చుకొని ఎంతో మందికి ఉచితంగా మోకీలు మార్పిడి చికిత్స అందజేస్తున్న డాక్టర్ బి.ఎస్.రావు సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హుజూరాబాద్ అన్నింటిలో ఆదర్శం

కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ఈటల రాజేందర్



నవతెలంగాణ-హుజురాబాద్: తెలంగాణ ఉద్యమంలో హుజూరాబాద్ ముందుందని, హుజురాబాద్ అన్నింటిలో ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రేపటి బీజేపీ గెలుపుకు హుజురాబాద్ నాయకులే పునాది అని తెలిపారు. అభాగ్యులకు అండగా నిలవాలని, ధరణి వల్ల నష్టపోయిన రైతుల తరుపున కొట్లాడాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్‌లో ప్రతి ప్రజా ప్రతినిధిని బీజేపీ నుండి గెలిపించడమే తన ధ్యేయమని వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం కల్పించాలి

బీజేపీ సమ్మేళన కమిటీ ఇంచార్జీల పిలుపు


సమావేశాన్ని ప్రారంభిస్తున్న వెంకట్, రాజేశ్

నవతెలంగాణ-గంగాధర: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తత ప్రచారం చేయాలని బీజేపీ సమ్మేళన కమిటీ ఇంచార్జీలు జేపీ వెంకట్, రాజేశ్ పిలుపునిచ్చారు. గంగాధర (మధురానగర్) చౌరస్తాలోని ఫంక్షన్ హాలులో నిర్వహించిన చొప్పదండి నియోజక వర్గ స్థాయి బూత్ కమిటీల నాయకులు, కార్యకర్తల సమ్మేళన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ గ్రామాన ఉన్న బూత్ కమిటీలు బలోపేతం కావాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే అంశాలపై సరల్ యాప్‌ను బూత్ కమిటీ సభ్యులకు డౌన్లోడ్ చేసి యాప్ వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి దాదాపు 700 మంది గ్రామ బూత్ కమిటీ సభ్యులతో పాటు చొప్పదండి అసెంబ్లీ పాలకులు జేఎస్ వెంకట్, ప్రబారి రాజేష్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, బి. లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఎస్.కష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వైద రామానుజం, జిల్లా నాయకులు, ఆరు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పారమిత పాఠశాల వార్షికార్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభం

నవతెలంగాణ-కరీంనగర్: స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో రెండు రోజుల పాటు జరిగిన వార్షిక ఆర్ట్ ఎగ్జిబిషన్ '100 లాంగ్వేజెస్ ఆఫ్ పారమిత చిల్డ్రన్' అనే శీర్షికతో నిర్వహించారు. మహిళా సాధికారత, ప్రకతి, పర్యావరణం, వివిధ అంశాలపై వేసిన పెన్సిల్ స్కెచ్, క్రాఫ్ట్ కళలతో చేసిన నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ వార్షిక ఆర్ట్ ఎగ్జిబిషన్ నేటితో ముగియనుండగా జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు ముగింపు వేడుకలకు హాజరై విద్యార్థులు చిత్రించిన 1339 చిత్రాలను చూసి వాటిలో ఉత్తమంగా చిత్రించిన విద్యార్థులను అభినందించారు. పారమిత విద్యా సంస్థలు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో సజనాత్మకతను పెంపొందించాలని సూచించారు. పాఠశాల చైర్మన్ ప్రసాద్ రావు ప్రశంసించారు. కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు , డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, వీయూఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాం హెడ్ గోపికష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయాలను అరికట్టాలి

నవతెలంగాణ-మెట్‌పల్లి



డీఎస్పీకి వినతిపత్రం అందిస్తున్న కౌన్సిలర్

మెట్‌పల్లిలో గంజాయి తాగేవారి సంఖ్య రోజు రోజుకూ పెరిగి పోతుందని, పట్టణంలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని కోరుతూ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ యామ రాజయ్య మెట్‌పల్లి డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెట్‌పల్లి పట్టణంలో గంజాయి విచ్చలవిడిగా దొరుకుందని, దీంతో ఎంతో మంది యువత గంజాయి మత్తులో పడి తమ బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నారని, ఇంట్లో తల్లితండ్రులను డబ్బుల కోసం ఇబ్బంది పెడుతున్నారన్నారు. పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పట్టణంలో శాంతి భద్రతాలను కాపాడేక్రమంలో పట్టణ రెండో పోలీసు స్టేషన్ ప్రారంభించాలని కోరారు.

పంజాబ్ నైపర్ నుంచి ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-మల్లాపూర్



మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్‌కు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) మొహాలీ,పంజాబ్ నుండి ఆహ్వానం వచ్చింది. దేశంలోని ప్రతిష్టాత్మక ఇన్స్టిట్యూట్ అయిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, మొహాలీ, లోని ఫార్మసీ చదువుతున్న విద్యార్థులకు వారం రోజులపాటు అవగాహన కల్పించడం గొప్ప అవకాశం అని శ్రీనివాస్ పేర్కొన్నారు. పరిశోధన చేస్తున్న రీసెర్చ్ స్కాలర్స్‌కి వృత్తి నైపుణ్యాల, కమ్యూనికేషన్ స్కిల్స్, ఉద్యోగ మెలుకువలు, జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై ఈనెల 9వ నుంచి 14వ వరకు జరిగే సెమినార్‌లో పాల్గొనాలని కోరినట్టు చెప్పారు.

అరవింద్ ఫౌండేషన్ సహాయ నిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్ :నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఫౌండేషన్ నుంచి మరో ముగ్గురుకి చేయూతనందించారు. మల్లాపూర్ మండలానికి చెందిన సాతరం గ్రామానికి చెందిన కుర్మా శిరీషకు, మల్లాపూర్‌కు చెందిన పడాల గంగరాజాం, ఓబులపూర్ గ్రామానికి చెందిన సిరా రాజారాంకు ఒక్కొక్కరికీ రూ.20 వేల చెక్కులను ఎంపీ పీఏ నారాయణ శనివారం అందజేశారు. మండల అధ్యక్షులు ముద్దం సత్యనారాయణ, కుర్మా రాజారెడ్డి, కుర్మాలక్ష్మి, కుర్మా కావ్య, సాతరం ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, మల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు గుయ్య శ్రీశైలమల్లేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం

నవతెలంగాణ -మెట్‌పల్లి :పట్టణంలోని స్థానిక నరేంద్ర డిగ్రీ కళాశాలో విద్యార్థులకు ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఓటు హక్కు అనేది ప్రతి భారతీయుడి హక్కు అని, దేశం అభివృద్ధి చెందాలంటే మంచి నాయకుడి ఎనుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ జన విభాగం అధ్యక్షుడు దోమకొండ రమేష్, ఒరేయ్ రంజిత్, వంశీగౌడ్, కోటగిరి పవన్,రాజేందర్, కాలేజ్ ప్రిన్సిపల్ రవిగౌడ్, మహేష్, నవీన్, కాలేజీ యజమాన్యం పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ సభ్యుల మహా సమ్మేళనం

నవతెలంగాణ-మెట్‌పల్లి :బీజేపీ కోరుట్ల నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యుల మహా సమ్మేళనం మెట్‌పల్లి పట్టణంలోని నరేందర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ హాజరై కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను గద్దె దించేతందుకు సిద్ధమయ్యారని, రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయ కులు, ప్రజాప్రతినిధులు భూ కబ్జాలు, హత్యలు, దాడులు, లిక్కర్, మైనింగ్, ఇసుక దందాలలో నిగ్నమయ్యారన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే బూతు కమిటీలే కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనీకేల నవీన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :ఈనెల 4,5,6 తేదీల్లో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు ఖమ్మంలో జరిగాయి. ఈ పోటీల్లో జగిత్యాల జిల్లా ప్రజ్ఞా గ్లోబల్ సీబీఎస్ఈ స్కూల్‌లో 8వతరగతి చదువుతున్న గాజెంగి మానస ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వరరావు, సెక్రెటరీ బాసరవేణి లక్ష్మణ్, ప్రజ్ఞ గ్లోబల్ సీబీఎస్ఈ స్కూల్ కరస్పాండెంట్ జనగామ అనిల్, ,ఉపాధ్యాయ సిబ్బంది, మానసను అభినందించారు.

ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్ ట్రైనింగ్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ :జగిత్యాల రూరల్ అర్బన్ మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు, ఆశాకార్యకర్తలకు ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్ ట్రైనింగ్ స్టోర్ ఆఫీస్, మెప్మా ఆఫీసులో శనివారం నిర్వహించారు. అందులో భాగంగా 11,12,13,14, మాడ్యూల్స్‌కు సంబంధించి బలహీన మైన నవజాత శిశువుల సంరక్షణ, బలహీనమైన నవజాత శిశువులను గుర్తించడం, అదనపు ఆహారం సరైన సమయానికి మెదలు పెట్టడం, అది తీవ్ర ఆగడు, పోషణను గుర్తించడం, నివారించడం. అనారోగ్యంగా ఉన్న శువులకు ఆహారం ఎలా ఇవ్వాల నిర్వహించడం వంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఓ పటి వీరలక్ష్మీబారు, మంగల, డీఎస్ సూపర్ వైజర్ శానికి రాణి లావణ్య స్వరారాణి, సకలక్ష్మీ, పోషణ అభియాన్‌కు అబ్రినేటర్ శ్రీకర్, మండలంలో ఉన్న అన్నాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్ :మండల కేంద్రంలో విద్యా వనరుల కేంద్రంలో (ఎల్టా) ఈఎల్‌టీఏ జగిత్యాల వారి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి నుండి వచ్చిన సెలెక్టెడ్ విద్యా ర్థులకు మండల స్థాయి స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను మండల విద్యాధికారి భీమయ్య విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బండి రాజు, కుమారస్వామి, వేణుమాధవ్, మురళి, పురుషోత్తం, నవీన్, తదితర ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగాపూర్ ఎంపీటీసీ కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ- పెగడపల్లి :పెగడపల్లి మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ ఎంపీటీసీ పూసాల శోభ తిరుపతి అత్తమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ సీనియర్ నాయకులు గోలి సురేందర్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణ పనులు పరిశీలన

నవతెలంగాణ- పెగడపల్లి :పెగడపల్లి మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో చేపడుతున్న క్రీడా ప్రాంగణ పనులను ఎంపీడీవో పుల్లయ్య పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడా ప్రాంగణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఆయన సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బిరువా వితరణ

నవతెలంగాణ -మల్యాల :మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొంక వేణు రూ.10వేల విలువ గల బీరువా, ర్యాక్‌ను విరాళంగా అందించారు. గతంలో కొంక వేణు మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2016-17వ విద్యా సంవత్సరంలో ఫుల్ అడిషనల్ చార్జ్ ప్రిన్సిపాల్‌గా పని చేశారు.. ఈయన స్వగ్రామం మల్యాల మండలం లోని పోతారం కాగా సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పొన్నం లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

టీఎన్జీవోల 2023 క్యాలెండర్ ఆవిష్కరణ



టీఎన్జీవోల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రవి నాయకల్, పాల్గొన్న ఉద్యోగులు

నవతెలంగాణ- జగిత్యాల: ఉద్యోగుల నిరంతర కృషి వల్లే జిల్లా అన్ని రంగాలలో ముందు వరుసలో ఉందని, అలాగే ఉద్యోగుల సంక్షేమం కోసం టీఎన్జీవోల సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రవి కొనియాడారు. టీఎన్‌జీవోల 2023 క్యాలెండర్ కలెక్టరేట్‌లో కలెక్టర్ రవి ఆవిష్కరించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోలు జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు అమరేందంరెడ్డి, షాహిద్ బాబు, రవిచంద్ర, రవీందర్, ముదాం రవి, శ్రీనివాస్ స్వామి, రాజేందర్, రవి కుమార్, సుగుణాకర్, మధుకర్, హరి ప్రసాద్, సునిత్, మమత, శైలజ, విజయ్ కుమార్, పూర్ణచందర్, గణేష్, మహేష్, యషస్వి, గంగా భవాని పాల్గొన్నారు.

గ్రామాల్లో 'మామూళ్ల బెల్ట్' షాపులు

- కిరాణా దుకాణాలే అడ్డాలు..

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతున్న వాటిని నియంత్రించే అధికారులే ప్రోత్స హిస్తున్నారని ఆరోపణలు గ్రామాల్లో వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు వాటిని నియంత్రించడం లేదని ప్రజలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం మండలంలోని మూలరాంపూర్, కోమటి కొండాపూర్, ఎర్దండి, గ్రామాలతో పాటు పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన మూడు బొమ్మల మేడిపల్లి, రాజేశ్వరరావు పేట్, తదితర గ్రామాల్లో బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా ఉన్నాయి. ఇదిలా ఉంటే కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపు నిర్వాహలను బెల్టు దుకాణం అమ్మ వద్దని తహసీల్దార్ ఎదుట ఎక్సైజ్ శాఖ అధికారులు బైండోవర్ చేశారు. అయినా కూడా ఆ నిర్వహకులు ఆ బెల్ట్ దుకాణాలను కొనసాగిస్తున్నారు. కోమటి కొండాపూర్ బెల్టు దుకాణంలో మహిళలు మద్యం అమ్ముతున్న అధికారులు చర్యలు తీసు కోకపోవడంలో అంతర్యం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.



అలాగే ఎర్దండి గ్రామంలో గతంలో రెండు బెల్ట్ దుకాణాలు ఉండేవి. దుకాణాల వద్ద వ్యక్తి హత్య జరగడం అందరికీ తెలిసిందే. కానీ అదే గ్రామంలో ఇప్పుడు మూడు బెల్ట్ షాపులు దర్జాగా నడుస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఇదిలా ఉంటే పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన మూడు బొమ్మల మేడిపల్లి గ్రామంలో బెల్టు షాపులు తోపాటు కిరాణం షాపుల్లో మద్యం బాటిళ్ల అమ్ముతున్నారు. గ్రామంలో సుమారు ఏడు దుకాణాల్లో మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

ఇలా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్న అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, గ్రామాల్లో బెల్ట్ దుకాణాల వద్ద ఏదైనా సంఘటన జరిగితేనే అధికారులు కంటి తుడుపు చర్యగా వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న బెల్టు దుకాణాల్లో అధిక ధరల్లో మద్యం అమ్ముతున్న అడిగే నాథుడే కరువయ్యాడని ఆయా గ్రామాల గ్రామస్తులు వాపోతున్నారు. లైసెన్స్ ఉన్న మద్యం షాపుల నుండి నిరంతరం మద్యం షాపులకు బహిరంగంగా తరలిస్తున్న చూసి చూడనట్లు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రాజకీయ నేతల ప్రాద్బలంతోనే..

డివిజన్ పరిధిలో పని చేస్తున్న అధికారులు పారదర్శకంగా కాకుండా "మామూలుగా" పనిచేస్తున్నారనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. నేనేమి చేసిన ఉన్నతాధికారులు పట్టించుకోరని ధీమాలో పని చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవేళ పట్టించుకున్న..రాజకీయ నేతల పలుకుబడితో యధా స్థానంలోకి రావచ్చు అనే ధీమాలో డివిజన్ అధికారులు కొందరు ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది.

రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు ప్రభుత్వం కుట్ర

- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

నవతెలంగాణ- జగిత్యాల

తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.1000 ఎకరాల్లో రైతుల వినియోగ హక్కులపై ఆంక్షలు, యావర్ రోడ్డు విస్తరణను మరిపించేదుకు జోన్ల ఏర్పాటుపై మున్సిపల్ పరిధిలో లేని గ్రామాల్లో జోన్ల ఏర్పాటుపై ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు.మరో కామారెడ్డి కాకుండా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ సభల తీర్మానాలకు అనుగుణంగా చర్యలు చేపడుతామని కలెక్టర్ స్పష్టత ఇవ్వాలన్నారు. గ్రామ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలో లేని గ్రామాల్లో రిక్రియేషన్, ఇండస్ట్రియల్ జోన్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన పై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండి పడ్డారు. నర్సింగాపూర్, తిప్పన్న పేట, కండ్లపల్లి, తిమ్మాపూర్, హస్నాబాద్ లింగంపెట్ గ్రామాల్లో రిక్రియేషన్, ఇండస్ట్రియల్ జోన్ల పేరిట 1000 ఎకరాలు రిజర్వ్ చేయడంతో రైతులు భుములపై వినియోగించుకునే హక్కు కోల్పోవడమే గాకుండా, భూముల విలువలు తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు గిరి నాగ భూషణం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, తాటిపర్తి దేవేందర్ రెడ్డి, బండ శంకర్, రాధా కిషన్, పుప్పాల అశోక్,, ఎన్ ఆర్ఐ సెల్ చాంద్ పాష, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్ బాబు, రఘు వీర్ గౌడ్, మహిపాల్, విజయ్,ముద్దం రాజిరెడ్డి, నక్క మధు, తిరుపతి, మహిపాల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసేది 'నవతెలంగాణ'

- కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్ఐ సతీస్, ప్రెస్‌క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-కోరుట్ల

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి నిజాన్ని నిర్భయంగా రాసేది నవతెలంగాణ దిన పత్రిక అని కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు అన్నారు. శనివారం కోరుట్ల పోలీసు స్టేషన్‌లో నవతెలంగాణ దిన పత్రిక నూతన క్యాలెండర్‌ను సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్ఐ సతీష్, మన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చిలువేరి లక్ష్మిరాజం ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. అనంతరం సీఐ క్యాలెండర్‌లోని చిత్రాలను పరిశీలించి అభినందించారు. ప్రజా సమస్యలు వెలికి తీసి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్‌క్లబ్ సభ్యులు లింగ ఉదయ్, ఉరుమడ్ల శ్రీనివాస్, మిట్టపెల్లి రమణ, చిట్యాల సాయికృష్ణ, అల్లె రాము, ముక్రం, అలీ, హుస్సేన్, శేకర్, మన ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని అవమానించిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ -మెట్‌పల్లి



ఆర్డీవోకు అందజేస్తున్న వినతి పత్రం

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న మల్లికార్జున్‌పై సంఘ్ పరివార్ కార్యకర్తలు బలవంతంగా ఆయనను స్కూల్ నుంచి గుడి వరకు లా కెళ్ళి బొట్టు పెట్టి అవమానించడం పట్ల మెట్‌పల్లి అంబేద్కర్ పార్కులో నిరసన తెలిపారు. అనంతరం జరిగిన సంఘటనను ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో వినోద్‌కుమార్‌కు వినతి పత్రం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దయ్య రాజారాం అడ్వకేట్, బత్తుల లక్ష్మణ్, నీరటి నరేందర్, దయ్య రఘువీర్, కంభ శంకర్, మ్యాకల ఉపేందర్,సోమిడి శ్యామ్, సోమిడి మహేందర్, బత్తుల ప్రమోద్,మ్యాకల శేఖర్, చందు, అనిల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు మల్లికార్జున్‌పై దాడి చేసిన,విధులను ఆటంకం కలిగించిన, పాఠశాలలో చొరబడిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య లు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఇనుపరాడుతో దాడి.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-మల్లాపూర్



పనస శంకర్ మృతదేహం

వ్యక్తిగత కక్ష మనసులో పెట్టుకొని ఇనుపరాడుతో వ్యక్తిపై దాడి చేయగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని వాల్గొండ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పనస శంకర్ (50) అదే గ్రామానికి చెందిన ఇస్లావత్ ప్రభాకర్ మూడు రోజుల కిందట గ్రామపంచాయతీ వద్ద గొడవ జరిగింది. ఇది మనసులో ఉంచుకున్న ప్రభాకర్ శుక్రవారం సాయంత్రం పాత బస్టాండ్ వద్ద పనస శంకర్ టీ తాగుతుండగా వెనక నుండి ఇనుపరాడుతో దాడి చేయగా శంకర్ తలకు తీవ్రంగా గాయ మైంది. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఈ విషయం తెలు సుకున్న ఎస్ఐ నవీన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతుడి కుమారుడు వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాలలో నిర్వహించిన బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జిల్లా ఇన్‌చార్జి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పాలక్ పాల్వాయి హరీష్, అసెంబ్లీ కన్వీనర్ మదన్ మోహన్, బీజేపీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాగల సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కావాతు

నవతెలంగాణ-మెట్‌పల్లి



నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్

మెట్‌పల్లి పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాత్ శనివారం నిర్వహించారు. అనంతరం కీర్తి ఫంక్షన్ హాల్‌లో డీఎస్పీ వంగ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతి నిధులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో వినోద్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్పెషల్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను 1992 స్థాపించారని, ఇండియాలో జరిగే అనేక ఎలక్షన్స్‌లతో పాటు,మత కల్లోలాలు జరిగినప్పుడు, వాటిని అదుపుచేయడానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను ఉపయోగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు, సిఐ.లక్ష్మీనారాయణ, ఎస్సై శ్యామ్‌రాజ్, ఇబ్రహీంపట్నం ఎస్ఐ , పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్టా ఆధ్వర్యంలో ఆంగ్ల ప్రతిభా పోటీలు

నవతెలంగాణ-వెల్గటూర్



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) తెలంగాణ ఆధ్వర్యంలో వెల్గటూర్ మండల స్థాయిలో స్పెల్ విజర్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈపోటీల్లో మండలం లోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను మండల విద్యాధికారి బత్తుల భూమయ్య ప్రారంభించారు. ఈ పోటీల్లో స్టోరీ టెల్లింగ్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్‌లో 9వ తరగతి చదువుతున్న కె. ఆదిత్య మొదటి స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిపల్లిలో 9వ తరగతి చదువుతున్న జి. శృతి రెండో స్థానంలో నిలిచారు. స్పెల్ విజర్డ్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోడిశలపేటలో 9వ తరగతి చదువుతున్న జి . కిషోర్ మొదటి స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిపల్లిలో 9వ తరగతి చదువుతున్న ఎమ్. నవీన్ రెండో స్థానంలో నిలిచారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 22న జగిత్యాలలో జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఎల్టా మండల కన్వీనర్ సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మలత నాగయ్య హరినాథ్ శర్మ, వెంకటేశం, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పట్టణంలో 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- జగిత్యాల కలెక్టర్ రవి గుగులోతు

నవతెలంగాణ-జగిత్యాల

జగిత్యాల పట్టణానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 4500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరై, 90 శాతం నిర్మాణం పూర్తి చేసుకుని రెండు నెలల్లో పంపిణీకి సిద్ధం చేసినట్టు జగిత్యాల కలెక్టర్ రవి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జగిత్యాల పట్టణంలో ఇండ్లు లేకుండా ఉన్న వారికి త్వరలో 4500 ఇండ్లు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా మూడేండ్లుగా ఇండ్లు లేని పేద ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ఇండ్లు లేకుండా దరఖాస్తులు చేసుకొని పేదలు రేపటి వరకు ఈ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో ఇచ్చిన డబులు బెడ్ రూమ్ దరఖాస్తులు పరిగణించనున్నట్టు చెప్పారు. కేవలం మీ సేవా ద్వారా చేసిన దరఖాస్తులు మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణంలో పలు వార్డులలో 47 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల 77 వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులు, 52 మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదిముభారక్ కింద మంజూరైన రూ.52 లక్షల విలువగల చెక్కులను లబ్దిదారులకు ఇంటింటీ వెళ్లి స్వయంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ శనివారం అందజేశారు. ఆయన వెంట కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఉప్పారపు లక్ష్మిరాజంకు ఎమ్మెల్సీ పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

నవతెలంగాణ-జగిత్యాలం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన ఉప్పారపు లక్ష్మిరాజం కుటుంబ సభ్యులను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఉప్పారపూ లక్ష్మిరాజం కుమారుడు రాజు ఇటీవల మృతి చెందాగా చెందగా పరామర్శించి, ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ ఎల్లాల రమేష్ రావు, కౌన్సిలర్ నక్క జీవన్, నాయకులు గిరి, బొల్లి శేఖర్ అనిల్, శివకృష్ణ పాల్గొన్నారు.

ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం



బస్సు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జగిత్యాలం పట్టణంలో స్థానిక కొత్త బస్టాండ్‌లో ఆర్టీసీ సూపర్ లగ్జరీబస్‌ను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రయాణికులు సహకరించి, సంస్థ అబివృద్ధికి కృషి చేయాలని కోరారు. జగిత్యాల కొత్త బస్టాం డ్‌ను కోటి రూపాయల నిధులతో అభివృద్ధి చేసుకున్నామన్నారు.

మంత్రి గంగులకు జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్



పరామర్శిస్తున్న చైర్‌పర్సన్

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర, ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య(85) ఇటీవల మృతి చెందాడు. జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మంత్రి నివాసానికి వెళ్ళి, మల్లయ్య చిత్రపటనికి నివాళులు అర్పించారు. వారి వెంటవెల్గటూర్ మాజీ జెడ్పీటీసీ గంగుల అశోక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్, బండారి నరేందర్, కౌన్సిలర్ తోట మల్లిఖార్జున్, నాయకులు చెట్లపెల్లి సత్యం, కొలగాని సత్యం, బండారి రాజ్‌కుమార్, దిటి అంజన్న, కొలగని శ్రీనివాస్, కొలగని మధు, చిట్ల రమణ, రాజేశం తదితరులు ఉన్నారు.

అభినందన సభ

నవతెలంగాణ-కోరుట్ల



అవార్డు తీసుకుంటున్న ఆర్టీసీ ఉద్యోగి

కార్మికులు ఆర్టీసీని లాభాల బాటలో నడిపించాలని డిపో మేనెజర్ ప్రసన్న లక్ష్మి అన్నారు. కోరుట్ల ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేపట్టిన చాలెంజింగ్ కార్యక్రమాలను ప్రతి ఉద్యోగి స్ఫూర్తిగా తీసు కుని కష్టపడి పని చేయాలన్నారు. అనంతరం ఆదర్శంగా ఉన్న కండక్టర్‌లకు, డ్రైవర్‌లకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులు పరిశీలన

నవతెలంగాణ-వెల్గటూర్



రికార్డులు పరిశీలిస్తున్న డైరెక్టర్

గ్రామంలోని మన ఊరు మన బడి పనులను సకాలంలో పూర్తి చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రాజీవ్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తపేట గ్రామ పాఠశాలను సందర్శించారు. మన ఊరు మన బడి పథకంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆయన వెంట సెక్టరల్ అధికారి దేవేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఈనెల18 నుంచి కంటి వైద్య శిబిరం

- పెగడపల్లి ఎంపీవో మహేందర్

నవతెలంగాణ-పెగడపల్లి



పరిశీలిస్తున్న ఎంపీవో మహేందర్

మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 18 నుంచి 100 రోజుల పాటు కంటి వెలుగు శిబిరం నిర్వహించనున్నట్టు ఎంపీవో మహేందర్ తెలిపారు. పెగడపల్లి మండల పరిధిలోని బతికేపెల్లి, లింగాపూర్, శాలపల్లి, వెంగళాయిపేట, ఏడు మోటలపల్లి గ్రామాల్లో చేపడుతున్న మన ఊరు మనబడి పనులు, క్రీడా ప్రాంగణ పనులను ఎంపీవో శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తాటిపర్తి శోభారాణి, ఇస్లావత్ రవి నాయక్, ఈరెల్లి శంకర్, పంచాయతీ కార్యదర్శులు రజిని కుమార్, తిరుపతి, ప్రేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

డబ్బా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం




పరిశీలిస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు.మెట్‌పల్లి పట్టణంలోని సంఘం నర్సింగ్ హోమ్ వైద్యులు రామచంద్ర రెడ్డి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా బీపీ షుగర్ టెస్టులు చేశారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు కంఠం రమేష్, పుప్పాల నర్సయ్య, యువ నాయకుడు జీవన్, గ్రామ ప్రథమ చికిత్స వైద్యులు సురేష్, శ్రీధర్, నాయకులు బైన మహేష్, నేరెళ్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు

సింగిల్ విండో చైర్మన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఇబ్రహీంపట్నం:



కేక్ కట్ చేస్తున్న చైర్మెన్ రాజన్న

ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ సింగిల్ విండో చైర్మన్ అంకత్ రాజన్న జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. వేములకుర్తి గ్రామానికి చెందిన రాజన్న పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేశెట్టి రాజా రెడ్డి, లింగం, శ్రీనివాస్, దొనికెన రాజేష్, రాధార దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ -మల్యాల

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవిశంకర్‌ను, యువజన సంఘాల అధ్యక్షుడు నల్లపు మల్లేశం, శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సన్మానించారు. గ్రామా ల్లోని ప్రజలకు సేవ భావంతో సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కొక్కుల రఘు బాబు వడ్లకొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ప్రణీత చికిత్సకు రూ.10వేల ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న గౌడ సంఘం నేతలు

నవతెలంగాణ - గోదావరిఖని : గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన గడ్డం సురేష్ కూతురు 8 సంవత్సరాల చిన్నారి ప్రణీత అరుదైన జిబి సిండ్రోమ్ వ్యాధితో బాధ పడుతుంది. ఆమె చికిత్స కోసం తెలంగాణ గౌడ సంఘం రామగుండం కార్పొరేషన్ కమిటీ రూ.10వేల ఆర్థిక సహాయం చేసింది. ఈ మేరకు తెలంగాణ గౌడ సంఘం రామగుండం కార్పొరేషన్ కమిటీ నాయకులు శనివారం ఈ ఆర్థిక సహాయాన్ని చిన్నారికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట రవిగౌడ్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు గడ్డం శ్యామ్‌కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు పల్లెర్ల రమేష్‌గౌడ్, కోశాధికారి గున్నాల శ్రీధర్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి సంతోష్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ - మంథని


పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

హైదరాబాద్ ఆదర్శ నగర్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బీజేపీ మంథని మండల అధ్యక్షుడు వేల్పుల రాజు ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట కందుల శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో భూపాల్‌పల్లి డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, నాయకులు లైశెట్టి రాజు, మంథని రాకేష్, ఇందారపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - మంథని


సమ్మేళన కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆదివారం నిర్వహించే మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సదస్సును విజయవంతం చేయలని శనివారం తెలంగాణ ఎంప్లాయిస్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లిలోని నందన గార్డెన్‌లో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నూకల శంకర్, భోగే చంద్రశేఖర్, ఎరుకల వెంకటి, గువ్వల తిరుపతి, నూకల బానయ్య, జంజర్ల రాజు, ఆర్ల బాపు, ఎరుకల రమేష్, రాధారపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- పద్ధతి ప్రకారం పంటలు సాగుచేస్తేనే ప్రయోజనం
- పంట మార్పిడి విధానాన్ని ప్రతి రైతు పాటించాలే
- పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్
- సీతంపేటలో రైతులకు అవగాహనా సదస్సు


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్


పాల్గొన్న రైతులు, గ్రామస్తులు

నవతెలంగాణ - ముత్తారం

వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారి ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ హాజరై మాట్లాడారు. సమాజంలో మార్పు తీసుకువచ్చే సమావేశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఏదైనా సాధించాలన్నా, అభివృద్ధిలోకి రావాలన్నా ప్రతి అంశాన్ని అవగతం చేసుకోవాలని అన్నారు. ఎంతోమంది శాస్త్రవేత్తలు పంటల సాగు విధానం, ప్రయోజనాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు రావడం అభినందనీయమన్నారు. అనేక విషయాలు, అంశాలపై ప్రయోగాలు చేసి శాస్త్రవేత్తలుగా మారి మన ముంగిట్లోకి వచ్చి పంటలకు మేలు జరిగే విషయాలను చెప్పే క్రమంలో ప్రతి రైతు అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా గ్రామాలను దత్తత తీసుకుని పంటల సాగు విధానంపై రైతుల్లో అవగాహన పెంపొందించడం అభినందనీయమన్నారు. సీతంపేట, ఖమ్మంపల్లి, ముత్తారం మండలాల్లో మిర్చి, పత్తి, అరటి సాగు చేసే రైతులు ఎక్కువగా ఉన్నారని, అయితే రైతులంతా ఒకే పంట సాగు చేయకుండా పంట మార్పిడి విధానం పాటించాలని సూచించారు. రైతులకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతు వేదికలను నిర్మించి రైతులకు అనేక విషయాలపై అవగాహన పెంపొందిస్తుందన్నారు. అదే విధంగా ప్రస్తుతం వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకం చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. వ్యవసాయాన్ని ఒక బిజినెస్‌లా చేయాల్సిన అవసరం ఉందని, ఆ తరహాలో చేస్తే ప్రతి రైతు ఆర్థికాభివృద్ధి సాధిస్తాడని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త శ్రీనివాస్, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జెడ్పీటీసీ చెలుకల స్వర్ణలతఅశోక్, సర్పంచులు పులిపాక నగేష్, నెత్తెట్ల మహేందర్, గాదం స్రవంతి శ్రీనివాస్, రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, వ్యవసాయ శాఖ అధికారులు మురళి, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీకాంత్, ఎంపీటీసీ అల్లం తిరుపతి, ఉపసర్పంచ్ జక్కుల ఓదెలు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లతో ఆర్‌జీ-2 జీఎం సమీక్ష


సమావేశం నిర్వహిస్తున్న జీఎం ఏ.మనోహర్

నవతెలంగాణ - యైటింక్లైన్ కాలనీ

సింగరేణి ఆర్‌జీ-2 ఓసీపీ-3 ఓబీ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లతో ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో ఓసిపి-3 ఓబీ పనులు నిర్వహిస్తున్న సుశీ ఇంఫ్రా, ఆర్వీఆర్ సాయి ప్రణవ్ గుత్తేదారులు రోజుకు 50 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డన్ తొలగించుటకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వార్షిక లక్ష్యాలు సాధించే విధంగా ప్రమాదరహితంగా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అన్నారు. యంత్రాలలో ఉండాల్సిన రక్షణ పరికరాలు సరిగా పనిచేసే విధంగా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి మోహన్‌రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజినీర్ దుర్గాప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం (పర్సనల్) అండ్ అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, గని మేనేజర్ డి.రమేష్ పాల్గొన్నారు.

'ప్రజాదరణ తట్టుకోలేకే బీఎస్పీ అధినేత ఫోన్‌పై నిఘా'

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్


మాట్లాడుతున్న బిఎస్పీ నాయకులు

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ ఫోన్ సంభాషణలను తెలంగాణ ప్రభుత్వం హ్యాక్ చేస్తుందంటూ ఆరోపిస్తూ బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకూరి దర్గయ్య, అసెంబ్లీ మహిళా కన్వీనర్ రామిల్ల శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఎస్పీకి ప్రజాదరణ పెరుగుతోందని తట్టుకోలేకే తమ అధినేత ఫోన్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిఘా పెట్టారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఎస్పీ పెద్దపల్లి అంసెబ్లీ కో కన్వీనర్ కుక్క కమల, మండల కోశాధికారి కాంపెల్లి సాగర్, ఆరెపల్లి జాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ఇన్‌చార్జి సీపీగా బాధ్యతలు స్వీకరించిన వి.సత్యనారాయణ

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం



రామగుండం ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్‌గా కరీంనగర్ పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం సీపీగా పనిచేసిన చంద్రశేఖర్‌రెడ్డి మల్టీ జోన్ 1 ఐజీగా బదిలీ కావడంతో శనివారం ఆయన రిలీవ్ అయి వెళ్లారు. ఈ క్రమంలో కరీంనగర్ సీపీ సత్యనారాయణకు రామగుండం ఇన్‌చార్జి సిపిగా బాధ్యతలు అప్పగించారు.

సర్ చోటు రామ్ అవార్డు తెలంగాణకే గర్వ కారణం

బీఆర్ఎస్ నాయకుడు దేవి లక్ష్మి నరసయ్య

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం

సర్ చోటు రామ్ అవార్డు తెలంగాణకే గర్వ కారణం బిఆర్ఎస్ నాయకుడు దేవి లక్ష్మినరసయ్య హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ దర్శనికుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, తెలంగాణ రాష్ట్రంలో మరుగున పడిపోతున్న వ్యవసాయ రంగంకు పురుడు పోసి... ప్రపంచ దేశాలు గర్వించే స్థాయికి ఎదిగిన కెసిఆర్ కు అఖిల భారత రైతు సంఘం సర్ చోటు రామ్ అవార్డు ఇవ్వడం హర్షనీయమని పేర్కొన్నారు.

హైకోర్ట్ ఆర్డర్ దళితుల విజయం : మద్దెల దినేష్

నవతెలంగాణ - గోదావరిఖని


అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న దినేష్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు అర్హులైన దళితులకు కాకుండా అధికారపార్టీ ప్రజాప్రతినిధులకి వారి అనుచరులకు పథకాన్ని అమలు చేస్తున్నారని, దళితబంధు పథకం అమలు చేసినప్పటి నుండి గోదావరిఖనికి చెందిన మద్దెల దినేష్ పోరాడుతున్నారు. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు జడ్జి కేసు విచారణ జరిపి నియోజవర్గంలో ఎమ్మెల్యే సిఫార్సు లేకుండా జిల్లా కలెక్టర్ నేతృత్వంలోనే దరఖాస్తులు స్వీకరించాలని ఆర్డర్ కాపీ జారీ చేసారని మద్దెల దినేష్ పేర్కొన్నారు. టి జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన శనివారం పాలాభిషేకం చేసి, అనంతరం పూల మాల వేసి ఇది దళితుల విజయం అని వారు అభివర్ణించారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు ఎర్రల రాజయ్య, శనిగరపు చంద్రశేఖర్, చిర్రా మైసయ్య, హర్ష శ్యామ్, రాజ్, శ్రీనివాస్, సురేష్ తదితరులున్నారు.

ఓపెన్ యూనివర్సిటీ సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు 18

నవతెలంగాణ - మంథని

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ 1, 3, 5వ సెమిస్టర్ పరీక్ష ఫీజులు చెల్లించడానికి ఈ నెల18 చివరి తేదీ అని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి తాహిరు హుస్సేన్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.భారత్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు పరీక్షల నోటిఫికేషన్ వెలువడిందన్నారు. విద్యార్థులందరూ నిర్ణీత గడువులోపు పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 11నుండి 17 వరకు, మూడవ సెమిస్టర్ ఫిబ్రవరి 20 నుండి 26 వరకు, ఐదవ సెమిస్టర్ ఫిబ్రవరి 27 నుండి మార్చి 6వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు.

జూలపల్లి తహసీల్దార్‌గా జయశ్రీ

నవతెలంగాణ - జూలపల్లి



జూలపల్లి మండల తహసీల్దార్‌గా బీ.జయశ్రీ శనివారం బాధ్యతలు చేపట్టారు. పెద్దపల్లి కలెక్టరేట్ ఎఫ్ విభాగం నుంచి ఆమె బదిలీపై వచ్చారు. ఆమెకు డిప్యూటీ తహసీల్దార్ అబూబకర్, జూనియర్ అసిస్టెంట్ సదయ్య, రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు.

అంకితభావంతో సమిష్టిగా కృషిచేసినందుకు కృతజ్ఞతలు

మల్టీజోన్ 1 ఐజి ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి

ఘనంగా వీడ్కోలు పలికిన రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది


సన్మానిస్తున్న పోలీసు అధికారులు

నవతెలంగాణ - గోదావరిఖని క్రైం

ప్రజా శాంతి కోసం రాజీపడకుండా తనతో పాటు తన ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతో, అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు హో ం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ పేరుపేరునా మల్టీజోన్ 1 ఐజిగా బదిలీపై వెళ్లిన రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మల్టీజోన్ 1 ఐజిగా బదిలీపై వెళ్లిన ఆయనకు శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో పెద్దపల్లి, మంచిరాల జిల్లాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు ఆయనకు గజమాలతో సన్మానం చేసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 నెలల పాటు రామగుండం కమిషనరేట్‌లో పనిచేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ, లాండ్ ఆర్డర్ సమస్య లేకుండా అదుపులో ఉన్నప్పుడే చాలా పరిశ్రమల ఏర్పాటు చేస్తారని, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని అందరికి ఉపాధి దొరికి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ రూపేష్, మంచిర్యాల డీసీపీ అఖిల్ మహాజన్, బెల్లంపల్లి ఏసీపీ మహేష్, గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్, పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మోహన్, మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, జైపూర్ ఏసీపీ నరేందర్, ట్రాఫిక్ ఏసీపీ బాల్‌రాజ్, ఏసీపీ ఉపేందర్, వెంకటేశ్వర్‌రావు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, మల్లికార్జున్, ఏఓ నాగమణి, సూపరింటెంట్స్, సిసి శ్రవణ్ కుమార్, రెండు జిల్లాల పరిధిలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, సీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన పెద్దపల్లి అదనపు కలెక్టర్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



క్రీడాకారులను అభినందిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గత నెలలో కర్నాటక రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ డాడ్జ్ బాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ శనివారం అభినందించారు. డిసెంబర్ 27 నుంచి 29 వరకు కర్నాటక రాష్ట్రంలోని హసన్ పట్టణంలో స్టేట్ డాడ్జ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ గాయత్రి విద్యా నికేతన్ ఈ టెక్నో స్కూల్లో 8వ తరగతి చదువుతోన్న కున వరూధి, మారం శ్రావ్య, బొజ్జ అక్షర, ఏడవ తరగతి చదువుతోన్న బండి సాత్విక్, పెద్ది వెంకట మాధవ్ ఎంపికై తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలకు ఇక్కడి క్రీడాకారులు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో భారతదేశ జట్టుకు ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ విద్యార్థులు జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో రాణించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులను, కృషి చేసిన పీఈటి స్రవంతిని అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీశ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

మంద కొమరమ్మ కాలనీ వాసులకు పట్టాలు ఇవ్వాలి

హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్

నవతెలంగాణ - గోదావరిఖని


వినతి అందజేస్తున్న కాలనీవాసులు

మంద కొమరమ్మ కాలనీ వాసులకు పట్టాలు ఇవ్వాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. మంద కొమరమ్మ కాలనీ వాసుల న్యాయమైన పోరాటానికి హెచ్ఎంఎస్ అండగా ఉంటుందని, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. గోదావరిఖని జిఎం కాలనీ సమీపంలోని మంద కొమరమ్మ కాలనీ వాసులు శనివారం హెచ్ఎంఎస్ కార్యాలయంలో రియాజ్ అహ్మద్, నాయకులు తోట వేణును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాలనీవాసులు రెంటాల రాధా, కోండ్ర అరుణ, సరోజన, అంజలి అర్చన, నర్సమ్మ సుగుణ, దేవమ్మ, పద్మ సుజాత, సారమ్మ తదితరులున్నారు.

సరళ్ యాప్ తో బూత్ స్థాయిలో బలోపేతం

బిజెపి నియోజకవర్గ పాలక్ శ్రీరాములు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



రూ.5లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చాడని బిజెపి నియోజకవర్గ పాలక్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు అన్నారు. శనివారం రంగంపల్లిలోని సాయి గార్డెన్లో 119 నియోజకవర్గాల బూత్ స్థాయి కమిటీలతో జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బస్సు చార్జీలు, లిక్కర్ చార్జీలు, కరెంటు చార్జీలు, రిజిస్ట్రేషన్ల చార్జీలు పెంచి సామాన్యులకు తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరళ్ యాప్ ద్వారా తెలంగాణలో ప్రజలకు మరింత చేరువ కావడానికి బూత్ స్థాయిలో కార్యకర్తలను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ పిన్నింటి రాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు గొట్టెముక్కుల సురేష్‌రెడ్డి, మీస అర్జున్‌రావు, కానర్ల జనార్దన్‌రెడ్డి, కర్రె సంజీవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలి'

నవతెలంగాణ-గోదావరిఖని : తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ప్రబారి ఆరుముళ్ల పోచం పిలుపునిచ్చారు. బిజెపి రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం బూత్ స్థాయి సమ్మేళన కార్యక్రమాన్ని కార్పొరేషన్ అధ్యక్షుడు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన స్థానిక ఎన్టిపిసిలోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆరుముళ్ల పోచం హాజరై ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బల్మూరి వనిత, అమరేందర్‌రావు, సోమారపు లావణ్య అరుణ్‌కుమార్, శివాజీ, క్యాతం వెంకట రమణ, పెద్దపల్లి రవీందర్, రాచకొండ కోటేశ్వర్లు, తదితరులున్నారు.

హమాలీ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - గోదావరిఖని : వీరాంజనేయ హమాలి కార్మిక సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సంఘం గౌరవ అధ్యక్షుడు శనివారం స్థానిక లక్ష్మీ నగర్‌లో ఆవిష్కరించారు. అనంతరం హమాలీ కార్మికులకు, సంఘటిత, అసంఘటిత కార్మికులకు క్యాలెండర్లను పంపిణీ చేశారు.

బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ - జూలపల్లి

జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామానికి చెందిన గాజుల లచ్చవ్వ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఆమె కొడుకు శ్రీకాంత్ స్నేహితులు బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెంట సుమన్, తోట సాయి, గసికంటి ప్రవీణ్, కొరుకంటి కృష్ణ, లక్ష్మణ్, గసికంటి సాయి, వంశీ, కిరణ్ కొట్టే ఉన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ - పెద్దపల్లి : స్వాతంత్ర్య సమరయోధుల సంఘం భవనం నిర్మించాలని, అవసరమైన స్థలం కేటాయించాలని శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతంలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కేటాయించిన స్థలం వివరాలు ఎమ్మెల్యేకు తెలిపారు. సమరయోధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమర యోధుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తానిపర్తి కాంతారావు, ఎర్రబెల్లి రంగారావు, సమర యోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలసాని వెంకటేశం, కోల వేంకటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు మద్దిరాల గోపీకృష్ణ, గట్టేపల్లి సంపత్, ఉదయ్ కుమార్, వీరేశ్వర్‌రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి వరం

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ - ఓదెల : నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి వరం లాంటిందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఓదెల ఎంపీడీవో సమావేశ మందిరంలో శనివారం 56 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, పిఏసిఎస్ చైర్మెన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కావటి రాజు యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

నవతెలంగాణ - జూలపల్లి : జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామంలో యూత్ సభ్యుల కోరిక మేరకు జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జెట్టి సతీష్, నాయకులు గుమ్మడి స్వామి, బొల్లంతయ్య, జెట్టి రాజయ్య, కనకట్ల సత్తయ్య, వేల్పుల గట్టయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు



నవతెలంగాణ - గోదావరిఖని : గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థినులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజులశ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రామక్రిష్ణ, ఎస్.రాజిరెడ్డి, పి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై జిఎంను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ - గోదావరిఖని : రామగుండం కార్పొరేషన్ 12వ డివిజన్‌లో అభివృద్ధి పనులపై ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణను కార్పొరేటర్ బొడ్డు రజితరవీందర్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా 5 ఇంక్లయిన్ ఏరియాలో సింగరేణి ద్వారా ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణం, బస్ స్టాఫ్, సీనియర్ సిటిజన్ హాల్, ప్లాంటేషన్‌కు సంబంధించిన పలు అభివద్ధి పనులను చేపట్టాలని జీఎంను కోరగా సానుకూలంగా స్పందించి అధికారుల కమిటీ బృందం ద్వారా వారు సూచించిన నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జీఎం ఆదేశాల మేరకు ఎన్విరాన్ మెంట్, పర్సనల్, ఫారెస్ట్ అధికారుల బృందం ద్వారా స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్, ఇన్‌చార్జి సెక్యూరిటీ అధికారి ఆంజనేయప్రసాద్, పర్సనల్ డిజిఎం సిహెచ్.లక్ష్మినారాయణ, ఫారెస్ట్ అధికారి అభిలాష్, డివైఎస్‌సి వసంత్ కుమార్, యుగేందర్‌రెడ్డి తదితరులున్నారు.

డ్వాక్రా మహిళా పొదుపు సంఘాల వడ్డీని వెంటనే అందించాలి


మాట్లాడుతున్న ఐద్వాజిల్లా కార్యదర్శి జవ్వాజి విమల

నవతెలంగాణ - సిరిసిల్ల : ప్రభుత్వం నుండి రావాల్సిన వడ్డీ, అభయ హస్తం డబ్బులను వెంటనే డ్వాక్రా సంఘాలకు అందించాలి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సిరిసిల్ల జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సూరం పద్మ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి మహిళా సంఘాలకు సంబంధించిన పొదుపు డబ్బులు, రావాల్సిన వడ్డీ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. ప్రతి మీటింగ్‌లో ప్రజాప్రతినిధులు గొప్పలుగా చెప్పుకుంటున్నారని, ఆచరణలో మహిళల పట్ల ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. 8సంవత్సరాల నుండి మహిళలకు రావాల్సిన వడ్డీ డబ్బులు ఇవ్వకుండా ఏదో కారణం చెబుతూ దాటవేసే ధోరణి కొనసాగించడం సరికాదన్నారు. వడ్డీ డబ్బులను బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని, అభయ హస్తం డబ్బులు సైతం అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఇప్పనపెల్లి సత్యవ్వ, బాసని పుష్పలత, బింగి వజ్రవ్వ, నరసవ్వ, జడల లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుతుంది

డీవైఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న యువజన, విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల : నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడుతుందని డీవైఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ అన్నారు. ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని శనివారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ నోటిఫికేషన్లలో ప్రభుత్వం, నోటిఫికేషన్ బోర్డు అనుసరించే విధానాల వల్ల అనేకమంది నిరుద్యోగులు నష్టపోతున్నారని ఆవేదన చెందారు. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా లాంగ్ జంప్ 4 మీటర్లు పెట్టి అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా తీసుకొచ్చిన కఠినమైన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలో ఉన్న ఈవెంట్స్‌లను పూర్తిగా మార్చేయడం వల్ల రాష్ట్రంలో నలుగురు నిరుద్యోగులు పరుగు పందెంలో మృతిచెందారని తెలిపారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని, హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అంగురి రంజిత్, ఐద్వా జిల్లా నాయకులు విమల, పద్మ, సీఐటీయూ నాయకుడు రాజశేఖర్, ఏఐటీయూసీ నాయకుడు కడారి రాములు, భీమ్ ఆర్మీ నాయకుడు ప్రవీణ్, విద్యార్థి నాయకులు కూర్ర రాకేష్, పోకల సాయి కుమార్, జలపల్లి మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సిరిసిల్ల జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి


దివ్యాంగులకు పరికరాలను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ - కోనారావుపేట : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని సిరిసిల్ల జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు, వికలాంగులకు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు మండలంలో 1500 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు 13కోట్ల 18లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్టు చెప్పారు. మండలంలోని 78మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, డీడబ్ల్యూఓ లక్ష్మిరాజం, వైస్ ఎంపీపీ సుమలతశ్రీనివాస్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ రామకృష్ణ, ప్యాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య, సంకినేని రామ్మోహనరావు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పర్శరాములు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, సిడీపీఓ ఎల్లయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తీన్‌తార్ పీసీ వస్త్ర పవర్లూమ్ కార్మికులకు కూలి పెంచాలి

పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్


మాట్లాడుతున్న పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్

నవతెలంగాణ - సిరిసిల్ల

తీన్‌తార్ పీసీ ప్రభుత్వ వస్త్ర పవర్లూమ్ కార్మికులకు కూలి పెంచాలని పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ అన్నారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సిరిసిల్లలో అనేక రకాలుగా ప్రభుత్వానికి అవసరమయ్యే వస్త్రాన్ని ఉత్పత్తి చేయిస్తుందన్నారు. కాని ఒక్క బతుకమ్మ చీరల కార్మికుల కూలి మాత్రమే అధికారికంగా ప్రభుత్వం ప్రకటిస్తూ వస్తుందని తెలిపారు. మిగతా కేసీఆర్ కిట్టు వోనీ, రంజాన్ పీసీ లాంటి తక్కువ మీటర్లు ఉత్పత్తి చేయించే, ప్రభుత్వ వస్త్రాల ఉత్పత్తి కార్మికుల, ఆసాముల కూలి నిర్ణయించకపోవడం సరికాదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంగా కార్మికులు తీవ్రంగా శ్రమ దోపిడీకి గురవుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నడుస్తున్న ప్రభుత్వ ఆర్డర్ తీన్‌తార్ పీసీ వస్త్రాన్ని ఉత్పత్తి చేయాలంటే కార్మికునికి తీవ్రంగా పనిభారం పడుతుందన్నారు. నెలరోజుల నుండి ఉత్పత్తి ప్రారంభించిన కూడా కార్మికుల శ్రమకు తగ్గట్టు ప్రభుత్వం కూలి నిర్ణయం చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై పది రోజుల క్రితమే జౌళి శాఖ ఏడీ, యజమానులకు వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు. అయినా ఇప్పటివరకు అధికారులు, యజమాల నుండి కార్మికుల కూలి పెంపుపై సమాచారం లేదన్నారు. సోమవారం నుండి తీన్‌తార్ పీసీ ప్రభుత్వ ఆర్డర్ వస్త్రాన్ని కార్మికులు ఉత్పత్తి నిలుపుదల చేయాలని, కూలి పెంచిన తర్వాతనే ఉత్పత్తి ప్రారంభించాలి కోరారు. సమావేశంలో పవర్లూమ్ కార్మికుల సంఘం జిల్లా నాయకులు గుండు రమేష్, ఎలిగేటి రాజశేఖర్, శ్రీపతి ముని, సబ్బని చంద్రకాంత్, గడ్డం రాజశేఖర్, అరుకాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సైజింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ - సిరిసిల్ల



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న సైజింగ్ కార్మికులు

సైజింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర నాయకుడు సోమిశెట్టి దశరథం అన్నారు. శనివారం సైజింగ్ కార్మికుల కూలి పెంచాలంటూ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ 15రోజుల నుండి తహసీల్దార్, ఆర్‌డీఓ, కలెక్టర్, టెక్స్‌టైల్, పవర్ లూం అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి ప్రవీణ్, డైయింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదన్నారు. యజమానులు స్పందించని పక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బి.శ్రీనివాస్, శ్రీధర్, తిరుపతి, రాజు, ఎల్లయ్య, ఈశ్వర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అస్వస్థతకు ఎంఈఓ పూర్తి బాధ్యత వహించాలి

గొల్లపల్లి గ్రామస్తుల నిరసన

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట


విద్యాధికారులను నిలదిస్తున్న గ్రామస్తులు

విద్యావ్యవస్థకు రాష్ట్రంలో మంచి పేరును పొంది, జాతీయ అవార్డులు కూడా అందుకున్న ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి మంకు రాజయ్య మృతితో విద్యాశాఖను అధికారులు పట్టించుకోవడం లేదని గొల్లపల్లి గ్రామస్తులు శనివారం జిల్లా విద్యాధికారి ముందు మండల విద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో చేతి బోరు నీటితో వంటలు చేయగా ఆ నీరు కలుషితంగా ఉండడంతో మధ్యాహ్న భోజన అనంతరం విద్యార్థులు వాంతులు చేసుకొని అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ పాఠశాలను శనివారం జిల్లా విద్యాధికారి రాధకిషన్ పరిశీలించారు. వెంటవచ్చిన మండల విద్యాధికారి రఘుపతిని గ్రామస్తులు మీరు మా మండల అధికారి అని ఎవ్వరికి తెలియదు మీ నిర్లక్ష్యం వల్లనే విద్యా వ్యవస్థ కుంటుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంకు రాజయ్య ఎంఈఓగా ఉన్నప్పుడు మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతోమేలు జరిగిందని గుర్తుచేశారు. మండల, జిల్లా విద్యాధికారులు విధులను సంక్రమంగా నిర్వహించి మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని పాశం దేవారెడ్డి, రజిత్ కుమార్, పెంజర్ల దేవయ్య జిల్లా విద్యాధికారిని కోరారు.

రెవెన్యూ భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్


పట్టాల ప్రొసిడింగ్ కాపిలను అందిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

రెవెన్యూ భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో శనివారం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ ఆవరణలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, వాటి షరిష్కారానికి తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. సదస్సులో 52 దరఖాస్తులు స్వీకరించగా అందులో 16 దరఖాస్తులకు అప్పటికప్పుడే పరిశీలించి లబ్దిదారులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించడానికి ప్రొసిడింగ్ కాపి అందించామన్నారు. పాసు పుస్తకాలు పోస్టులో లబ్దిదారుల ఇంటికి వస్తాయన్నారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించారు. కంపోస్ట్ షెడ్‌లో నిల్వ ఉంచిన తడి చెత్త, పొడి చెత్త వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇంటి వద్దనే తప్పనిసరిగా తడి, పొడి చెత్తలను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కి ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మన ఊరు - మన బడి కార్యక్రమంలో చేపడుతున్న మౌలిక వసతుల కల్పన, సదుపాయాల తీరును పరిశీలించారు. కిచెన్ షెడ్ పూర్తయిందని, అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు, టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసేలా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జయంత్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ - వేములవాడ రూరల్


అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో పవన్ కుమార్

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో శనివారం ఆర్డీవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఫిర్యాదుదారుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరణ, ధరణిలో మాడ్యూలులో ఎలా దరఖాస్తు చేయాలి, వాటి పరిష్కారానికి ఏమి చేయాలనే పలు రకాల అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ భూ సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. వాటిపై ఏ మాడ్యూల్ అప్లై చేయాలి ప్రజలు అడిగిన సందేహాలు అనేక విషయాలపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ తహసీల్దార్ ఎన్.శ్రీనివాస్, కలెక్టరేట్ డి విభాగం సూపరింటెండెంట్ రామ్‌రెడ్డి, సర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుమల బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ తలారి మంజులసురేష్, మాజీ ఎంపిటిసి గోస్కుల రవి, తదితరులు పాల్గొన్నారు.

నీరు లేక ఎండిపోతున్న మొక్కలు



నవతెలంగాణ - బోయినిపల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం అధికారుల నిర్లక్ష్యంతో లక్ష్యాన్ని చేరడం లేదని విమర్శలు వస్తున్నాయి. మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా నాటిన మొక్కలు నీరు ఇలా ఎండిపోతున్నాయి. అధికారులు చర్యలు తీసుకొని ఎండిపోయిన మొక్కలకు నీరు పోయాలని స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


క్రీడాకారులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నవతెలంగాణ - వేములవాడ రూరల్

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వేదికగా ఈ నెల 5, 6 తేదీల్లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాలిటెక్నిక్ కళాశాల క్రీడా పోటీలలో ఖోఖోతోపాటు సిహెచ్.అజయ్ అథ్లెటిక్స్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించగా, టి.వివేక్ డిస్క్‌త్రోలో పవన్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వాలీబాల్ లో విద్యార్థినిలు రన్నరప్‌గా, చెస్‌లో అభిరామ్, ఆశ్రిత రన్నరప్‌గా నిలిచారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్, శాఖాధిపతులు శ్రీదేవి, రవికుమార్, ప్రభాకరాచారి, సయ్యద్ షహబాష్, కృష్ణమనోహర్, నరసింహతోపాటు అధ్యాపకులు అభినందించారు.

జాతర ఏర్పాట్లపై సమావేశం



నవతెలంగాణ - కొనరావుపేట : మండలంలోని మామిడిపల్లి గ్రామ శ్రీ సీతారామస్వామి ఆలయంలో మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లపై శనివారం ఎంపీపీ చంద్రయ్యగౌడ్, తహసీల్దార్ నరేందర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాజన్న ఆలయ ఏఈఓ శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ కోక్కుల భారతి, ఏఈఓ శ్రీనివాస్, సూపరిండెంట్, శ్రీరాములు,ఆలయ ఇన్చార్జి నరేందర్, ఏవో రామేశ్వర్, ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, అర్చకులు తిరునహరి కృష్ణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ1-లో మంచినీటి సమస్య పరిష్కరించండి

జీఎంకు టిబిజికెఎస్ నేతల వినతి


వినతి అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ - గోదావరిఖని : సింగరేణి ఆర్జీ 1 డివిజన్‌లోని సింగరేణి కాలనీలకు కార్మిక కుటుంబాలకు మంచి నీటి శుద్ధ జలాల సరఫరాలో కొద్ది రోజులుగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్య పరిష్కరించాలని శనివారం గుర్తింపు సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు గంద్ర దామోదర్‌రావు నేతృత్వంలో జీఎం కల్వల నారాయణకు వినతిపత్రం అందజేశారు. మంచినీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయంపై జీఎం స్పందిస్తూ అందుకు గల కారణాలపై అధికారులతో మాట్లాడుతున్నామని, త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని, సింగరేణి కాలనీలకు మంచినీటి ట్యాంకర్ల ద్వారా అలాగే ఆర్ఓ ప్లాంట్ల ద్వారా నీటిని అందజేస్తామని, ఫైలెట్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకుపై అధికారులు యాజమాన్యంతో మాట్లాడి త్వరితగతిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిజిఎం సివిల్ నవీన్ కుమార్‌తో పాటుజి ఎం కమిటీ సభ్యులు పుట్ట రమేష్, వడ్డేపల్లి శంకర్, జనగామ శ్రీనివాస్‌గౌడ్, మండ రమేష్, దూట శేషగిరి ఉన్నారు.

టీఆర్‌టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - సిరిసిల్ల : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) క్యాలెండర్ ను పట్టణంలో సిరిసిల్ల జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మీస రవి, గుగులోతు రమేష్, చింతపల్లి వెంకటేశ్వరరావు, ఆసాని అనిల్, మహేశుని లక్ష్మీనారాయణ, పోతుగంటి రమేష్, లక్కే లక్ష్మీరాజ్యం, ఓరగంటి భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

'ఎంజీఎం సాధించడంలో బిఎంఎస్ క్రియాశీలక పాత్ర'

నవతెలంగాణ - గోదావరిఖని : బొగ్గు గని కార్మికులకు జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందంలో మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ (ఎంజీఎం) 19 శాతం సాధించడంలో బిఎంఎస్ క్రియాశీలక పాత్ర పోషించిందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. శనివారం ఓసిపి 5 గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కుల సాధనలో ఎల్లప్పుడూ బిఎంఎస్ ముందుండి పోరాడుతుందని అన్నారు. సమస్యలతో రామగుండం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా బస్తి బాట పెట్టకుండా.. ఎమ్మెల్యే బాయి బాట పెట్టడం హాస్యాస్పదమని అన్నారు. యూనియన్ పిట్ కార్యదర్శి పల్లె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, సాయవేణి, సతీష్, సిహెచ్ కెఎం రాజు, మేడ రామ్మూర్తి, తాట్ల లక్ష్మయ్య, మాదాసి రవీందర్, గాజుల వెంకటస్వామి, శ్రీమన్నారాయణ, నీలం శ్రీనివాస్, పోరాండ్ల వెంకటేశం, ఎల్లావుల కోటయ్య, కాజీపేట ఉపేందర్, వంగల తిరుపతి, మనోహర్రావు, సార్ల తిరుపతి, మహాత్మా లింగయ్య, ఎడ్ల వెంకటరెడ్డి తదితరులున్నారు.

ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ - ఇల్లంతకుంట


ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మండలంలోని అనంతగిరి గ్రామంలో ఆదివారం జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ ఏర్పాట్లను మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం పరిశీలించారు. బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన జెడ్పీ వైస్ చైర్మన్ వేణు, ఎంపీపీ ఊట్కూరు రమణారెడ్డి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వారివెంట నాయకులు రవీందర్‌రెడ్డి, సత్తిరెడ్డి, కేతిరెడ్డి నర్సింహారెడ్డి, బాలకిషన్, సూర్య ఉన్నారు.

బోయినిపల్లిలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ - బోయినిపల్లి



బోయినిపల్లి ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో మండలంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న 12 వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. నెంబర్ ప్లేట్లు కనపడే విధంగా రాయించి పెండింగ్ చలన్లు కట్టించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. స్పెషల్ డ్రైవ్ ఇలాగే కొనసాగుతుందని తెలిపారు.

మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ - సిరిసిల్ల : తెలంగాణలోని 1962 పశుసంచార వైద్యశాల మొబైల్ అంబులెన్స్‌లలో డాక్టర్, పెరవిట్‌గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు గ్రీన్ ఈఎంఆరై హెల్త్ సర్వీసెస్ 108, 1962, 102 సిరిసిల్ల జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సలీం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని ఈ నెల 10, 11న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3గంటలలోగా హైదరాబాద్‌లోని గుండ్లపోచమ్‌పల్లిలో హాజరుకావాలని పేర్కొన్నారు. వివరాలకు 7995061581 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

బీజేపీ గెలుపు కోసం కృషిచేయాలి


రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునిల్ రెడ్డి



నవతెలంగాణ - మంథని : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బూత్ సభ్యులతోపాటు కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గలలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీ సమ్మేళనంలో భాగంగా మంథని ఎస్ఎల్‌బి గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, మండలాల ఇన్‌చార్జులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

సంపు నిర్మాణానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ - గోదావరిఖని


ఫొటో.7జిడికె9 : వినతి అందజేస్తున్న కార్పొరేటర్

మంచినీటి సరఫరాకు సంపు నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు రామగుండం కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ శనివారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో వినతిపత్రం ఇచ్చారు. 20వ డివిజన్ రైల్వేస్టేషన్ ఏరియా భరత్ నగర్, ఎస్టి కాలనీ ప్రజలు గత దశాబ్దాల కాలంగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్య పరిష్కారం కోసం 8లక్షల రూపాయలతో సంపు నిర్మాణానికి నిధులు కేటాయించారన్నారు. కానీ సంపు నిర్మాణం లేదా బుస్టర్ పంపు ఏర్పాటుకు స్థలం లభించలేదని, కనుక సంపు లేదా బుస్టర్ పంపుల ఏర్పాటుకు స్థలం కేటాయంచాలని కలెక్టర్‌ను కోరినట్లు, దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్‌కు స్థల పరిశీలన చేయాలని చెప్పారన్నారు.

కాంగ్రెస్ నాయకుడు బయ్యు శంకర్‌కు నివాళి

నవతెలంగాణ - మంథని : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గౌతమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బయ్యు శంకర్ దశదిన కర్మ సందర్భంగా మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంథని మండల అధ్యక్షుడు సెగ్గెం రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రి రమసురేష్‌రెడ్డి, నాయకులు మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, భండారి ప్రసాద్, ముస్కుల సురేందర్‌రెడ్డి, రామ్ రాజశేఖర్, బూడిద శంకర్, పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ పంపిణీ

నవతెలంగాణ - మంథని : మంథని డివిజన్‌లోని రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన రాగుల సతీష్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్నాడు. ఆయన వైద్యానికి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1,25,000 ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు.

బస్టాండులో మొక్కల పెంపకం

నవతెలంగాణ - మంథని



మంథని బస్టాండ్ ఆవరణలో గట్టు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం కంట్రోలర్ కేకే రెడ్డి వివిధ రకాల పూల మొక్కలను నాటారు. బస్టాండ్ ఆవరణలో నాటిన మొక్కల పెంపకంపై వాటిని సంరక్షిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌టీసీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. Javvaji Raju, S/o. Mallaiah, approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e.All that the house bearing No.2-102/1, having its plinth area 769.40 Sq.feet, A.C.C. Road, admeasuring 356.37 Sq.yards or 297.97 Sq.mtrs, Situated at Sirsed Village. Ellanthakunta Mandal, Karimnagar District and Bounded as follows:-
NORTH : G.P. Road, SOUTH : House of Aleti Maisaiah, EAST : House of Javaji Sambaiah, WEST : G.P.Road
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039 Cell : 9948104019

SUMMONS
IN THE COURT OF THE HONOURABLE I-ADDL. JUNIOR CIVILJUDGE AT GODAVARIKHANI
O. S. No. 20 OF 2021

Between:
KANAKAM PUSHPALATHA & OTHERS, ... Plaintiffs
//And//
KANAKAM SHRUTHI & OTHERS, ... Defendants

To
WHOM SO EVER IT MAY CONCERN

Whereas the above named Plaintiffs have filed a suitfor Declaration of their status as they are the Class-I Legal heirs of deceased KANAKAM CHANDRAIAH who died on 28/07/2020.

If anybody is having any interest in this suit are hereby to summoned appear before this court **on 27/01/2023 at 10.30 AM** in person or through a pleader to give reply in the above suit, failing which the suit will be decided as per law.

// BY ORDER OF THE COURT//
Sd/-.
SIRIGA SANJAY KUMAR,
ADVOCATE,
19-1-103/4,
Markandeya Colony,
Godavarikhani- 505209
Cell No.9849161321
Counsel for the Plaintiffs




మహిళా పోరాటాలు మరింత పెరగాలి

ఐద్వా మహాసభలో నాయకుల పిలుపు

ఐద్వా ఏర్పడి 40 ఏండ్లు అవుతున్నది. 75 ఏండ్ల స్వాతంత్ర్యం, 40 ఏండ్ల మన ఉనికిని గుర్తు చేసుకుంటూ ఈ మహాసభలు జరుపుకుంటున్నాం. బీజేపీ వచ్చిన తర్వాత మతం పేరుతో దాడులు పెరిగాయి. వారి అధికారాన్ని కాపాడుకోవడం కోసం చరిత్రను సైతం వక్రీకరిస్తున్నారు. ప్రజలను తమ మాటలతో మతం మత్తులో ముంచేస్తున్నారు. ముస్లింల పట్ల వ్యతిరేకత పెంచుతున్నారు. మరోపక్క ప్రజలపై ఆర్థిక భారం పెరిగింది. అయితే దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో మాత్రం మోడీకి వ్యతిరేకంగా మహిళలు ఎక్కువ శాతం ఓట్లు వేశారు. ఇందులో ఐద్వా పాత్ర కీలకం.

తిరువనంతపురం, ఎం.సి.జోసెఫిన్ నగర్ నుంచి సలీమ



తిరువనంతపురంలో జరుగుతున్న ఐద్వా 13వ జాతీయ మహాసభలు రెండో రోజు (శనివారం) ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగాయి. సెషన్ ప్రారంభానికి ముందు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ స్థానిక భాషలో ఉద్యమ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ప్రతినిధులను ఉత్సాహపరిచారు. అనంతరం జాతీయ కార్యదర్శి ప్రవేశ పెట్టిన జాతీయ, అంతర్జాతీయ రాజకీయ రిపోర్టుపై వివిధ రాష్ట్రాల ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె నాగలక్ష్మి, రత్నమాల, ఆంధ్రప్రదేశ్ నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు సి.హెచ్.రమణి, రాష్ట్ర కమిటీ సభ్యులు సాయిలక్ష్మీ చర్చల్లో పాల్గొన్నారు.

అలరించిన ఎగ్జిబిషన్

మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ అలరిస్తున్నది. అందులో స్ఫూర్తిదాయక మహిళల చిత్రపటా లతో పాటు, చట్టాలు అవి ప్రారంభ మైన సంవత్సరాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రతి నిధుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నది.

సామ్రాజ్యవాదంపై వ్యతిరేకత పెరుగుతోంది : మరియం ధావలె

కరోన సమయంలో 11 కోట్ల 40 లక్షల మంది ప్రజలు ఉపాధిని కోల్పోయారు. అందులో మహిళల సంఖ్య చాలా ఎక్కువ. ఇటీవల కాలంలో పాలస్తీనా, ఇజ్రాయెల్, ఇరాన్ వంటి దేశాల్లోనూ మహిళలు పితృస్వామ్య వ్యవస్థపై పోరాటం చేయడం గొప్ప విషయం. ము ఖ్యంగా ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా పోరాడారు. అలాగే లాటిన్ అమెరికా దేశాలైన వెనుజులా, చిలీ, బ్రెజిల్, బొలీవియా దేశాల్లో వామపక్షాలు అధికారం లోకి వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా సామ్రా జ్యవాదం పట్ల వ్యతిరేకత ఎక్కువయిందని దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చని ధావలె తెలిపారు. రాజకీయ నివేదికపై 35 మంది చర్చల్లో పాల్గొన్నారు.



హిజాబ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహిళలకు అభినందనలు...

ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆ దేశ మహిళలకు అభినం దనలు. అలాగే లాటిన్ అమెరికా దేశాల్లో వామ పక్షాలు అధికారంలోకి రావటం మనకెంతో స్ఫూర్తి దాయకం. నిత్యావసరాల ధరలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. మహిళలపై దీని ప్రభావం తీవ్రంగా పడుతున్నది. తినటానికి తిండి కూడా దొరక్క ఇబ్బంది పడుతున్నారు. యూరోపియన్ దేశాల్లో ఆర్థిక సంక్షోభం పెరగ డంతో ఐటీ ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. దీని ప్రభావం మన దేశంపై కూడా పడింది. తెలంగాణలో డ్రగ్స్ మాఫియా వల్ల మాదకద్రవ్యాల వినియోగం బాగా పెరి గింది. దాంతో మహిళలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయి. వీటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

– నాగలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు

మరింతగా ఉద్యమించాలి

ఐద్వా ఏర్పడి 40 ఏండ్లు అవుతున్నది. 75 ఏండ్ల స్వాతం త్ర్యం, 40 ఏండ్ల మన ఉనికిని గుర్తు చేసుకుంటూ ఈ మహా సభలు జరుపుకుంటున్నాం. బీజేపీ వచ్చిన తర్వాత మతం పేరుతో దాడులు పెరిగాయి. వారి అధికారాన్ని కాపాడు కోవడం కోసం చరిత్రను సైతం వక్రీకరిస్తు న్నారు. ప్రజలను తమ మాటలతో మతం మత్తులో ముంచే స్తున్నారు. ముస్లింల పట్ల వ్యతిరేకత పెంచు తున్నారు. మరోపక్క ప్రజలపై ఆర్థిక భారం పెరిగింది. అయితే దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో మాత్రం మోడీకి వ్యతిరేకంగా మహిళలు ఎక్కువ శాతం ఓట్లు వేశారు. ఇందులో ఐద్వా పాత్ర కీలకం. అలాగే కరోనా సమయంలో పేదలందరికీ 10 కేజీల బియ్యం ఇవ్వాలని మనం డిమాండ్ చేశాం. అయితే కేంద్రం 5 కేజీలు మాత్రమే ఇచ్చింది. అది కూడా అందరికీ దక్కలేదు. ఒడిశా వంటి రాష్ట్రంలో ఒక్కపూట మాత్రమే తింటున్నారు. మధ్యాహ్న భోజన పథకం సరిగా అమలు కావడంలేదు. అలాగే బాల్య వివాహాలకు, మనువాదానికి వ్యతిరేకంగా మన పోరాటాలు మరింత తీవ్రతరం కావాలి. అలాగే అందరిలాగే మహిళలకు కూడా నచ్చినట్టు జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. కానీ బీజేపీ ప్రభుత్వం మన హక్కును కాలరాస్తున్నది. ఈ సమస్యలన్నింటిపై ఈ మహాసభల్లో చర్చించి మన భవిష్యత్ ఉద్యమాలు రూపొందించుకోవాలి. ముఖ్యంగా కులదురహంకార హత్యలు, గృహహింసపైన, యువతులపై జరుగుతున్న లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాడాలి.

అమ్మాయిలపై దాడులు పెరిగాయి

బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమ్మాయిలకు, మహిళలకు రక్షణ కరువైంది. దేశవ్యాప్తంగా దాడులు, లైంగిక వేధింపులు పెరిగాయి. తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు మనం ఎన్నో చూస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నూతన విద్యా విధానాన్ని మనం ఒకసారి పరిశీలిస్తే తెలుస్తుంది. అమ్మాయిలను విద్యకు దూరం చేసే ఓ ప్రణా ళికను మోడీ ప్రభుత్వం రూపొందించింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఐద్వా, ఎస్ఎఫ్ఐ కలిసి పనిచేయాల్సిన అవసరం చాలా వుంది.

– మయూక్ బిశ్వాస్, ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి

వామపక్ష , పెట్టుబడి దారి దేశాల మధ్య తేడా కరోనా సమయంలో ప్రపంచానికి స్పష్టంగా అర్థమయింది : సాయిలక్ష్మీ, ఐద్వా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు

కోవిడ్ సమయంలో తాము అగ్ర స్థానంలో ఉన్నామని చెప్పుకునే దేశాలు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాయి. తమ దేశ ప్రజలకు సరైన వైద్యం అందించడంలో వెనకబడ్డాయి. వామపక్ష దేశాలు మాత్రం దానికి భిన్నంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాయి. వామపక్ష దేశాలకు, పెట్టుబడి దారి దేశాలకు మధ్య వున్న తేడా కరోనా సమయంలో ప్రపంచానికి స్పష్టంగా అర్థమయింది.

ఉక్కు పరిశ్రమ అమ్మకాన్ని అడ్డుకున్న ఐద్వా : సి.హెచ్.రమణి, ఐద్వా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు

కోవిడ్ సమయంలో దేశంలో మహిళలపై హింస విపరీతంగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో స్టీల్ ప్లాంట్ అమ్మకం పెద్ద సమస్యగా వుంది. దీనివల్ల వేల కుటుంబాలు రోడ్డున పడుతాయి. అందుకే ఉక్కు పరిశ్రమ అమ్మకాన్ని ఐద్వా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

పోరాటాల్లో మహిళల పాత్ర పెరిగింది : విజూ కృష్ణన్, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి

2014లో మోడీ అధికారంలోకి రాకముందు ఎన్నో చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. మహిళలకు రక్షణ కల్పిస్తామన్నారు. కాని ఇప్పటి పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. దాడులు మరింత పెరిగాయి. మహిళలకు రక్షణ కరువయింది. అలాగే వ్యవసాయంలో మహిళల శ్రమ ఎక్కువ శాతంలో వుంది. వీరి శ్రమకు గుర్తింపు లేదు. అసలు మహిళలను రైతులుగానే గుర్తించడం లేదు. అందుకే భూమికి జాయింట్ పట్టాలు ఇవ్వాలని మనం డిమాండ్ చేస్తున్నాం. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 4 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరిలో మహిళలు కూడా ఉన్నారు. మరో పక్క మహిళలు ఉద్యమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. మొన్నటి రైతు పోరాటమే దీనికి నిదర్శనం. రాబోయే రోజులో ఈ సంఖ్య మరింత పెరగాలి. భవిష్యత్‌లో విద్యార్థి, యువత, ఐద్వా అందరం కలిసి ఐక్య పోరాటాలు చేస్తేనే దేశాన్ని కాపాడుకోగలం.



తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టిన బీజేపీ

దేశంలో రెండవసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీనికోసం కులం, మతం వంటి సెంటి మెంట్‌ను వాడుకుం టున్నది. రాష్ట్రంలో అధికారంలో వున్న ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ ప్రస్తుతం బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నది. జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయంగా నిలబడతామని చెబుతున్నది. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా పెరిగిపోయాయి. వీటికి వ్యతిరేకంగా ఐద్వా పనిచేస్తున్నది. అలాగే చాగంటీ, గరికపాటి లాంటి వాళ్ళు తమ ప్రవచనాల్లో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఇలాంటి వాటిపై అవగాన కల్పించేందుకు ఐద్వా ఆధ్వర్యంలో కాలేజీల్లో అమ్మాయిలకు సెమినార్లు ఏర్పాటు చేస్తున్నాం.

– రత్నమాల, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

విధానాలు మారకుండా న్యాయం జరగదు విజయరాఘవన్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు

దేశ వ్యాప్తంగా సుమారు 57 లక్షల మంది వ్యవసాయ కార్మికులుంటే అందులో 45 లక్షల మంది మహిళలే వున్నారు. అంటే మహిళల పాత్ర ఇందులో కీలకమయింది. మా సంఘంలో కూడా 20శాతం మంది మహిళలు వున్నారు. 23వేల స్థానిక కమిటీలు వుంటే ప్రతి కమిటీకి అధ్యక్షులుగానో, కార్యదర్శిగానో మహిళలు వున్నారు. అంటే మహిళలు నాయకులుగా ముందుకు వస్తున్నారు. ఇది మరింత పెరగాలి. ప్రస్తుతం దేశాన్ని కులం, ప్రాంతం పేరుతో విభజిస్తున్నారు. ప్రభుత్వ విధానాలు మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దళితులు, ఆదివాసీలపై దాడులు పెరుగుతున్నాయి. పాలకుల విధానాలు మారకుండా మనకు న్యాయం జరగదు. అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిద్దాం.



పుస్తకావిష్కరణలు

- "అన్ ఆలిండియా ఉమెన్స్ ఆర్గనైజేషన్ టేక్స్ షేప్".. ఇందులో ఐద్వా మొదటి, రెండో మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలను పొందుపరిచారు. దీన్ని ఐద్వా నాయకులు అర్చనాప్రసాద్, ఛాయ, మినతి, విమల ఆవిష్కరించారు.
- "గుమ్ నామ్ వీరంగనాయి" అనే హిందీ పుస్తకం. దీన్ని మంజీత్, చంద్రకళ ఆవిష్కరించారు.
- "ఎర్లీ స్ట్రగుల్ ఫర్ లా రిఫామ్: డౌరీ అండ్ రేప్" అనే పుస్తకాన్ని సతీ, సుధ ఆవిష్కరించారు.
- అలాగే చింత పబ్లికేషన్ వారు 30 మంది మహిళా నాయకుల జీవితాలతో తీసుకొచ్చిన మలయాళ సంపుటిని బృందా కరత్ ఆవిష్కరించారు.

నవచిత్రం

చిరంజీవి, రవితేజతో కలిసి సినిమా చేయడం నా అదృష్టం



'వాల్తేరు వీరయ్య'లో కలర్ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు బ్యూటీఫుల్ ఎమోషన్స్ వుంటాయి: దర్శకుడు బాబీ కొల్లి ఇంటర్వ్యూ

మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి (కెఎస్ రవీంద్ర)ల మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య' అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించడానికి సిద్ధంగా ఉంది. చిరంజీవి సరసన శృతి హాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజల పాత్రల ఇంట్రడక్షన్ గ్లింప్సెస్‌తో పాటు.. ఇద్దరూ కలిసి అలరించిన పూనకాలు లోడింగ్ పాటకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అల్బమ్‌లోని బాస్ పార్టీ, నువ్వు శ్రీదేవి నేను చిరంజీవి, వాల్తేరు వీరయ్య టైటిల్ ట్రాక్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'వాల్తేరు వీరయ్య' జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలౌతున్న నేపధ్యంలో దర్శకుడు బాబీ కొల్లి విలేఖరుల సమావేశంలో 'వాల్తేరు వీరయ్య' విశేషాలని పంచుకున్నారు.

సంక్రాంతికి భారీ పోటీ వుంది కదా.. ఒత్తిడి అనిపిస్తుందా ?

అదేంలేదండీ. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో..ఒకే నిర్మాతలు కాబట్టి రెండు ఫలితాలు బావుండాలని పాజిటివ్‌గా ఎదురుచుస్తున్నాం.

'వాల్తేరు వీరయ్య' బ్యాక్ స్టోరీ చెప్పండి ?

'వాల్తేరు వీరయ్య బ్యాక్ స్టోరీ చెప్పాలంటే ముందు నా బ్యాక్ స్టోరీ చెప్పాలి. చిరంజీవి గారికి ఒక ఫ్యాన్ బాయ్ గా 2003 నా జర్నీ మొదలై యింది. చిరంజీవి గారి సినిమాలో పని చేయా టలనే ఒక కల వుండేది. ఇప్పుడు 2023లో మెగాస్టార్ చిరంజీవి గారిని డైరెక్ట్ చేసిన సినిమా విడుదలౌతుంది. నా జీవి తంలో మర్చిపోలేని స్పెషల్ మూమెంట్ ఇది.

స్వయంకషితో ఎదిగిన చిరంజీవి గారు, రవితేజ గారు లాంటి స్టార్స్‌తో వర్క్ చేయడం ఎంత కిక్ ఇచ్చింది ?

చిరంజీవి గారు, రవితేజ గారు ఎలా అయితే ఎవరి సపోర్ట్ లేకుండా వచ్చారో నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా వచ్చాను. వాళ్ళిద్దరితో సినిమా చేయడం నా అదష్టం. మాస్ ఆడియన్స్ ఏం కావాలో అనే దానిపై ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టి డిజైన్ చేయడం జరిగింది.

చిరంజీవి గారి సినిమా అనేసరికి ఖచ్చితంగా హిట్టు కొట్టాలనే ఒత్తిడి ఉందా ?

లేదండీ. మెగాస్టార్ గారు ఎన్నో విజయాలు బ్లాక్ బస్టర్లు అలాగే కొన్ని అపజయాలు కూడా చూసుంటారు. ఆయనకి ఉన్నంత బ్యాలెన్స్ ఎవరికీ ఉండదని కూడా చెప్పొచ్చు. అలాగే రవితేజ గారు కూడా అంతే. ఒక సినిమాకి చేయాల్సిన న్యాయం కష్టం సర్వస్వం పెడతారు. ఫలితం మాత్రం ప్రేక్షకుల చేతిలో ఉంటుందని బలంగా నమ్ముతారు. నిజానికి ఈ కథ లాక్ డౌన్ కి ముందు ఒక ఫ్యాన్ బాయ్ గానే చెప్పాను. అయితే లాక్ డౌన్ లో పరిస్థితులు మారిపోయాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు ఓటీటీకీ అలవాటు పడ్డారు. డిఫరెంట్ కంటెంట్ కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందరినీ అలరించే కథ చెప్పాలని ప్రత్యేక ద్రుష్టి పెట్టాం. దాంట్లో నుండి వచ్చిన క్యారెక్టరే రవితేజ గారిది. ఒక ఫ్యాన్ బాయ్‌గా మొదలుపెట్టి ఒక డైరెక్టర్ గా ఇద్దరి పాత్రలని బ్యాలెన్స్ డిజైన్ చేశాను. ఇందులో చివరి వరకూ కథే గొప్పగా కనిపిస్తుంది. బీసి సెంటర్ ఆడియన్స్ తో పాటు మల్టీ ప్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని గుణాలు లక్షణాలు వాల్తేరు వీరయ్యలో కనిపిస్తాయి.

చిరంజీవి గారు, రవితేజ గారి కాంబినేషన్ ఎలా వుండబోతుంది ? వాల్తేరు వీరయ్య కథ ఏమిటి ?

ప్రతి సీన్ లో ఎంటర్ టైన్ మెంట్ వుంటుంది. అలాగే అద్భుతమైన ఎమోషన్ వుంటాయి. పండక్కి రాబోతున్న కలర్ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు బ్యూటీఫుల్ ఎమోషన్స్ వున్న చిత్రం వాల్తేరు వీరయ్య.

ఇందులో ముఠామేస్త్రీ గ్యాంగ్ లీడర్ లాంటి వింటేజ్ లుక్ కనిపిస్తోంది. కథ అనుకున్నపుడే ఇలా డిజైన్ చేశారా ?

వాల్తేరు వీరయ్య పాత్రలో ఆ లిబర్టీ వుంది. ఆయన లుంగీ కట్టుకోవచ్చు, బీడీ తాగొచ్చు, రౌడీ అల్లుడు స్వాగ్ ఉండొచ్చు . గ్యాంగ్ లీడర్ లా గన్ పట్టుకొని వార్ కి రావచ్చు. ఆ ఫ్రీడమ్ అంతా వీరయ్య క్యారెక్టర్ డిమాండ్ చేస్తుంది తప్పితే బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయలేదు.

దేవిశ్రీ ప్రసాద్ గారి మ్యూజిక్ గురించి ?

చిరంజీవి గారిది దేవిశ్రీ ది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వాల్తేరు వీరయ్య ఆల్బమ్ బ్లాక్ బస్టర్ అయ్యింది. సినిమా థియేటర్ కి వచ్చే ముందు మొదట గెలిచేది ఆడియో పరంగా. అలా మమ్మల్ని గెలిపించిన దేవిశ్రీ ప్రసాద్ గారికి మా టీం అందరి తరపున కృతజ్ఞతలు.

'వీరసింహారెడ్డి' ఒక విస్ఫోటనం.. చరిత్రలో నిలిచిపోతుంది



మాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో నటసింహ నందమూరి బాలకష్ణ

గాడ్ అఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'వీర సింహారెడ్డి'. శ్రుతి హాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీరసింహారెడ్డి టీజర్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. అలాగే ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. జై బాలయ్య, సుగుణ సుందరి, మా బావ మనోభవాలు దెబ్బతిన్నాయి.. పాటలు బ్లాక్ బస్టర్ హిట్స్ గా ఆలరించాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో వీరసింహారెడ్డి చిత్ర యూనిట్ లో ఒంగోలులో మాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని చాలా గ్రాండ్ గా నిర్వహించింది. భారీగా తరలివచ్చిన అభిమానులు సమక్షంలో 'వీరసింహారెడ్డి' ప్రీరిలీజ్ వేడుక కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ దర్శకుడు బి గోపాల్ చేతుల మీదగా విడుదలైన 'వీరసింహారెడ్డి' ట్రైలర్ ప్రేక్షకులు, అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ముందుగా నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లో ఆ మహానుభావుడి స్వరూపంగా నిలిపిన దైవాంశ సంభూతుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నా తండ్రి, నా గురువు, దైవం, ఆ కారణజన్ముడికి శత జయంతి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మా కుటుంబ సభ్యుడు దర్శకుడు బి గోపాల్ గారికి కతజ్ఞతలు. లారీ డ్రైవర్, రౌడీ ఇన్స్పెక్టర్, సమరసింహా రెడ్డి, నరసింహనాయుడు ఇలా చరిత్రలో నిలిచిపోయే చిత్రాలు అందించారని అన్నారు. ఈ వేడుకకు బి గోపాల్ గారు ఒక పెద్దరికాన్ని తీసుకొచ్చారని తెలిపారు.. ఇన్ని కోట్ల మంది అభిమానులని పొందానంటే అది జన్మజన్మల అనుబంధం అనిపిస్తుందని చెప్పారు.

శ్రుతి హాసన్ మాట్లాడుతూ.. మైత్రీ మూవీ మేకర్స్ కి బిగ్ థాంక్స్. వారితో ఇది నాకు మూడో సినిమా. వీరసింహారెడ్డికి పని చేసినం నటీనటులకు, సాంకేతిక నిపుణులందరికీ కతజ్ఞతలు. దర్శకుడు గోపీచంద్ గారితో ఇది నా మూడో సినిమా. పరిశ్రమలకో నాకు అన్నయ లాంటి వ్యక్తితను. తనతో మళ్ళీ మళ్ళీ వర్క్ చేయాలని వుంది. బాలకష్ణ గారితో పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బాలయ్య గారు రియల్ సింహం విత్ గోల్డెన్ హార్ట్. జై బాలయ్య" అన్నారు.



ఉగాదికి టీవీ సీరియల్స్‌కి, దసరాకి సినిమాలకు టీఎఫ్‌సీసీ నంది అవార్డులు

లయన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్

తెలుగు చిత్రపరిశ్రమలోని ఉత్తమ ప్రతిభను కనబరిచిన టీవీ సీరియల్స్ మరియు సౌత్ ఇండియాలో మంచి పేరు తెచ్చుకున్న చిత్రాలకు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నంది అవార్డులు అందజేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా భాగస్వామ్యం చేసేందుకుగాను ఇటీవల తెలంగాణ రాష్ట్ర టూరిజం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను టీఎఫ్‌సీసీ సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా॥ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ.. తెలుగు చిత్రపరిశ్రమలోని ఉత్తమ ప్రతిభను కనబరిచిన టీవీ సీరియల్స్‌కు, సౌత్ ఇండియాలో మంచి పేరు తెచ్చుకున్న చిత్రాలకు నంది అవార్డులు అందజేయాలని టూరిజం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారిని కలవడం జరిగిందన్నారు.

తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అష్టదిగ్గంధనం ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

ఎమ్.కె.ఎ.కె.ఎ ఫిల్మ్ ప్రొడక్షన్స్ పతాకంపై మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మాతగా బాబా పి.ఆర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'అష్టదిగ్బం ధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సినిమాటో గ్రఫీ మినిస్టర్ 'తలసాని శ్రీనివాస్ యాదవ్ రిలీజ్ చేశారు. అష్టదిగ్బంధనం టైటిల్ చాలా బాగుందని, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు.

నటీనటులు: సూర్య భరత్ చంద్ర, విషిక కోట, విశ్వేందర్ రెడ్డి, మహేష్ రావుల్, రంజిత్, రోష్ని రజాక్, వివ రెడ్డి, నవీన్ పరమార్థ్, మణి పటేల్, విజయ్ కందగట్ల, యోగేందర్ సప్పిడి, మహమ్మద్ రజాక్, తదితరులు.

హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకెళ్తున్న ఎఫ్ ఎమ్ 2 డబుల్ మస్తీలి



గుల్లు దాదా, తబర్, ప్రియ ప్రధాన పాత్రల్లో నటించిన హైదరాబాదీ సినిమా "ఎఫ్ ఎమ్ 2 డబుల్ మస్తీ" షాన్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై మహమ్మద్ మిను ఖాన్ డైరెక్షన్‌లో, మహమ్మద్ షాహిద్ అలీ సిద్ధిక్ నిర్మించారు. ఒలి మహమ్మద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన ఈ సినిమా జనవరి 6న రిలీజ్ అయిన ఈ చిత్రం అన్ని సెంటర్స్ లోను హిట్ టాక్‌తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో రన్ అవుతోంది.. ఈ సందర్భంగా నిర్మాత మహమ్మద్ షాహిద్ అలీ సిద్ధిక్ మాట్లాడుతూ: నూతన సంవత్సరంకానుకగా జనవరి6న రిలీజ్ అయిన మా ఎఫ్ ఎమ్2 డబుల్ మస్తీ సినిమా ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదములు. హైదరాబాదీ సినిమాగా అన్ని ఏరియాల్లో రిలీజ్ అయిన ఈ సినిమా మంచి హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో రన్ అవుతుంది. గుల్లు దాదా తమర్ ప్రియ ల నటన కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. మ్యాజిక్ స్క్రీన్ ప్లే తో అద్భుతంగా తెరకెక్కించారు డైరెక్టర్. ఈ సినిమా లో నటించిన నటి నటులకు టెక్నీషియన్స్ కు ధన్య వాదములు అని అన్నారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.